www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

7th ANNIVERSARY 22nd October, 2025

సంపుటి 08, సంచిక: 311 | ఆదివారం | 12-10-2025 | ఖమ్మం Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00


# తెలంగాణ ఐకానిక్‌గా టి స్క్వేర్

రాయదుర్గ సమీపంలో చేపట్టనున్న నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల అవుట్‌లెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం

ఎఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని సూచన



ప్రజాపక్షం/హైదరాబాద్

'టి స్క్వేర్' నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టి స్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సిఎం దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టిజిఐఐసి సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. ఎఐ హబ్, టి స్క్వేర్‌పై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని శనివారం ఐసిసిసిలో నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, టిజిఐఐసి ఎండి శశాంక, టి ఫైబర్ ఎండి వేణు ప్రసాద్, ఐటి శాఖ డిప్యూటీ సెక్రటరీ తరువాయి 2లో

# 9, 41, 42 జిఒలపైనే స్టే



ఎలక్షన్ నోటిఫికేషన్‌పై ఇవ్వలేదు

రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఎన్నికలు జరపొచ్చు

హైకోర్టు స్పష్టీకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్

బిసి రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ 9, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం–2018లో రిజర్వేషన్ల శాతాన్ని పెంపు చేస్తూ సెప్టెంబర్ 26న జారీ చేసిన జిఒలు 41, 42లపై మాత్రమే స్టే ఇస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వలేదని చెప్పింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక కోర్టుల జోక్యానికి వీల్లేదని, అందుకే ఎన్నికల నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోలేదని వివరించింది. జిఒ9 ప్రకారం బిసి రిజర్వేషన్లు 25 నుంచి 42 శాతానికి పెంపు చేయడం వల్ల మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి పెరిగినందున జిఒలు మూడింటిపైన స్టే విధిస్తున్నట్లు చెప్పింది. ప్రధాన కేసుల్లోని మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. వికాస్ కిషన్‌రావ్ గవాలీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని నిర్దేశించిందని గుర్తు చేసింది. ఈ మేరకు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు చెప్పింది. అందుకే 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోపై స్టే విధిస్తున్నామని తెలిపింది. జిఒ వల్ల 50 శాతానికి మించిన 17 శాతం సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవచ్చని స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రక్రియలో జోక్యం చేసుకోవద్దన్న వాదనలు తమ ముందుకు వచ్చాయని.. వాదనలు ప్రాథమిక దశలోనే ఉన్నందున సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన రాహుల్ రమేశ్‌వాఘ్ కేసులో సుప్రీంకోర్టు తరువాయి 2లో

# జిఒ 9 అమలుకోసం సుప్రీం కోర్టుకు

బిసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

సీనియర్ కౌన్సిల్‌తో వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన

సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు

ప్రజాపక్షం/హైదరాబాద్

బిసి రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇచ్చిన జిఒ నెంబర్ 9 అమలు కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. తాజాగా హైకోర్టు ఉత్తర్వుల కాపీ విడుదల కాగా దానిని అధ్యయనం చేసిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం ప్రకటించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓను నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని, హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమతి కోరాలని, ఈ మేరకు సీనియర్ కౌన్సిల్‌తో వాదనలు వినిపించాలని తరువాయి 2లో

# 16న కేబినేట్

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 16వ తేదీన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరగనుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు, బిసి రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చించే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత ఏర్పడిన నేపథ్యంలో మంత్రివర్గ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.



# కృష్ణా జలాలను వదులుకోం

- అందుకు సర్కారు సిద్ధంగా లేదు
- కాళేశ్వరం జలాలు లేకున్నా పంటలు పండాయ్
- ట్రిబ్యునల్‌లో మన వాదనలు గట్టిగా వినిపిస్తాం
- హరీష్‌రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం / హనుమకొండ

కృష్ణా నదీ జలాలను వదులుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేదని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెడ్డి అన్నారు. ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి చనిపోగా ఆయనను పరామర్శించేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి హన్మకొండకు వచ్చారు. అనంతరం మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. కృష్ణా నదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరుకూడా వదులుకునేది లేదని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఈ విషయమై కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్లో మన వాదనలు తరువాయి 2లో

# వైద్య విద్యార్థినిపై అత్యాచారం

పశ్చిమ బెంగాల్‌లో మరో దారుణం



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లో అత్యాచార ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇటీవల కోల్‌కతాలో ఆర్‌జికర్ వైద్యురాలితో పాటు మరో న్యాయ విద్యార్థిని పైనా అత్యాచారం జరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చెలరేగిన సంగతి తెలిసిందే. తాజాగా మరో వైద్య విద్యార్థినిపై అత్యాచారం జరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. పశ్చిమ బర్ధమాన్ జిల్లాలో ఒడిశాకు చెందిన వైద్య విద్యార్థినిపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేశారని పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి తరువాయి 2లో


# స్వస్థలాలకు గాజా ప్రజలు

దాదాపు రెండు లక్షలమంది తిరిగి రాక

అత్యధికులు ఖాన్ యూనిస్ నగరవాసులే

నేటి నుండి మానవతా సహాయం

రేపు 20 మంది బందీల విడుదల 02











# ప్రపంచం
WORLD NEWS

## సూడాన్‌లో ఆర్ఎస్ఎఫ్ దాడులు : 60 మంది మృతి

**ఖార్టూమ్ :** అంతర్యుద్ధంతో అతలాకుతలమవుతున్న ఆఫ్రికాదేశం సూడాన్‌లోని అల్‌ఫిషర్ నగరంలో శుక్రవారం నుండి శనివారం ఉదయం వరకూ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ (ఆర్ఎస్ఎఫ్) చేసిన దాడుల్లో 60 మంది ప్రజలు మరణించారు. డ్రోన్లతోను, పదాతిదళ సైన్యంతోనే ఆర్ఎస్ఎఫ్ సహాయ శిబిరాలపై చేసిన దాడుల్లో వీరంతా మరణించారు. దార్ఫర్ ప్రాంతంలో సైన్యానికి గట్టి పట్టు ఉన్న అల్ ఫిషర్‌ను తన స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు ఆర్ఎస్ఎఫ్ఈ దాడులు చేస్తోంది. అల్ ఫిషర్ నగరాన్ని అనేకరోజులుగా ఆర్ఎస్ఎఫ్ ముట్టడించి నగరంలోకి రాకపోకలు లేకుండా చేసింది. దీంతో ఆ నగరంలో అంటువ్యాధులు ప్రబలాయి. సరుకులులేక ప్రజలు ఆకలితో అలమటించి మరణిస్తున్నారు. ఆర్ఎస్ఎఫ్ దాడుల్లో ఆసుపత్రులు, క్లినిక్‌లు, మసీదులు, ఇతర కీలక ప్రాంతాలన్నీ నేలమట్టం అవుతున్నాయి. అనేకమంది శిథిలాల్లోనే చిక్కుకుపోయారు. వారి జాడ, ఆ సంఖ్య తెలియదు.

### ఫ్రెంచ్ ప్రధానిగా లెకార్నో పునర్నియామకం

# రాబోయే 48గంటలూ అగ్నిపరీక్షే



**పారిస్:**ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం సమస్యకు పరిష్కారం సాధించలేకపోయిన దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, ప్రధానమంత్రిగా లెకార్నోను తిరిగి నియమించారు. మేక్రాన్ పాలనలో లెకార్నో ఆరో ప్రధానమంత్రి. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఫ్రాన్స్ ప్రజలను మెప్పించే బడ్జెట్‌ను సోమవారంలోపు పార్లమెంటుకు సమర్పించడమే ఇప్పుడు లెకార్నో ముందున్న అతి ప్రధానమైన తొలి సవాలు. కానీ మితవాద పార్టీలు మాత్రం లెకార్నునుపదవీత్యుణ్ణిచేయాలని గట్టిగా కంకణం కట్టుకున్నాయి. లెకార్నును బడ్జెట్‌కు ముందే అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించలేకపోతే, పార్లమెంటులో ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ లేదు గనుక ఆయన ముసాయిదా బడ్జెట్ నామరూపాలు లేకుండా భారీగా మార్పులకు గురయ్యే అవకాశాలుంటాయి. ఒకవేళ ఆయన ప్రభుత్వం అవిశ్వాస తీర్మానంతో పదవి కోల్పోతే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేవరకూ ప్రభుత్వ లావాదేవీల నిమిత్తం అత్యవసర తాత్కాలిక శాసనం చేయాల్సి వస్తుంది. 100 మిలలియన్ యూరోలకంటే ఎక్కువ సంపద ఉన్న ధనికులపై రెండుశాతం మేరకు పన్ను విధించాలని పార్లమెంటులో ప్రధానప్రతిపక్షమైన వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ముసాయిదా బడ్జెట్ వివరాలను లెకార్ను పైకి చెప్పకపోయినప్పటికీ, రాబోయే సంవత్సరానికి బడ్జెట్‌లోలు 4.7 శాతం లేదా 5 శాతం మేరకు తగ్గే అవకాశం ఉంటుందని ఘంటాపథంగా చెబుతున్నారు. బడ్జెట్ లోటును మాత్రం 5.4 శాతంగా అంచనా వస్తున్నారు. అందువల్ల రాబోయే 49 గంటల సమయం ఆయనకో అగ్నిపరీక్ష. 13వ తేదీ దాటితే బడ్జెట్‌పై చర్చించి ఆమోదించడానికి రాజ్యాంగం పార్లమెంటుకు ఇచ్చిన 75 రోజుల గడువు చేజారిపోతుంది. సంబంధిత చట్టాన్ని సమీక్షించడానికి న్యాయస్థానానికి కూడా ఎనిమిదిరోజుల గడువు అవసరం అవుతుంది. వద్దు... వద్దు... అని ఎవరు చెప్పినా వినకుండా గత ఏడాది జులై లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించిన మేక్రాన్ రెండోసారి బొటాబొటీగా గెలిచి సంకీర్ణ ప్రభుత్వం చేపట్టాక అసమర్థపాలడుగా ముద్ర వేసుకున్నారు. మేక్రాన్ అధ్యక్షుడుగా కొనసాగేందుకు 2027 వరకూ అవకాశం ఉంది. కానీ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆయనను అభిశంసించేందుకు ప్రతిపక్షాలు అదనుకోసం ఎదురుచూస్తున్నాయి. ఆయన హయాంలో ఇప్పటివరకూ ఐదుగురు ప్రధానమంత్రులుమారారు.కానీ రాజీనామా తీసుకున్న చేతులతోనే తిరిగి నియామకపు పత్రాన్ని అందుకున్న ఏకైక ప్రధానమంత్రి లెకార్ను మాత్రమే. లెకార్ను మొదటినుండీ మేక్రాన్‌కు చాలా సన్నిహితుడు. మంత్రివర్గానికీ, పార్లమెంటుకు ఆయన 13వ తేదీలోపు ముసాయిదా బడ్జెట్ సమర్పించాలి. బడ్జెట్, సామాజిక భద్రతకు సంబంధించిన మంత్రులను ముందుగా ఆయన నియమించుకోవాలి. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసిన లెకార్నును తుది విడత ప్రయత్నాలు చేయమని మేక్రాన్ ఒక అవకాశం ఇచ్చారు. కానీ ఈ చివరి ప్రయత్నం కూడా విఫలమైంది. ప్రతిపక్షంలో ప్రధానపాత్ర పోషిస్తున్న వామపక్షాలనుఉద్దేశపూర్వకంగావిస్మరించేందుకు యత్ని ం చడంవల్లనే మేక్రాన్‌కు, దేశానికి ఇన్ని కష్టాలు వస్తున్నాయని లెఫ్ట్ వింగ్ విమర్శలు కొనసాగిస్తోంది. ప్రజల ఆర్థిక బాధలు విపరీతంగా పెరిగిపోవడంతో సర్వత్రా తీవ్ర అసంతృప్తి నెలకుని ఉంది. ఈ పరిస్థితుల్లో జనరంజకమైన బడ్జెట్‌ను తీర్చిదిద్ది, ప్రజలకు మేలు చేసే సంక్షేమ విధానాలతో కూడిన ఆర్థిక ప్రణాళిక రూపొందించడం సవాలుగా మారింది. లెకార్ను మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసేవిషయంలో మేక్రాన్ జోక్యం చేసుకుని కొన్ని పేర్లు ప్రతిపాదించడం ఆయన వైదొలగిపోవడానికి గల ప్రధానకారణాలలో ఒకటి. ప్రధానమంత్రికి స్వేచ్ఛలేకుండా చేశారని లెకార్ను విమర్శించారు.

# మళ్ళీ ట్రంప్ కొత్త పేచీ

## జిన్‌పింగ్‌తో శిఖరాగ్ర సదస్సు రద్దు

### చైనాపై 100 శాతం అదనపు సుంకాలు



**వాషింగ్టన్:** చైనాపై ట్రంప్ మళ్ళీ సుంకాల యుద్ధానికి తెరతీసి కొత్త పేచీ పెట్టారు. దక్షిణ కొరియాలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ఈనెలలో సదస్సు కూడా జరగకపోవచ్చునని సంకేతాలిచ్చారు. దీంతో గడచిన ఏప్రిల్ తర్వాత మళ్ళీ మరోసారి శనివారం స్టాక్ మార్కెట్లు పతనమయ్యాయి. అమెరికాకు దిగుమతయ్యే చైనా వస్తువులపై వచ్చేనెల నుండి 100శాతం అదనపు సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. కీలకమైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులపై కూడా నియంత్రణలు విధిస్తామని సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక పోస్టింగ్ పెట్టారు. హైటెక్నాలజీ వస్తువుల తయారీలో ప్రధానంగా ఉపయోగించే కీలకమైన అరుదైన ఖనిజ వనరులను ఎగుమతి చేసేవిషయంలో చైనా ప్రభుత్వం సరికొత్త నియంత్రణలు విధించడంతో తాను విసిగిపోయానని ట్రంప్ పేర్కొన్నారు. నవంబరు 1వ తేదీ నుండీ లేదా అంతకంటే ముందునుండే ఈ అదనపు సుంకాలు అమలులోకి వస్తాయన్నారు. అదేవిధంగా దక్షిణ కొరియాలోనిర్ణీత ప్రకారం జిన్‌పింగ్‌తో చర్చలు కూడా జరుగుతాయో?లేదో? అని సందేహం వ్యక్తం చేశారు.మేంచర్చలురద్దుచేసుకోలేదు,కానీ చర్చలు జరుగుతాయో లేదో తనకు తెలియదన్నారు. వైట్ హౌస్‌లో పాత్రికేయులకు కూడా ఆయన శనివారం ఇదే విషయం చెప్పారు.

"చైనా శత్రుత్వం ప్రదర్శిస్తోంది, ప్రపంచాన్ని బందీగా ఉంచాలని ప్రయత్నం చేస్తోంది, చైనా అలాంటి చర్య తీసుకుంటుందనే విషయం నమ్మడం అసాధ్యం, కానీ చైనా అదేచేసింది, ఇక మిగిలిందంతా చరిత్ర" అని సోషల్ మీడియాలో ట్రంప్ విమర్శించారు. ఈ పోస్టింగ్‌తో నాస్‌డాక్ 3.6 శాతం, ఎస్ అండ్ పి 2.7 శాతం మేరకు క్షీణించాయి. కార్లు, సెల్‌ఫోన్లు తయారుచేసే అదురైన కీలకమైన ఖనిజాలను ఎగుమతి చేయడంలో ప్రపంచమార్కెట్‌లో చైనా దేశానిదే ఆధిపత్యం. ఈ ఎగుమతులపై కొత్త నియంత్రణలను తీసుకురావడంతోట్రంప్ సుంకాలతో బెదిరించారు. ఈ ఏడాది ఆరంభంలో ట్రంప్ చైనాపై సుంకాలు పెంచారు. దాంతో చైనా కీలక ఖనిజాల ఎగుమతులపై కఠిన నియంత్రణలు విధించడంతో చైనా కార్లకంపెనీలు, సెల్‌ఫోన్ కంపెనీలు గగ్గోలుపెట్టాయి. దీంతో ఫోర్డ్ కంపెనీ తాత్కాలికంగా ఉత్పత్తి నిలిపివేయాల్సివచ్చింది.దీంతోపాటుఅమెరికాటెక్ కం పెనీ క్వాల్‌కాం గుత్తాధిపత్యంపై చైనా దర్యాప్తు చేయడం కూడాఅమెరికా,చైనామధ్య వాణిజ్య సంబంధాలలో తీవ్ర ఒడిదొడుకులు మొదలయ్యాయి.

### రక్షణవాదం గుత్తాధిపత్యం పోవాలి : చైనా

రక్షణవాదం, గుత్తాధిపత్యం పోవాలని, బహుళపక్ష వాణిజ్యం, స్వేచ్ఛావాణిజ్యాన్ని అన్నిదేశాలూ ప్రోత్సహించాలని చైనా అంతర్జాతీయ వాణిజ్య ప్రతినిధి లీ చెంగ్ గాంగ్ పిలుపు ఇచ్చారు. దక్షిణాఫ్రికా గెక్‌బెర్హాలో జరిగిన జి–20 వాణిజ్య పెట్టుబడి మంత్రుల సమావేశంలో చెంగ్ గాంగ్ మాట్లాడుతూ, ఏకపక్ష, గుత్తాధిపత్య వాణిజ్య విధానాలను వ్యతిరేకించారు. స్వేచ్ఛావాణిజ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ప్రపంచ సవాళ్ళను అధిగమించడానికి, వాణిజ్య సమ్మిళితవృద్ధి, హరిత పారిశ్రామికీకరణ, స్థిరమైన అభివృద్ధిని సాధించాలంటే బహుళపక్ష వాణిజ్యవ్యవస్థ అమలులోకి రావాలన్నారు.

# స్వస్థలాలకు గాజా ప్రజలు

**గాజా:** శాంతి ఒప్పందం మొదటి దశ అమలుకు హమాస్–ఇజ్రాయెల్ అంగీకారం తెలియజేసిన తర్వాత గాజాస్ట్రిప్‌లో సానుకూల వాతావరణం ఏర్పడింది. ఉత్తరగాజాకు దాదాపు రెండు లక్షల మంది స్వస్థలాలకు తిరిగి వచ్చారు. వీరిలో ఎక్కువమంది ఖాన్ యూనిస్ నగరవాసులే. శిథిలాలలో కూరుకుపోయిన తమ బంధువుల మృతదేహాల కోసం వారు అన్వేషణ ప్రారంభించారు. మరోవైపు మానవతా సహాయం, ఆహారం మోసుకొచ్చే లారీలు గాజాలోకి ప్రవేశించడం ప్రారంభించాయి. జోర్డాన్, ఈజిప్టు వంటి దేశాల నుండి వచ్చిన దాదాపు 1.70 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారం, మానవతా సహాయాన్ని ఐక్యరాజ్యసమితి బృందాలు ఆదివారం నుండీ పంపిణీ చేసేందుకు ఇజ్రాయెల్ తన సమ్మతి తెలియజేసింది. ఇదిలా ఉండగా, సజీవులైన 20 మంది బందీలను ఒప్పందం ప్రకారం హమాస్ సోమవారం విడుదల చేస్తుందని డోనాల్డ్ ట్రంప్‌తోపాటు ఇజ్రాయెల్ సైన్యం కూడా ప్రకటించింది.

"సోమవారం అత్యంత కీలకమైన రోజు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. హమాస్ వద్ద మొత్తం 48 మంది బందీలు ఉండగా, వీరిలో 28 మంది మరణించారు. ఈ మృతదేహాలు వేరు వేరుచోట్ల ఉన్నాయి. బందీల మృతదేహాలను హమాస్ ఇప్పుడిప్పుడే బయటకు తీసుకువస్తోందని, యుద్ధ పరిస్థితులమధ్య మృతదేహాల జాడ తెలుసుకోవడం హమాస్‌కే సవాలుగా మారిందని ట్రంప్ అన్నారు. కొందరు బందీలు ఎక్కడ ఉన్నారో కూడా తెలియకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు.

ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం కూడా 2000 మంది పాలస్తినా ఖైదీలను జైళ్ళనుండి విడుదల చేస్తుంది. వీరిలో దాదాపు 400 మంది జీవితఖైదీలు ఉన్నారు. ఇజ్రాయెల్ జైళ్ళల్లో ఉన్న మహిళలు, పిల్లలందరినీ విడుదల చేయాలని షర్మ్–ఎల్–షేక్ చర్చల్లో పాల్గొన్న హమాస్ అగ్రనేత ఖలీల్ హయ్యా డిమాండ్ చేశారు. ఐతే ఇజ్రాయెల్ ప్రభుత్వం 250 మంది పాలస్తినా ఖైదీలను విడుదల చేస్తున్నట్లు ఒక జాబితా ప్రకటించింది. ఈ జాబితాలో తీవ్ర హింసాత్మక దాడులు చేసిన ఏడుగురు పాలస్తినా నిందితులపేర్లు మినహాయించింది. దీంతో హమాస్ ఆగ్రహించి ప్రముఖ ఖైదీలు మార్వాన్ బార్ఘౌటీ, అహ్మద్ సాదత్‌లను కూడా విడుదల చేయాలని శనివారం డిమాండ్ చేసింది. ఇజ్రాయెల్ జైళ్ళల్లో 55 మంది పాలస్తినా మహిళలు, 350 మంది పిల్లలు కూడా ఉన్నారు. ఒప్పందం ప్రకారం నిర్ణీత రేఖ నుండి సైన్యం వెనక్కు వెళ్ళిన తర్వాత కూడా ఇంకా 50 శాతం గాజా భూభాగం తమ అధీనంలోనే ఉంటుందని, ఆత్మసంరక్షణ ప్రాతిపదికపై ఈ ప్రాంతంలో తమ కార్యకలాపాలు కొనసాగుతాయని ఐడిఎఫ్ ప్రకటించింది. ఇజ్రాయెల్ సైనికులు అంగీకృత ప్రాంతాలను ఖాళీచేసి వెళ్ళిపోతూ ఉండటంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఒప్పందం ప్రకారం హమాస్ ఆయుధాలను వదలిపెట్టకపోతే గాజాపై దాడులు పునరుద్ధరిస్తామని నెతన్యాహూ హెచ్చరించారు. తదపరి దశలో హమాస్ ఆయుధాలను వదిలిపెట్టడమే ప్రధానాంశమని అన్నారు.

**శాంతి పర్యవేక్షణ టాస్క్‌ఫోర్స్‌కు అమెరికా సైన్యం నాయకత్వం**

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమలును 200 మంది అమెరికా సైనికులు పర్యవేక్షిస్తారు. ఇప్పటికే మధ్యప్రాచ్యంలో ఉన్న అమెరికా సైనికులు ఇజ్రాయెల్‌కు బయలుదేరారు. సివిల్ మిలిటరీ కో–ఆర్డినేషన్ సెంటర్ పేరుతో ఈజిప్టు, ఖతార్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన సైనికులతో 'మల్టీనేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను అమెరికా సైన్యం ఏర్పాటు చేస్తోంది. అమెరికా సైనికులు గాజాలో కాలు పెట్టకుండా శాంతి అమలు పర్యవేక్షణ మాత్రమే చేస్తారని వాషింగ్టన్ వర్గాలు చెప్పాయి. గాజాలోకి అమెరికా సైన్యం ప్రవేశించబోదని, ఒక ఉమ్మడి నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసే బాధ్యతలను తమ సైనికులు నిర్వహిస్తారని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. మధ్యప్రాచ్యంలో ఉన్న 'యుఎస్ సెంట్రల్ కమాండ్' ఈ టాస్క్‌ఫోర్స్‌కు నాయకత్వం వహిస్తుంది. ఇదిలా ఉండగా, గాజాలో అంతర్జాతీయ స్థాయి సైనికుల మోహరింపును హమాస్ సహా దాని అనుబంధ ఉగ్రవాద సంస్థలన్నీ నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాయి.

## జిఒలపైనే స్టే
(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన తీర్పుపై ఆధారపడి మధ్యంతర ఉత్తర్వులు ఇస్తున్నట్లు వెల్లడించింది. రిజర్వేషన్లను పెంచకుండా పాత విధానంలో అంటే 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలాంటి అడ్డంకులు లేవంది. ఓపెన్ కేటగిరీలో ఎన్నికలు జరపొచ్చునని వెల్లడించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు వల్ల మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి పెంపుదల సుప్రీం కోర్టుకు వ్యతిరేకమని, అందుకే స్టే ఇస్తున్నట్లు చెప్పింది. 50 శాతానికి మించి ఉన్న 17 శాతం రిజర్వేషన్లను జనరల్ కేటగిరీగా పరిగణించి పాత పద్ధతిలో అంటే 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదంది. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం పాత విధానంలో అంటే బీసీలకు 25 శాతం ఎస్సీలకు 15, ఎస్టీలకు 10 శాతం చొప్పున కేటాయిస్తూ ఎన్నికలు నిర్వహించవచ్చునని చెప్పింది. పాత పద్ధతిలో సీట్ల రిజర్వేషన్ల ప్రక్రియను సవరించి ఆమేరకు సీట్లను, రిజర్వేషన్లను ప్రకటించి ఎన్నికల ప్రక్రియ కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మోహిద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గతంలో జారీ చేసిన స్టే ఆదేశాల ప్రతి శుక్రవారం అర్ధరాత్రి తర్వాత అందుబాటులోకి వచ్చింది. బీసీ రిజర్వేషన్లు 42 శాతంలో అమలు చేస్తే తిరిగి సరిదిద్దలేని పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని పేర్కొంది.

అందుకే రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26న జారీ చేసిన బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన జీవో 9, గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులకు రిజర్వేషన్లను స్థిరీకరిస్తూ పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన జీవోలు 41, 42 అమలును నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఆదేశాలిస్తున్నట్లు చెప్పింది. కేశవ్ కిషన్ రావు గవాలి కేసును పరిగణనలోకి తీసుకుని జీవోలపై స్టే ఇస్తున్నట్లు తెలిపింది. రాహుల్ రమేష్ వాగ్–మహారాష్ట్ర మధ్య జరిగిన కేసులో సుప్రీంకోర్టు 2022లో ఇచ్చిన తీర్పులో ట్రిపుల్ టెస్ట్ చేయాలని ఆదేశించిందని, స్థానిక స్థాయిలో ఓబీసీలపై సమగ్ర డేటా సేకరించేందుకు ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలని, కమిషన్ అధ్యయనం చేసిన డేటా ఆధారంగా రిజర్వేషన్ శాతాన్ని నిర్ణయించాలని. మొత్తం రిజర్వేషన్లు (ఎస్సీ, ఎస్టీ, బీసీ) రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొందని, ఈ నేపథ్యంలో స్టే ఇస్తున్నట్లు వెల్లడించింది. ఇలా చేయకపోవడం వల్లే మహారాష్ట్రలో రిజర్వేషన్ల పరిధి 50 శాతానికి మించడాన్ని సుప్రీం కోర్టు నిలిపివేసిందని కూడా వివరించింది. స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసే పరిస్థితులు లేకపోతే పెంచిన 17 శాతం రిజర్వేషన్లను జనరల్ కేటగిరీగా పరిగణించాలని, ఆ మేరకు నోటిఫై చేసి ఎన్నికలు నిర్వహించాలని స్టే ఉత్తర్వుల్లో ఆదేశించింది. ఇదే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక కోర్టులు జోక్యానికి వీల్లేదని సుప్రీం కోర్టు తీర్పు ఉన్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఎలక్షన్ నోటిఫికేషన్ విషయంలో జోక్యం చేసుకోవడం లేదంది. ప్రతివాదుల లేవనెత్తిన అంశాలపై ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం లేదంది. తదుపరి విచారణను డిసెంబర్ 3కి వాయిదా వేసింది.

## వదులుకోం
(మొదటి పేజీ తరువాయి)

గట్టిగా వినిపించనున్నామన్నారు. కృష్ణ లో 512 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చేందుకు బీఆర్ఎస్ ఒప్పుకుందని ఆయన ఆరోపించారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టు కాళేశ్వరం ఉత్తగా ఉన్నా తెలంగాణలో అత్యధిక వరి పంట పండిందన్నారు. గోదావరి కృష్ణాలో మోసం జరిగిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో హరీష్ రావు తెలంగాణ ప్రభుత్వాన్ని బదనాం చేయడం సరికాదని,ఆయన తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఏపీ సర్కారు చేపట్టే బంకచర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకమని, ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. మంత్రి హోదాలో కృష్ణా ట్రిబ్యునల్‌కి హాజరైన ఏకైక మంత్రిని నేనే అని ఉత్తమ్ స్పష్టం చేశారు. కృష్ణా గోదావరి నీటి హక్కును కాపాడుకునే చిత్తశుద్ధి తెలంగాణ ప్రభుత్వానికి ఉందని, మన నీటి హక్కులను ఒక చుక్క కూడా వదులుకోమని, ఈ విషయాన్ని కేంద్రానికి ఇదే విషయం పదే పదే చెప్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, సిరిసిల్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టి స్క్వేర్ (మొదటి పేజీ తరువాయి)

భవేశ్ మిశ్రాతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ టి స్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్ లెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఎఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఎఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. యుటిలిటి జోన్ ఏర్పాటు చేయాలని, టి స్క్వేర్ 24 గంటల పాటు పని చేయాలన్నారు. టి స్క్వేర్ ఐకానిక్ బిల్డింగ్‌గా ఉండాలని, నిర్మాణం లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎం సూచించారు.

## సుప్రీంకోర్టుకు
(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి సూచించినట్లు సమాచారం. దీంతో సోమవారం ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనుంది. ఈ సందర్భంగా బిసి రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ ఉద్ఘాటించినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా జనాభా గణాంకాలపై సర్వే నిర్వహించి, బిసి జనాభా 57.6 శాతం ఉన్నందున 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల పరిమితిని సవరిస్తూ చట్టం తీసుకువచ్చిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తదితరులు జూమ్ మీటింగ్‌లో ఈ విషయాలను సమీక్షించారు. హైకోర్టు జీఓ 9 పై స్టే ఇచ్చిన నేపథ్యంలో తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఇదిలా ఉండగా, బిసి రిజర్వేషన్ల జీఓ 9ను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన బి.మాధవరెడ్డి, మరొకరు సుప్రీం కోర్టులో కేవియట్ దాఖలు చేశారు. రిజర్వేషన్లకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎవరైనా అప్పీలు దాఖలు చేస్తే తమ వాదన వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వరాదని వారు అభ్యర్థించిన విషయం తెలిసిందే.

## అత్యాచారం
(మొదటి పేజీ తరువాయి)

దుర్గాపూర్‌లోని ప్రైవేట్ వైద్య కళాశాల క్యాంపస్ వెలుపల ఈ ఘటన జరిగిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన విద్యార్థిని సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని ఒక పోలీసు అధికారి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు ఆధారంగా తాము దర్యాప్తు ప్రారంభించామన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు విలేకరులతో మాట్లాడుతూ తన కుమార్తె స్నేహితులు ఫోన్ చేయడంతో శనివారం ఉదయం దుర్గాపూర్ చేరుక్నున్నట్లు వారు చెప్పారు. శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో తన కుమార్తె తన స్నేహితురాలిలో ఒకరితో కలిసి భోజనానికి వెళ్ళినప్పుడు ఆమెపై సామూహిక అత్యాచారం జరిగిందని విద్యార్థిని తల్లి ఆరోపించింది. ఈ నేపథ్యంలో తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని, కళాశాల విద్యాపరంగా చాలా బాగా ఉంది అని తెలిసి తమ కుమార్తెను ఇక్కడ మెడిసిన్ చదవడానికి పంపామని విద్యార్థిని తండ్రి అన్నారు. కాగా, శుక్రవారం రాత్రి 88.30 గంటల ప్రాంతంలో విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి క్యాంపస్ బయటకు వెళ్లిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసు అధికారి తెలిపారు. ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికి వచ్చినప్పుడు స్నేహితుడు ఆమెను ఒంటరిగా వదిలేసి వెళ్ళాడని, ఆ వ్యక్తులు ఆమె ఫోన్ లాక్కొని క్యాంపస్ వెలుపల ఉన్న అడవికి తీసుకెళ్లి, అక్కడ ఆమెపై అత్యాచారం చేశారని వెల్లడించారు. ఈ ఘటన గురించి ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని ఆమెను బెదిరించారన్నారు. నిందితుడు తన మొబైల్ ఫోన్ తిరిగి ఇవ్వడానికి ఆమె నుండి డబ్బు డిమాండ్ చేశాడని ఆయన చెప్పారు. విద్యార్థి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశామని ఆ అధికారి తెలిపారు. తాము బాధితురాలి స్నేహితుడితో మాట్లాడామని, కొన్ని సిసిటివి ఫుటేజీలను కనుగొనడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఆధారాలు సేకరించడానికి ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలాన్ని సందర్శిస్తుందన్నారు. బాధితురాలు, ఆమె తల్లిదండ్రులను కలవడానికి జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) బృందం దుర్గాపూర్ వెళ్లింది. 'బెంగాల్‌లో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. ఇలాంటి కేసుల్లో పోలీసులు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోవడం లేదు. ఇది చాలా దురదృష్టకరం. ఇలాంటి నేరాలు పెరగకుండా ముఖ్యమంత్రి ముందుకు వచ్చి కలిసి పనిచేయాలని నేను అభ్యర్థిస్తున్నాను' అని ఎన్‌సిడబ్ల్యు సభ్యురాలు అర్చన మజుందార్ అన్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ శనివారం దుర్గాపూర్‌లోని ప్రైవేట్ మెడికల్ కాలేజీ నుండి నివేదిక కోరిందని ఒక సీనియర్ అధికారి తెలిపారు.

## నేడు బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి సమావేశం

### ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి సమావేశం ఆదివారం (నేడు) హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలోని డాక్టర్ రాజబహదూర్ గౌర్ హాలులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులుతాటిపాముల వెంకట్రాములు , ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలలో 42 శాతం బిసి రిజర్వేషన్ పై హైకోర్టు స్టే విధించడం తదనంతర పరిణామాలు సమావేశంలో చర్చించనున్నట్లు వారు వెల్లడించారు. అదేవిధంగా బిసి రిజర్వేషన్ల ఇతర న్యాయమైన డిమాండ్స్ సాధన కోసంతగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సమితి సభ్యులు ,ఆహ్వానితులు సకాలంలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై ఎంఎల్‌సి ఫిర్యాదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గాంధీ మహాత్ముడి గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై ఎంఎల్‌సి బల్మూర్ వెంకట్ హైదరాబాద్ సిసిఎస్‌లో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకాంత్ అయ్యంగార్‌పై చట్టపరమైన కేసులు నమోదు చేసి శిక్షించాలని ఆయన పోలీసులను కోరారు.

భవిష్యత్‌లో ఎవరు ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా కఠినంగా శిక్షించాలన్నారు. నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌ను మా అసోసియేషన్ నుంచి సభ్యత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. సినిమాటోగ్రఫి మంత్రితో పాటు... మా అసోసియేషన్, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. చాలా విషయాలపై స్పీడ్‌గా స్పందించే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు మహాత్ముడి విషయంలో స్పం దించకపోవడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు.

అల్లు అర్జున్ విషయంలో స్పందించిన ఫిల్మ్ ఇండస్ట్రీ... శ్రీకాంత్ అయ్యంగార్ గాంధీజీపై చేసిన కామెంట్స్ పై స్పందించకపోవడం బాధాకరమన్నారు. శ్రీకాంత్ అయ్యంగార్ పై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తామన్నారు. శ్రీకాంత్ అయ్యంగార్ వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తామని తెలిపారు.

# మొక్క జొన్న, జొన్న పంటలను కనీస మద్దతు ధర పథకంలో చేర్చాలి



**ఈ పంటలపై 25 శాతం కొనుగోలు పరిమితిని ఎత్తివేయాలి**

**కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మొక్క జొన్న, జొన్న పంటలను కనీస మద్దతు ధర పథకంలో చేర్చడంతో పాటు 25శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రికి లేఖ రాశారు. శనివారం పిఎం ధన్ ధాన్య కృషి యోజన, నేషనల్ మిషన్ ఆన్ పల్సెస్ పథకాలను ప్రారంభించిన సందర్భంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు లేఖ ద్వారా అభినందనలు తెలిపారు. దేశంలో ఆహార భద్రతను బలోపేతం చేయడానికి, రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చూపుతున్న దృఢ సంకల్పాన్ని మంత్రి అభినందిస్తూనే, రాష్ట్రంలో అమలవుతున్న ( పిఎస్ఎస్) కనీస మద్దతు ధర పథకంలో ఉన్న పరిమితులు, ప్రధాన పంటల కొనుగోలుపై కేంద్రం చూపెడుతున్న నిర్లక్ష్యం, రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతున్న కేంద్ర వాణిజ్య విధానాల లేఖ ద్వారా నిరసన తెలిపారు. ప్రస్తుతం పిఎస్ఎస్ పథకం కింద కొనుగోలు చేస్తున్న నువ్వులు, శనగలు, వేరుశెనగ, సోయాబీన్, పెసళ్ళు వంటి పంటలపై కేంద్రం 25 శాతం సీలింగ్ విధించడం వల్ల రైతులు పండించిన పంటలో కేవలం 25 శాతంమాత్రమే మద్ధతు ధరకు అమ్ముకొనే వెసులుబాటు కలుగుతుందన్నారు.

తెలంగాణలాంటి రాష్ట్రాలలోని భూముల్లో నువ్వులు, శనగలు, వేరుశెనగ, సోయాబీన్, పెసళ్ళు వంటి పంటలు విస్తారంగా సాగవుతాయని, ఈ పరిమితిని విధించడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.మార్కెట్‌లో ధరలు పడిపోయిన సమయంలో రైతుల ప్రయోజల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్, సహకార సంస్థల ద్వారా కేంద్రం విధించిన 25శాతం సీలింగ్ కంటే ఎక్కువ కొనుగోళ్లు చేయవలసి వస్తోందని, దీని వల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. 25శాతం కొనుగోలు పరిమితిని రద్దు చేయడం లేక సడలించాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు. 25శాతం కొనుగోలు పరిమితిని రద్దు చేయాలని లేదా సడలించాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు. పత్తి విషయంలో సిసిఐ కొనుగోళ్లు 5060 శాతం వరకు మాత్రమే పరిమితం అవుతున్నాయని, నాణ్యత పరమైన కారణాలు మరియు కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా రైతులకు కనీస మద్దతు ధర లభించడం లేదని మంత్రి అన్నారు. ఈ వాణిజ్య విధానాలు రైతుల ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ఆయిల్ పామ్, పత్తిపై దిగుమతి సుంక విధానాలు దేశీయ మార్కెట్ సీజన్‌లకు అనుగుణంగా ఉండేలా ఆర్థిక మంత్రిత్వ శాఖతో సమన్వయం చేయాలని ఆయన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## లడ్డూపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు: మంత్రి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వేములవాడ లడ్డూపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం వచ్చిన ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. వేములవాడ లడ్డూ ఘటనపై దేవస్థానం అధికారులు మేరకు సమగ్ర నివేదికను మంత్రి కొండా సురేఖకు శనివారం సమర్పించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను టెంపుల్ ఇఒ రమాదేవి... లడ్డూపై వచ్చిన ఆరోపణలల్లో వాస్తవం లేదని తేల్చారు. ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని... అయినా, భక్తుల మనోభావాలను గౌరవించే ప్రక్రియలో భాగంగా కీలక చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## కొంతమంది డాక్టర్లు, అధికారుల వల్ల
# ప్రభుత్వ వైద్య రంగం నిర్వీర్యం



### వి.ఎస్.బోస్ విమర్శ... ఘనంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కొంతమంది డాక్టర్లు, అధికారులే ప్రభుత్వ వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఎఐటియుసి జాతీయ సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్ విమర్శించారు. చాలమంది ప్రభుత్వ డాక్టర్లకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో భాగస్వామ్యం ఉండడంతో తమ స్వార్థం కోసం ఈ వ్యవస్థను నీరు గార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణరెడ్డి భవన్‌లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు శనివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన మహాసభలను వి.ఎస్.బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం, విద్య అందాలంటే ఈ రెండు ప్రధాన రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని ఇందుకు రాష్ట్రప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వైద్యరంగంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులతో పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కనీస వేతనాలను కూడ ఇవ్వకుండ తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, ప్రజా రవాణాలాంటి వాటిని కూడ పాలకులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన కార్మికులకు పెద్దగా చేసింది. చేస్తున్నది ఏమి లేదన్నారు. రాష్ట్రంలో 2 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులున్నారని, కనీసం వారిని పట్టించుకున్న దాఖలాలు కూడ లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లు గడిస్తున్న ఇప్పటికీ కనీస వేతనాలను నిర్ధారించి అమలు చేయపోవడం తీవ్ర అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజు మాట్లాడుతూ యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు సభ్యులందరూ కృషి చేయాలని సూచించారు. సంఘం ఎంత బలంగా ఉంటే సమస్యలు అంతా త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. వైద్య రంగంలో సేవలందిస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి పూర్తి సహాయ సహకారాలను అందించనుందని తెలిపారు. అంతకు ముందు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్ష్మి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మహా సభల్లో యూనియన్ కార్యనిర్వహక అధ్యక్షులు వి.వేణు కుమార్, ఉపాధ్యక్షులు ఎం.సి.ఎస్ రాజు, ఎం.ఎస్. మూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు శ్రీనివాస చారి, నర్సయ్య, కోశాధికారి శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, సంక్షేమ వ్యవస్థలను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించింది

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విద్య, సంక్షేమం వ్యవస్థలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. మేమే రాజులం, మేమే మంత్రులం అంటూ దశాబ్దం పాటు వారు ఈ రెండు శాఖలను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో విద్యార్థుల సంఖ్య 67,113 వద్దే నిలిచి పోగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఆ సంఖ్య 71,044 మందికి పెరిగిందని చెప్పారు. ప్రస్తుతం గురుకులాల్లో మొత్తం 3.27 లక్షలకుపైగా విద్యార్థులు చదువుతున్నారని మంత్రి వెల్లడించారు. ఇందులో ఎస్‌సి గురుకులాల్లో ఇంటర్‌లో 62,334 మంది, డిగ్రీలో 8,710 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థులకు పెంచిన మెస్ ఛార్జీలతో రూ.39,520.24 లక్షలు కాస్మోటిక్ ఛార్జీలతో రూ.6,918.60 లక్షలు మొత్తం ప్రభుత్వంపై అదనంగా రూ.46,438.84 లక్షలు భారం పడుతున్నా తమ ప్రభుత్వం ఆ కుటుంబాలకు భరోసా, అండగా ఉంటుందన్నారు. కానీ బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలతో విద్యార్థుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిదిద్దే చర్యలు చేపట్టామన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఎక్కడా శాశ్వత భవనాల నిర్మాణం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బాచుపల్లి, గొల్లపల్లి (జగిత్యాల) ప్రాంతాల్లో కొత్త భవనాల నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. విద్యార్థుల భోజనం, వసతి, పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వెల్లడించారు. బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థుల ఆహారం నాణ్యతలేమిపై రాత్రంతా మెస్‌లో తాము జాగారం చేశామని గతంలో ఏఒక్క మంత్రి కూడా అక్కడకు వెళ్లిన దాఖాలే లేవని, ఆలాంటి నాయకులు ఇప్పుడు తమపై విమర్శలు చేయడం హాస్యాస్పదం, అని మంత్రి వ్యాఖ్యానించారు. 2022లో జరిగిన ఆందోళనల్లో విద్యార్థులు అన్నం తినకుండా నిరసన వ్యక్తం చేశారని గుర్తుచేశారు. మా ప్రజా ప్రభుత్వ హాయంలో సివిల్ సర్వీసుల్లో గురుకులాల ప్రతిభ 2024 సివిల్స్ ప్రిలిమ్స్‌లో 24 మంది, మెయిన్స్‌లో 3 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు అదేవిధంగా 2025లో 26 మంది విద్యార్థులు సివిల్స్ ప్రిలిమినరీలో క్వాలిఫై అయ్యారు. ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ ప్రిలిమినరీలో 5 మంది విద్యార్థులు విజయం సాధించారు గ్రూప్–1 (2024–25): 33 మంది, గ్రూప్–4: 145 మంది, డిఎస్‌సి: 123 మంది, మొత్తం 186 మంది రాష్ట్ర–కేంద్ర సర్వీసులకు ఎంపికయ్యారని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితో గురుకులాల్లో అత్యవసర ఇబ్బందుల పరిష్కారం కోసం రూ.60 కోట్లు అత్యవసర నిధులు విడుదల చేశారన్నారు. ఈ నిధులతో హాస్టళ్లలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలకు తక్షణ పరిష్కారం సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వెల్ఫేర్ సొసైటీలకు కలిపి నిధులు కేటాయించడం సిఎం విద్యార్థుల సంక్షేమంపై ఉన్న అంకితభావానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి సొసైటీ సెక్రటరీకి నిధుల వినియోగంపై పూర్తి అధికారం ఇవ్వడంతో పాటు హాస్టళ్లలో ఆహార నాణ్యత, మెడికల్ చెక్‌ప్‌లు, సానిటేషన్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేశామని చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకునే విధానం ఫాస్ట్ యాక్షన్ మెకానిజాన్ని అమల్లోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రతి వారం తనిఖీలు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపేవిధంగా చర్యలు చేపట్టామని,విద్యార్థుల ఆరోగ్య స్థితిని డిజిటల్‌గా మానిటర్ చేసే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటవుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు పట్ల అంకితభావంతో పనిచేస్తోంది, విద్యార్థుల సంక్షేమంపై రాజకీయాలు చేయడం తగదని మంత్రి పేర్కొన్నారు.

# బనకచర్లపై ఎపి ముందుకెళ్తే ప్రమాదంలో మన రాష్ట్ర భవిష్యత్తు

### మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తూ తెలంగాణ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ బనకచర్లపై కేంద్రమంత్రి సి.ఆర్. పాటిల్ లేఖపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 23న జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ రాసిన లేఖలో బనకచర్ల ప్రాజెక్టు టెక్నో ఎకనామికల్ అప్రైజల్ కోసం ప్రాసెస్‌లో ఉందని పేర్కొన్నారని, వరద జలాలపై డిపిఆర్ అనేది చట్ట విరుద్ధమన్నారు. కానీ సిఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని నిలదీయకపోవడం ఆశ్చర్యకరమన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న నష్టంపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఎందుకు స్పందించటం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు. సిడబ్ల్యూసి అనుమతులు లేకుండా, డిపిఆర్ ఎలా ఆమోదిస్తారన్నారు. దేశంలోని ఒక్కో రాష్ట్రానికి ఒక్కో నీతి ఉంటుందా అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్‌కు ఎంపిలు ఉండి ఉంటే తెలంగాణ హక్కులపై పార్లమెంట్‌లో కోట్లాడేవారన్నారు.

**కర్ణాటక, మహారాష్ట్ర లేఖలు ఆందోళనకరం..** కర్ణాటక సెప్టెంబర్ 17న కేంద్రానికి లేఖ రాసి, ఏపి గోదావరి నుంచి 423 టిఎంసిలను తరలిస్తే తాము కృష్ణాలో 112 టిఎంసిలు ఆపుకుంటామని చెప్పిందన్నారు. మహారాష్ట్ర కూడా ఫ్లడ్ వాటర్ ప్రాజెక్టులపై ముందుకు వెళ్తే తాము కృష్ణాలో 74 టిఎంసిలు ఆపుకుంటామని స్పష్టం చేసిందన్నారు. గోదావరి నీళ్లు ఆంధ్రాకు, కృష్ణా నీళ్లు కర్ణాటకకు పోతే మనకు ఏమి మిగులుతుందని హరీశ్ రావు ప్రశ్నించారు. బనకచర్ల అప్రైజల్ ఆగాలి, డిపిఆర్ ఆగాలన్నారు. కేంద్రం వినకపోతే బిఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్తుందని స్పష్టం చేశారు.

**పోలవరం లింక్ సాధ్యం కాదు**

పోలవరం బనకచర్ల లింక్ సాధ్యం కాదని కేంద్ర సంస్థలైన సిడబ్ల్యూసి, జిఆర్ఎంబి, పోలవరం అథారిటీ ముందే తెలిపాయన్నారు. అయినా కేంద్రం ఇప్పుడు టెక్నో ఎకనామికల్ అప్రైజల్ పేరుతో ఆమోదానికి దారులు వేస్తోందన్నారు. ఎపి సిఎం చంద్రబాబు ఒత్తిడికి బిజెపి తలొగ్గిందని స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు.

## బనకచర్లపై హరీశ్‌రావు
# చేతులు దులుపుకునే యత్నం



### పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** బనకచర్ల విషయంలో మాజీ మంత్రి హరీశ్ రావు చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బనకచర్ల జిఒలు వెలువడ్డాయన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానన్నది మాజీ సిఎం కెసిఆర్ కాదా? అని ప్రశ్నించారు. నాటి ఎపి సిఎం జగన్‌తో కెసిఆర్ చెట్టాపట్టాలు వేసుకుని విందులు, వినోదాలు చేసుకున్నారని మండిపడ్డారు. బనకచర్ల విషయంలో ఒక చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదు. బనకచర్లపై మంత్రులు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లతో వివరించే ప్రయత్నం చేశారన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, అక్కడ వెసులుబాటు దొరుకుతుందని ఆశిస్తున్నామన్నారు. రిజర్వేషన్లు ఆపటంలోఅసలైన ముద్దాయి బిజెపి అని, బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకే గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉంచారన్నారు. గవర్నర్‌ను నియమించేది మీరు అయితే కావలని బిల్లు పెండింగ్‌లో ఉంచింది మీరే అన్నారు. అన్ని బిజెపి వద్ద ఉండగా కావలని మూడు చట్టాలు ఒక ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిసిలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని, బిసిల ఉసురు తగులుతుందన్నారు. బిసి రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు చిత్త శుద్ధి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంత్రుల మధ్య విభేదాలు అన్ని సర్దుబాటు చేసుకుంటామని ఆర్‌ఓబి నిర్మాణాల కోసం కేంద్రం నుండి నిధులు రావల్సి ఉందన్నారు.

# చంద్రశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం అండ

### మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** ఇటీవల అమెరికాలోని డల్లాస్‌లో గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో ఎల్‌బి నగర్‌లోని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ టీచర్స్ కాలనీ ఫేస్2లో నివాసం ఉండే పోలే చంద్రశేఖర్ ఈ నెల 3న మృతి చెందాడు. మృతదేహం అమెరికా నుంచి శనివారం ఉదయం 4 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మృతదేహం చేరుకోవడంతో ప్రభుత్వ యంత్రాంగం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం అనంతరెడ్డి, సరూర్‌నగర్ తహశీల్దార్ వేణుగోపాల్, పోలీసులు ప్రజాప్రతినిధులు పర్యవేక్షణలో మృతదేహాన్ని వారి స్వగృహం టీచర్స్ కాలనీకు తరలించారు. కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ మృతదేహాన్ని చూసి బంధువులు తీవ్ర దుఃఖంలో మునిపోయారు.

**పార్థివదేహానికి మంత్రులు నివాళి:** పోలే చంద్రశేఖర్ పార్థివదేహాన్ని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, గణేష్ రెడ్డి, దెంది శశిధర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు కొత్త శివ ముదిరాజ్ హాజరై పూలమాలలు వేసి నివాళిలర్పించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకరమన్నారు. చంద్రశేఖర్ మృతదేహం స్వరాష్ట్రం రావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, ఎల్‌బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధుయాష్కి గౌడ్ అమెరికాల్లో ఉండడంతో త్వరగా మృతిదేహాన్ని తీసుకురావడం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. ప్రభుత్వం చంద్రశేఖర్ కుటుంబానికి అన్ని విధాలుగా అదుకుంటామని వారికి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తపరిచారు. వారి కుటుంబంలో చదువుకున్న వారికి అర్హతను బట్టి ప్రభుత్వం రంగంలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తామని, ఎస్సీ కార్పొరేషన్‌లో 5 లక్షల వరకు లోన్లు మంజూరు చేయిస్తామన్నారు. స్వగ్రామం కోహెడలో అంతక్రియలు నిర్వహించారు. నాయకులు, కాలనీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు నూతన భవనానికి శంకుస్థాపన




**ప్రజాపక్షం/యాదాద్రి:** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జిల్లా కోర్టుల నూతన భవన శంకుస్థాపన, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి కె.శరత్, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజన, జస్టిస్ వి.రామకృష్ణ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవి లత, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉష్రశీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శిరీష, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంతరావు, జిల్లా పరిపాలన యంత్రాంగం, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంశ్ యాదవ్, జిల్లా పోలీసు యంత్రాంగం, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటయ్య గౌడ్, కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, జిల్లాలోని రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు మరియు భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు ఉన్నత న్యాయస్థాన చీఫ్ జస్టిస్‌కి మరియు న్యాయమూర్తులను సన్మానించి మెమెంటోలను అందచేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెన్నెల, జె.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఆర్.పాఠశాల విద్యార్తినిలచే స్వాగతనృత్యం చేయించారు. నేడు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తులు బాలికలకు శుభాకాంక్షలు తెలిపి వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా మ.రా. చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ భువనగిరి హైదరాబాద్‌కు దగ్గర్లో ఉండి భువనగిరి కోర్టులపై భారం అధికంగా ఉంటుందని దీనికై సాంకేతికంగా, ఇతరుల వనరుల పరంగా ఎంతో అవసరం ఉంటుందని దీనికై త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని ఈ శంకుస్థాపన నిర్వహించటం జరిగిందని, ముఖ్యంగా న్యాయవ్యవస్థలు రాజ్యాంగ లక్ష్యాలను చేరుకోవటానికి ప్రజలకు న్యాయం అందించటానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ శాఖలోని ఉద్యోగులు చిత్త శుద్ధితో నైతిక విలువలు కాపాడుతూ కృషి చేయాలని, వ్యవస్థలు ఎంత పటిష్టంగా ఉంటే తద్వారా దేశం పురోగమిస్తుందని తెలిపి దేశ సాయుధ దళాలు జాతి రక్షణకోసం ముందుండి దేశ సేవ చేస్తున్నారని దానిని మనం ఆశయంగా తీసుకోవాలని వ్యవస్థలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని అనుసరిస్తూ మనం సేవలు అందించాలని తెలిపారు. యాదగిరిగుట్టలో మంచిర్యాల జిల్లా శంకుస్థాపనను కూడా వర్చువల్ విధానంలో నిర్వహించారు.

# చిన్నారులను మింగిన వ్యవసాయ బావి

### బహిర్భూమికి వెళ్లి కానరాని లోకాలకు..



**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు:** దసరా సెలవుల కానీ అమ్మమ్మ ఇంటికి వెళ్లిన ఓ ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావి మింగింది. బహిర్భూమికని బయటికి వెళ్లిన చిన్నారులు కానరాని లోకానికి వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా పుల్లిమడుగు గ్రామానికి చెందిన ఇటికాల నరసయ్య స్వాతి దంపతుల కుమారుడు రిత్విక్ (12) నరసయ్య సోదరి అనిత శ్రీనువాస్ దంపతుల కుమారుడు జతిన్ (12) దసరా పండుగ సెలవులకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడెం గ్రామానికి వచ్చారు. ఈసందర్భంగా వారి మేనత్త చనిపోవడంతో అక్కడికి కుటుంబ సభ్యులందరూ వెళ్లాగా రిత్విక్ జతిన్ బహిర్భూమికని ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లగా ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందారు. కాగా బావిలో చెప్పులు బట్టలు ఉండడంతో గ్రామస్తులు బావిలో వెతకగా మృతదేహాలు లభ్యమయ్యాయి. విషయం తెలుసుకున్న కొత్తగూడ ఎస్సై రాజకుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. గ్రామస్తులు సహాయంతో బావిలో చిన్నారుల మృతదేహాలు తీయడం జరిగింది. కాగా చిన్నారులు మిగిత జీవులుగా పడి ఉండడంతో వెళ్లి తిరిగి వచ్చిన తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# అధిక వడ్డీ ఆశ చూపి రూ.50 కోట్లు వసూలు

### నిందితుడు బాలాజీ నాయక్ అరెస్టు.. ఎస్‌పి శరత్ చంద్ర పవర్




**ప్రజాపక్షం/నల్లగొండ :** అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి దాదాపు రూ.50 కోట్ల మేర అమాయక ప్రజల వద్ద నుండి ఏజెంట్ల ద్వారా వసూలు చేసి మోసం చేసిన నిందితున్ని ఆరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి దాదాపు రూ.50 కోట్ల మేర అమాయక ప్రజల వద్ద నుండి ఏజెంట్ల ద్వారా వసూలు చేసి మోసం చేసిన నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు. పీఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామం పలుగు తండాకు చెందిన రామవత్ బాలాజీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని డబ్బులు 2 రూపాయల వడ్డీకి దొరకగ పోగా 6 రూపాయల వడ్డీ ఇస్తానని ఆశ చూపి నమ్మించి అదే గ్రామానికి చెందిన వారి నుంచి రూ.10 లక్షలు ఒకరి వద్ద, రూ.5 లక్షలు మరొకరి వద్ద తీసుకొని వడ్డీ చెల్లిస్తూ నమ్మించడానికి తెలిపారు. నెలకు రూ.10 వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి సుమారు రూ.50 కోట్లు డబ్బులు వసూలు చేసి వడ్డీ మాత్రమే ఇచ్చి బాధితుల వద్ద ఉన్న ప్రామిసరీ నోటు వెనుకల వడ్డీ ఇచ్చినట్లు వ్రాసి పాత ప్రామిసరీ నోటు తీసుకొని కొత్త ప్రామిసరీ నోటు అదే అసలు అమౌంట్‌కి వ్రాసి ఇచ్చేవాడు. ఇలా వచ్చిన కోట్ల డబ్బులతో వైన్‌షాప్ పర్మిషన్‌ల కోసం సుమారు 2.3 కోట్లు, స్టాక్ మార్కెట్‌లలో పెట్టుబడులు పెట్టి నష్ట పోయినాడని తెలిపారు. గత కొన్ని నెలలుగా బాధితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేక పోయే సరికి బాదితులు బాలాజీ నాయక్‌పై ఒత్తిడి చేయడం ప్రారంభించారని ఇన్ని డబ్బులు ఇవ్వలేక బాలాజీ నాయక్ బాధితుల నుండి తప్పించుకొని పారిపోయాడని తెలిపారు. గుడిపల్లి పిఎస్‌లో ఇతని పైన కేసు నమోదు చేయడంతో నల్లగొండలో అరెస్టు చేయడం జరిగిందని ఈ కేసును అడిషనల్ ఎస్‌పి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు తో విచారణ జరుగుతుందని తెలిపారు. అతని వద్ద నుండి సుమారు 80 లక్షల విలువగల ఫార్చునార్, స్కార్పియో కారు. విలువైన ఆస్తికి సంబంధించిన పత్రాలు మిర్యాలగూడ, హయత్‌నగర్, నేరేడుచర్ల, పలుగు తండాలో ఇల్లు, దామరచర్లలో వ్యవసాయ భూమి. బాధితులకు వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోట్లను 5.5 లక్షల విలువగల ఏడు సెల్‌ఫోన్లను స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలిపారు. బాధితులు నేరుగా వారి వద్ద ఉన్న పత్రాలతో గుడిపల్లి పోలీస్ వారిని సంప్రదించి కేసులు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నం.08743-232428

ఆర్.సి.నం.ఇ1/569/2025 ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 11.10.2025

ఈ దేవస్థానము నందు వైకుంఠ ఏకాదశీ ఉత్సవములు-2025-26 సందర్భంగా వివిధ పనులు చేయుటకుగాను రిజిష్టర్డ్ సంస్థల నుండి ఈ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిలో టెండర్లు కోరబడుచున్నవి. **ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది:** 14.10.2025 ఉదయం గం.11.00ల నుండి, **టెండరు దాఖలు చేయు చివరి తేది:** 28.10.2025 ఉదయం గం.11.00ల వరకు, **టెక్నికల్ బిడ్ తెరచు తేది:** 28.10.2025 ఉదయం గం.11.30లకు, **ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:** 28.10.2025 మధ్యాహ్నం గం.12.00లకు. ఇతర వివరములు https://tender.telangana.gov.in నందు చూడవచ్చును.

సం/- కె.దామోదర్ రావు
కార్యనిర్వహణాధికారి

DIPR R.O. No. : 9057-PP/CL/ADVT/1/2025-26, Date: 11-10-2025

**పురపాలక కార్యాలయము : బెల్లంపల్లి : జిల్లా :: మంచిర్యాల**

ఈ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీస్ నెం. ఇ1/09/టెండర్/2025-26/Bp/Mptly. తేది: 10-10-2025

ఈ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీస్

ఈ కార్యాలయములో అంచనా విలువ రూ.8.00 లక్షల విలువ గల (2) పనులకు 15వ ఆర్థిక సంఘ నిధులకుగాను ఎలక్ట్రికల్ / ఫర్మ్ / సప్లయర్స్/ డీలర్స్/ కంపెనీస్/ సివిల్/లేబర్ కాంట్రాక్టర్స్, రిజిస్ట్రేషన్ కాంట్రాక్టర్ వారి నుండి ఈ కార్యాలయం ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. వాటి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

టెండర్ తేదీల వివరములు :

01. డౌన్‌లోడ్ మెదలు తేది & సమయం : 10.10.2025 from 04.30 PM
02. డౌన్‌లోడ్ చివరి తేది & సమయం : 17.10.2025 up to 4.00 PM

ఇట్టి విషయములో తదుపరి సమాచార నిమిత్తము ఆఫీసు పనివేళల్లో మున్సిపల్ కార్యాలయము నందు సంప్రదించగలరు. పూర్తి వివరములకు website: www.tender.telangana.gov.in నందు చూడవచ్చును.

**పురపాలక కార్యాలయము : బెల్లంపల్లి: జిల్లా :: మంచిర్యాల**

కొటేషన్ నోటీస్ నెం. ఇ1/కొటేషన్/07/2025-26/Bpl/Mptly. తేది: 10-10-2025

కొటేషన నోటీస్

ఈ కార్యాలయములో ఎస్.బి.యమ్. 2.0లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వేబ్రిడ్జి, ట్రామెల్ (16-40 ఎమ్.ఎమ్), విన్‌డ్రా టర్నర్, సార్టింగ్ కన్వేయర్ బెల్ట్ (సైట్ కండీషన్), బేయిలింగ్ మిషన్, గార్డెన్ ష్రెడ్డర్, ష్రెడ్డర్, ఏయిర్ బ్లోయర్ కొనుగోలు చేయుటకు బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ గారి కార్యాలయంకు సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నవి. వాటి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

కొటేషన్స్ కార్యాలయమునకు సమర్పించు తేదీల వివరములు :

01. కొటేషను సమర్పించు చివరి తేది & సమయం : 17.10.2025 up to 1.00 PM

ఇట్టి విషయములో తదుపరి సమాచార నిమిత్తము ఆఫీసు పనివేళల్లో మున్సిపల్ కార్యాలయము నందు సంప్రదించగలరు.

సం/- కమీషనర్,
బెల్లంపల్లి మున్సిపాలిటి.

DIPR R.O. No. : 9022-PP/CL/ADVT/1/2025-26, Date: 11-10-2025

## 20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



ప్రజాపక్షం/దేవరకొండ : మండలంలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన తగుళ్ళ పెద్ద మల్లయ్య, తగుళ్ళమల్లయ్య, తగుళ్ళ సందీప్, సునిత, రామ కృష్ణ, విష్ణు, ప్రభుతో పాటు 20కుటుంబాలు బిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో ఎంఎల్‌ఏ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఎంఎల్‌ఏ బాలునాయక్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి శ్రీలత రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హరి కృష్ణ, ఇద్దంపల్లి కాంగ్రెస్ నాయకులు పందుల వెంకటయ్య, ముత్తయ్య, వాసు, సతీష్, అజీమ్, స్వామి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## 14న రాష్ట్ర వ్యాప్తబంద్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించిన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 14న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన,బంద్ పాటించాలని నిర్ణయించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎల్వి యాదవ్, బీసీ పొలిటికల్ జాక్ జేఏసీ చైర్మన్ వైద్యుల సత్య నారాయణ తెలిపారు.సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన శనివారం పట్టణంలోని బీసీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 బీసీలకు రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి కొంతమంది అగ్రవర్ణాల వారు వారి కుచ్చితమైన ధోరణితో బీసీ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లపై హైకోర్టుకు వెళ్లడం చాలా విచారకరమైన విషయం అన్నారు. బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా అనగదొక్కాలని చూడడం వారి చెడునే వారు కోరితెచ్చుకున్నట్లుగా భావించాలని తెలియజేస్తున్నారు. ఈ సమావేశం లో గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయకుమార్, మునాస ప్రసన్నకుమార్, భట్టతట్ల వెంకన్న,పుట్ట వెంకన్న గౌడ్,కట్ట హరిబాబు, సతీష్ యాదవ్,పగిళ్ల కృష్ణ పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జస్టిస్

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ శనివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఆలయ ఈవో రవి నాయక్లు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో రవి నాయక్ చీఫ్ జస్టిస్కు స్వామివారి ప్రసాదం, చిత్ర పటాలను బహుకరించారు. ఆయనతో పాటు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మ ణ్, జస్టిస్ కె. శరత్, జస్టిస్ కె.సుజన, జస్టిస్ వి.రామకృష్ణా రెడ్డిలు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ గోపిరెడ్డి వీరారెడ్డి, డీసీపీ అక్షాంశ్ యాదవ్, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఎమ్మార్వో గణేష్ నాయక్ తదితరులున్నారు.

## నవంబర్ 12న జరిగే సిఎస్ఆర్ సమ్మిట్‌కు గవర్నర్‌కు ఆహ్వానం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) సమ్మిట్ నిర్వాహకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను అధికారికంగా ఆహ్వానించారు.ఈ గ్రాండ్ సమ్మిట్ నవంబర్ 12న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరగనుంది.ఈ సందర్భంగా సామాజిక బాధ్యత, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన చొరవను అభినందిస్తూ, సమ్మిట్‌లో పాల్గొనడానికి గవర్నర్ ఆసక్తిని వ్యక్తం చేశారు.గవర్నర్‌తో జరిగిన సమావేశంలో వినీల్ రెడ్డి (లైసెన్సీ),ఎం. వి. గోన రెడ్డి (సిఈఓకోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్), జతిన్ జాంగిర్,రాగ సమన్విత పాల్గొన్నారు.ప్రభావవంతమైన సమాజ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి ,స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించడానికి కార్పొరేట్‌లు, ప్రభుత్వ విభాగాలు,స్వచ్ఛంద సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం దక్షిణ భారత సమ్మిట్ లక్ష్యం అన్నారు.

## వృద్ధురాలిపై దాడి చేసి... బంగారం దోపిడీ!



ప్రజాపక్షం/హాలియా: ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళపై వ్యక్తి దాడి చేసి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును దోచుకెళ్ళిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సంఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన అయితగోని సత్తెమ్మ అనే వృద్ధ మహిళలపై నరేందర్ అనే వ్యక్తి ఒంటరిగా ఉన్న మహిళ ఇంటి వద్దకు శుక్రవారం మధ్యాహ్నం వచ్చి ఆమెపై దాడి చేసి ఆమె మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడును లాక్కొని పరారైనట్లు తెలిపారు. ఈ ఘటనలో అయితేగోని సత్యమ్మ తీవ్రంగా గాయపడినట్లు వారు తెలిపారు. ఆమె పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు హాలియాలోని ఒక ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఇదే విషయమై బాధితురాలు కుమారుడు అయితేగోని శ్రీనివాస్ హాలియా పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ లు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటనకు సంబంధించిన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మూడుతులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించి పారిపోయిన నిందితుడని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆడ పిల్లలకు సమాన హక్కులు కల్పించటం అందరి బాధ్యత

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం, భద్రత, కల్పించటం మన బాధ్యత అని అశ్రిత కోఆర్డినేటర్ శోభారాణి అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం ప్రస్కరించుకొని పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో బాలికా దినోత్సవం జరిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలకు సమాన హక్కులు, సమాన భవిష్యత్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బాలికలకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే 1098 కి కాల్ చేయాలని, బాల్యవివాహాలు చేసుకోకూడదని, ఎవరైనా చేస్తున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ కి తెలియజేయాలన్నారు.ప్రిన్సిపల్ సంధ్య మాట్లాడుతూ పిల్లందరు మొబైల్స్, చెడు స్నేహాలు చేయకుండా పెద్దలు చెప్పినట్లుగా విని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. చివరగాబాలికల చేత కేక్ కట్ చేసి,ప్రతిజ్ఞ చేశారు. కో ఆర్డినేటర్ మహేష్, ధనమ్మ ఝాన్సీ,కవిత, రమేష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డు

### స్వతంత్ర భారతదేశంలో అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ
### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి




ప్రజాపక్షం/యాదాద్రి : ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డ్ అని, స్వతంత్ర భారతదేశంలో అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలుపై యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సాగు అయిన మూడు పంటలలోనూ రికార్డు స్థాయిలో ఉత్పత్తి ఆయిందన్నారు. ఈ వానాకాలంలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. భారతదేశ చరిత్రలోనే ఈ దిగుబడి సంచలనం సృష్టిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కల సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ అనుకూల విధానాల తోటే రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి వచ్చిందన్నారు. ధాన్యాం కొనుగోలుకు రంగం సిద్ధం చెయ్యాలన్నారు. 66.80 లక్షల ఎకరాలలో 148.03 లక్షల ఎకరాల దిగుబడి, దిగుబడి అయిన మొత్తంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఏర్పాట్లు చెయ్యాలన్నారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు, 40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఐ కే పి ద్వారా 3517,పి.ఏ.సి.ఎస్ ద్వారా 4259,ఇతర ప్రాంతాలలో 566 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇప్పటికే 1205 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయన్నారు. కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో 1205 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాల్లన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఈ నెల 16 న ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల లో అనుసరించల్సిన విధి విధానాలను క్షేత్ర స్థాయిలో అధికారులకు పంపించాము అన్నారు. వానాకాలం కొనుగోళ్ల ప్రక్రియను ఈ నెల మొదటి తేదీ నుండి ప్రారంభించాం అన్నారు. వానాకాలం కొనుగోళ్ల ప్రక్రియ జనవరి నెల రెండో వారం నాటికి పూర్తి అవుతాయన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి, మందుల శ్యామ్యేల్, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇఎన్.సి అంజద్ హుస్సేన్,కలెక్టర్ మంత్రిప్రగడ హనుమంతరావు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు దామోదర్‌రెడ్డి సంతాప సభకు సిఎం రాక

ప్రజాపక్షం/తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలో నేడు (ఆదివారం) దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. ఆయనతోపాటు డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. శనివారం జిల్లా ఎస్‌పి కె నరసింహ జిల్లా అధికారులు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సిఎం, మంత్రుల రాక సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్‌డిఓ వేణుమాధవ్, డిఎస్‌పి ప్రసన్న కుమార్, సిఐ నరసింహారావు, ఈఈ సీతారామయ్య, డిఈ పద్మావతి, ఎస్‌ఐ క్రాంతికుమార్, డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు వెంకన్న యాదవ్, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో ప్రణాళికలతో ముందుకు

### సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నరసింహ



ప్రజాపక్షం/సూర్యాపేట : కేసుల దర్యాప్తులో నైపుణ్యం ప్రణాళికలతో ముందుకు వెళ్ళాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీసు సిబ్బంది సంక్షేమం, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం, రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్‌పై నిఘా, సాంకేతిక సద్వినియోగం, పోలీసు లక్ష్యాలు, ఉద్దేశ్యం అనే అంశాలపై డిఎస్‌పిలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ విభాగం ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పోలీసు విధులను ఇన్‌స్పెక్టర్లు, డిఎస్‌పిలు నిషితంగా పర్యవేక్షించాలని అప్పుడే ఆధునిక పోలీసింగ్ విజయవంతంగా ముందుకు వెళ్ళడం ద్వారా సాంకేతికపరమైన సేవలను విస్తృతపరచవచ్చని వివరించారు. ఇందుకోసం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యమని, పోలీస్ స్టేషన్లలో కిందిస్థాయి సిబ్బంది నుండి పైస్థాయి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం చూస్తూనే విధుల నిర్వహణలో పటిష్టంగా పనిచేసేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల రక్షణలో భద్రతలో బాధ్యతగా ఉండాలని ప్రతి ఫిర్యాదుదారునికి నమ్మకం కలిగించేలా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. రౌడీ షీటర్స్ ట్రబుల్ మాంగర్స్‌పై జిల్లా వ్యాప్తంగా పటిష్ట నిఘా ఉంచామన్నారు. వారి యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు డిజిటల్ జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కేసుల ధర్యాప్తులో నైపుణ్యం సాధించాలని ప్రతి కేసును త్వరితగతిన చేధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పిలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డిఎస్‌పిలు ప్రసన్నకుమార్, రవి, నరసింహచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివశంకర్, రామకృష్ణారెడ్డి, చరమందరాజు, ఐటి టెక్నాలజీ ఆర్‌ఎస్‌ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.



## ఆధార్ సెంటర్ కోసం వినతి

ప్రజాపక్షం/ఆలేరు : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో పోస్ట్ ఆఫీస్‌లో అందుబాటులో ఉన్నప్పటికి ఇపుడు లేకపోవడం వల్ల జనగాం లేక భువనగిరి వెళ్ళవలసి వచ్చి ప్రజలు నానా అవస్తలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరులో తక్షణమే ఆధార్ లింకు సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని సిపిఐ పార్టీ తరపున సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, టౌన్ కార్యదర్శి కొట్టిపవుల శ్రీనివాసరాజు, సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు, కందుల మధు, మండల నాయకులు పొన్న బోయిన రవి, రాజు, అభి, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలకు సౌకర్యాలు కల్పిస్తాం

### రాష్ట్ర వెనుకబడిన తరగతుల పాఠశాల సెక్రటరీ సైదులు



ప్రజాపక్షం/నందికొండ: విద్యార్థుల శ్రేయస్సే తమకు ప్రధానమని విద్యార్థుల ఎదుగుదలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల సెక్రటరీ బి.సైదులు అన్నారు.స్థానిక మహాత్మా జ్యోతిభాపులే గురుకుల పాఠశాల,నావ పూర్వ విద్యార్థులు, ప్రిన్సిపాల్ రవి కుమార్ ఆధ్వర్యంలో 25వ మెడికల్ క్యాంప్ సిల్వర్ జూబ్లీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ బి.సైదులు ముఖ్యఅతిథిగా విచేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సరైన బోధన ఉపకరణాలను ఉపయోగించి పాఠ్యాంశాలు బోధించాలని అప్పుడే విద్యార్థులు విద్యలో రాణిస్తారని అవి విద్యార్థులు ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని పదవ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులకుపదవ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేసే విధంగా ప్రిన్సిపాల్ రవికుమార్ ఆర్‌సిఓ స్వప్నను ఆదేశించారు. సాగర్‌లో డిగ్రీ కళాశాల కొరకు భవనాన్ని నిర్మిస్తున్నామని ఈ క్యాంపస్‌లో ఉన్న డిగ్రీ కళాశాలను ప్రస్తుతం తాత్కాలికంగా నిడమనూరులో ఏర్పాటు చేసి భవన నిర్మాణం పూర్తయిన తర్వాత మళ్లీ డిగ్రీ కళాశాలను తిరిగి ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నావ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, పూర్వ విద్యార్థి జనరల్ సర్జన్ డాక్టర్ కిషోర్, ఫౌండర్ చిట్ల చక్రపాణి,సెక్రటరీ శివాజీ, ట్రెజరర్ చార్టెడ్ అకౌంటెంట్ సైదులు,25వ మెడికల్ క్యాంపు సమన్వయ కర్త కొత్తపల్లి నితీష్, ఎన్‌ఎస్‌ఎస్ కాలేజీ కో ఆర్డినేటర్ జన నాగరాజు ఏన్‌సిసి ఆఫీసర్ వెంకటేష్ పూర్వ విద్యార్థులు పాఠశాల,కళాశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాపక్షం/నార్కట్ పల్లి: రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారు పండించిన వరి ధాన్యం మొత్తం ప్రభుత్వం మద్దతు ధరతో కోనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం మండలంలోని వివిధ గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిసిన సంవత్సరాలలో ఏ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని,రైతులు అందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. రైతులు అందరూ దళారుల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎంట్రీ రిజిస్టర్ ఏర్పాటు చేశామని,ఎంత ధాన్యం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ ఐతరాజు యాదయ్య,అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

### ఎఐసిసి మాజీ జనరల్ సెక్రెటరీ బిశ్వరాజన్ మహంతి




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ప్రజాస్వామ్య యుతంగా,పార్టీ నాయకులు, కార్యకర్త మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ విశ్వరాజన్ మహంతి తెలిపారు.డిసిసి ఎన్నిక ప్రక్రియలో భాగంగా శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ విశ్వరాజన్ మహంతి, ఏఐసిసి కార్యదర్శి, జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంటుందని డిసిసి అధ్యక్షుడు నియామకం తర్వాత బ్లాక్,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు.జిల్లాలో 10 రోజులపాటు పర్యటించి వివిధ నియోజకవర్గాలలో నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుంటామని రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుందన్నా రు.కాంగ్రెస్ పార్టీ ఆలోచన అనుగొనంగా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని,అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.రాజకీయ సమీకరణలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ విశ్వరాజన్ మహంతి, సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





ప్రజాపక్షం/మునుగోడు: ప్రస్తుత పరిస్థితులలో వివిధ రోగాల బారినపడి ఆసుపత్రికి వచ్చిన రోగులకు వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక దృక్పథంతో వైద్య సేవలు అందించి వారి ప్రాణాలు కాపాడేందుకు కృషి చేయాలని ఎంఎల్ సి నెల్లికంటి సత్యం వైద్యులకు సూచించారు.మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమేష్ స్పెషాలిటీ వైద్యశాలను డిసిసిబి ఉమ్మడి జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా సత్యం మాట్లాడుతూ మునుగోడు ప్రాంత పేద ప్రజలకు వైద్యం అందించాలని సంకల్పంతో ఎంబిబిఎస్ పట్టా పొంది ముందుకు వచ్చిన డాక్టర్ రమేష్ ను అభినందించారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,బొల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సురిగి చలపతి, చాపల శ్రీను, పాండు పాల్గొన్నారు.

### సైదులు మరణం తీరని లోటు

సిపిఐ నాయకులు దుబ్బ సైదులు అకాల మరణం పార్టీకి తీరని లోటని ఎంఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు. గత కొంత కాలంగా కిడ్నీ వ్యాది సమస్యతో బాధపడుతూ ఇటివల సైదులు మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్ సి సత్యం శనివారం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సైదులు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.ఆయన వెంట సిపిఐ నాయకులు బొల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సురిగి చలపతి, చాపల శ్రీను, గోస్కొండ లింగయ్య,మందుల పాండు, వనం వెంకన్న, దుబ్బ వెంకన్న, మునుగోటి దయాకర్, మల్లేష్ పాల్గొన్నారు.


## ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని రాజాపేట తండా గ్రామంలో శనివారం పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 12 గేదెలు, 4 ఆవులకు చూడి పరీక్షలు, 14 గేదెలు, 6 ఆవులకు గర్భకోశ చికిత్సలు, 16 గేదెలకు సాధారణ చికిత్సలు చేసినట్లు డాక్టర్ సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ యమున, ఏ.ఎల్లేష్, సహాయకులు శివతో పాటు రైతులు పాల్గొన్నారు.

## నూతన పిఆర్‌సి కమిటీ నివేదిక ప్రకటించాలి




ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన నూతన పిఆర్‌సి కమిటి రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సూర్యాపేట నందు జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం (డిఏ)లను వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పదవివీరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్‌కి సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ అనిల్‌కుమార్, జి వెంకటయ్య, ఆర్ దామోదర్, ఎన్ నాగేశ్వరరావు, బి ఆడం, ఎస్ సోమయ్య, వెలుగు రమేష్, చిలక రమేష్, డి లాలు, కె పాండు రంగచారి, కె బాల సైదిరెడ్డి, ఎం రవీందర్, సాంబయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఐఇడి పేలడంతో కోబ్రా కమాండోకు గాయాలు


**బీజాపూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం నక్సలైట్లు అమర్చిన ఐఇడి పేలడంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కోబ్రా యూనిట్‌కు చెందిన ఒక కమాండో గాయపడ్డాడని పోలీసులు తెలిపారు. ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూజారి కాంకేర్ క్యాంప్ నుండి 206వ బెటాలియన్ కోబ్రా బృందం ప్రాంత ఆధిపత్య ఆపరేషన్‌కు బయలుదేరినప్పుడు ఈ పేలుడు సంభవించిందని ఒక అధికారి తెలిపారు. పెట్రోలింగ్ బృందం అడవిని చుట్టుముడుతుండగా, ఒక జవాన్ అనుకోకుండా ఐఇడిని తాకాడని, దీని వలన అతనికి స్వల్ప గాయాలయ్యాయన్నారు. గాయపడిన కమాండోను వైద్య కేంద్రానికి తరలించామని, పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్నారు. బీజాపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలోని అంతర్గత ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్న భద్రతాసిబ్బందిని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అడవుల్లోని రోడ్లు,మట్టి పట్టాలవెంట ఐఇడిలను అమర్చుతారు. గతంలో ఇటువంటి ఉచ్చులకు పౌరులు బలైపోయారు. గురువారం గంగలూర్‌ప్రాంతంలో జరిగిన ఇలాంటి పేలుడులో ఒక బాలుడు గాయపడ్డాడు.

### డిజిటల్ యుగంలోనూ...

# ఆడపిల్లలు దుర్భలత్వాన్ని ఎదుర్కోవడమా ?

**భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ ఆవేదన**

**సుప్రీంకోర్టు ప్రాంగణంలో 'జువైనల్ జస్టిస్ కమిటీ' నిర్వహించిన కార్యక్రమంలో కీలక ప్రసంగం**



**న్యూఢిల్లీ :** ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ బెదిరింపులు, డిజిటల్ స్టాకింగ్‌తోపాటు వ్యక్తిగత డేటా, డీప్ ఫేక్ చిత్రాల దుర్వినియోగం కారణంగా డిజిటల్ యుగంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న దుర్భలత్వాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) ఎత్తిచూపారు. ప్రత్యేక చట్టాలు రూపొందించాలని, చట్టం అమలుచేసేవారికి, నిర్ణయాధికారులకు శిక్షణ ఇవ్వాలని పిలుపునిచ్చారు. భారత సుప్రీంకోర్టు, యునిసెఫ్‌తో కలిసి పనిచేస్తున్న జువెనైల్ జస్టిస్ కమిటీ (జెజెసి) ఆధ్వర్యంలో 'బాలికలకు పటిష్ఠ రక్షణ : భారతదేశంలో ఆమెకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించడం'అనే అంశంపై శనివారం జరిగిన జాతీయ వార్షిక వాటాదారుల సంప్రదింపుల కార్యక్రమంలో సిజెఐ గవాయ్ మాట్లాడుతూ ఆందోళన వ్యక్తంచేశారు. రాజ్యాంగ, చట్టపరమైన హామీలు ఉన్నప్పటికీ దేశవ్యాప్తంగా ప్రజలు తమ ప్రాథమిక అవసరాలను, మనుగడ కోసం ప్రాథమిక అవసరాలను కూడా విషాధంగా తిరస్కరించడం కొనసాగుతోందని, ఈ దుర్భలత్వం లైంగిక వేధింపులు, దోపిడీ, స్త్రీ జననేంద్రియ విచ్ఛేదన, పోషకాహార లోపం, లైంగిక గర్భస్రావాలు, అక్రమ రవాణా, వారి ఇష్టానికి వ్యతిరేకంగా బాల్య వివాహాలు వంటి ఆచారాల వంటి అసమానమైన ప్రమాదాలకు దారితీస్తుందని సిజెఐ అన్నారు. 'ఆమె భద్రతను కాపాడుకోవడం అంటే ఆమె శరీరాన్ని రక్షించుకోవడం, ఆమె ఆత్మను విడిపించుకోవడం మాత్రమే కాదు. ఆమె తన తల గౌరవాన్ని నిలుపుకోగలిగే సమాజాన్ని సృష్టించడం. అంటే లోతుగా పాతుకుపోయిన పితృస్వామ్య సంస్కృతి బాలికలకు సరైన స్థానాన్ని నిరాకరిస్తూనే ఉంది. దీనిని మనం ఎదుర్కోవాలి, అధిగమించాలి' అని భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన 'వేర్ ది వితౌట్ ఫియర్'' కవితను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ ఆడపిల్లలను రక్షించడంలో సాధించాల్సిన ప్రయత్నం యొక్క సారాంశాన్ని ఇది గ్రహిస్తుందని గవాయ్ చెప్పారు. 'ఏదైనా బాలిక దేశం, వివక్షత, భయంతో లేదా నేర్చుకునే, కలలు కనే అవకాశం నిరాకరించబడినంత కాలం భయంతో జీవించినంత కాలం ఆ దృక్పథం అసంపూర్ణంగా ఉంటుంది' అని ఆయన అన్నారు. ప్రతీ ఆడపిల్ల స్వేచ్ఛ, గౌరవప్రదమైన వాతావరణంలో పెరుగుతుందని ఆయన చెప్పారు. దేశం స్వేచ్ఛా స్వర్గంలోకి మేల్కొన్న సంప్రదాయంతో రవీంద్రనాథ్ ఠాగూర్ చాలా అందంగా మాట్లాడాడు అని గుర్తుచేశారు. బాలికల జీవితాలకు ఆటంకం కలిగిస్తున్న సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అడ్డంకులను లోతుగా పరిశీలించాలని ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యునిసెఫ్ ఇండియా దేశ ప్రతినిధి, కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి, సింధియా మెక్‌కాఫ్రీ సమక్షంలో బి.ఆర్.గవాయ్ ప్రసంగిస్తూ యువతులు ఎదుర్కొంటున్న ముప్పులు ఇకపై విశాలమైన, తరచుగా నియంత్రించబడని డిజిటల్ ప్రపంచంలో విస్తరించి ఉన్న భౌతిక ప్రదేశాలకే పరిమితం కాదని సిజెఐ తెలిపారు. లైంగిక దోపిడీ, డిజిటల్ అక్రమ రవాణా, సైబర్ వేధింపులను పరిష్కరించే చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడం, విద్య, అవగాహన కార్యక్రమాలతో రూపొందించాలని సిజెఐ ఎత్తిచూపారు. 'నేడు ఆడపిల్లను రక్షించడం అంటే ఆమె తరగతి గదులు, పని ప్రదేశాలు, ఆమె ఎదుర్కొనే ప్రతీ స్క్రీన్‌లోనూ భద్రత కల్పించడం' అని సుప్రీంకోర్టు ప్రాంగణంలో అధికసంఖ్యలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, బాలల హక్కుల కార్యకర్తలు, న్యాయవాదులు, ఇతరులు హాజరైన ఈ కార్యక్రమంలో గవాయ్ వివరించారు. భారతదేశంలోని ఒక యువతి తన పురుషుడు చేసే ఏపనినైనా స్వేచ్ఛగా కోరుకోగలిగితే, దానికి తగిన మద్దతు, వనరులను పొందగలిగితే ఆమె నిజంగా సమానమైన పౌరురాలిగా చెప్పబడుతుందని సుప్రీంకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ (జెజెసి) చైర్‌పర్సన్ జస్టిస్ బి.వి.నాగరత్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జెజెసి సభ్యుడు జస్టిస్ జె.బి.పార్థివాలా తదితరులు ప్రసంగించారు.

## నాతో పాటు యావత్ దేశం అండ

**ఆత్మహత్య చేసుకున్న హర్యానా ఐపిఎస్ భార్యకు సోనియా లేఖ**

**న్యూఢిల్లీ :** హర్యానాలో ఆత్మహత్య చేసుకున్న ఐపిఎస్ అధికారి వై. పురాణ్ కుమార్ భార్యకు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ లేఖ రాశారు. అధికారంలో ఉన్నవారి పక్షపాతపూరిత వైఖరి అత్యంత సీనియర్ అధికారులకు కూడా సామాజిక న్యాయాన్ని అందకుండా చేస్తుందని ఐపిఎస్ మరణం గుర్తుచేస్తుందని ఆమె అన్నారు. న్యాయం కోసం తనతో పాటు దేశంలోని లక్షలాది మంది ప్రజలు ఆమెతో ఉన్నారని పురాణ్ కుమార్ భార్య అమ్నీత్‌కు రాసిన లేఖలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. 52 ఏళ్ల కుమార్, 2001 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్) అధికారి మంగళవారం చండీగఢ్ సెక్టార్ 11లోని తన నివాసంలో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సీనియర్ ఐఎఎస్ అధికారిణి అయిన ఆయన భార్య హర్యానా ప్రభుత్వ కమిషనర్ , కార్యదర్శి. కాగా, 'మీ భర్త విషాదకరమైన మరణ వార్త దిగ్భ్రాంతికరమైనది, తీవ్ర విచారకరమైనది. ఈ కష్ట సమయంలో మీకు, మీ మొత్తం కుటుంబానికి నా హృదయపూర్వక సంతాపం' అని సోనియాగాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ రోజు కూడా అధికారంలో ఉన్నవారి పక్షపాత వైఖరి అత్యంత సీనియర్ అధికారులకు కూడా సామాజిక న్యాయం అందకుండా చేస్తుందని పురాణ్ మరణం మనకు గుర్తు చేస్తుందన్నారు.

## మహిళా జర్నలిస్టును అనుమతించని అఫ్ఘాన్ విదేశీమంత్రి ఐజెయు తీవ్ర ఖండన

**హైదరాబాద్/చండీగఢ్:** న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన అఫ్ఘానిస్థాన్ విదేశాంగమంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ పత్రికాగోష్ఠిలో మహిళా జర్నలిస్టులు పాల్గొనకుండా మినహాయించడాన్ని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) తీవ్రంగా ఖండిచింది. ఈ విషయంపై భారత ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఐజెయు అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి బల్విందర్ సింగ్ జమ్మూ ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా ఎంతో గర్వించే భారత్ సమానత్వం, సమాన న్యాయ విలువలను సమున్నతస్థానంలో నిలబెట్టి తీరాలని వారు పేర్కొన్నారు. తాలిబన్ ప్రభుత్వ వివక్షపూరిత విధానాలకు ప్రత్యేకించి భారతగడ్డపై తావివ్వడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని విమర్శించారు. సనాతన విలువలను నరనరానా జీర్ణించుకున్న తాలిబన్ కాలం చెల్లిన ఆలోచనలకు ఈ చర్య అద్దం పడుతోందని వారు విమర్శించారు.స్త్రీ,పురుషులకు సమాన హక్కుల భరోసా ఇచ్చిన రాజ్యాంగం అమలులో ఉన్న భారతగడ్డపై ఈ విధమైన వివక్షను పాటించడం భయంగొలుపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన మహిళా జర్నలిస్టుల గౌరవ మర్యాదలను తగ్గించడమేకాకుండా, స్త్రీ పురుష సమానత్వం, పత్రికాస్వేచ్ఛలకు కట్టుబడిన భారతదేశం రాజీపడినట్టయిందని పేర్కొన్నారు. ఈ విధంగా స్త్రీలకు సమానత్వం లేకుండా కఠోరమైన వివక్ష పాటించడానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం అనివార్యంగా బలమైన వైఖరి చేపట్టాలని, దౌత్యపరమైన వ్యవహారాలలో కూడా మహిళలకు గౌరవం, రక్షణ కల్పించే హక్కులకు భరోసా ఇవ్వాలని శ్రీనివాసరెడ్డి, బల్విందర్ సింగ్ జమ్మూ కోరారు.

# మహిళలకు అవమానం

**అఫ్ఘాన్ విదేశాంగమంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ మీడియా సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై ప్రతిపక్షాలు తీవ్ర మండిపాటు**



**న్యూఢిల్లీ :** అఫ్గాన్ విదేశాంగమంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో పెద్ద విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ సమావేశంలో ఉద్దేశపూర్వకంగానే మహిళలు పాల్గొనకుండా నిషేధం విధించారంటూ ప్రతిపక్ష నేతలు కేంద్రంపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ చర్య ఆమోదయోగ్యం కాదని, మహిళలను అవమానించడమేనని కాంగ్రెస్ అభివర్ణించింది. ఇలాంటి వివక్షతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడం నారీ శక్తిపై ఆయన నినాదాల 'శూన్యతను' బహిర్గతం చేస్తుందని పేర్కొంది. ప్రధాని మోదీ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. అమిర్‌ఖాన్ ముత్తాఖీ నిర్వహించిన మీడియా సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడం ప్రధాని దేశంలోని ప్రతి మహిళ తరుపున నిలబడడానికి తాను బలహీనుడినని చెప్పకపోనే చెబుతున్నారనిఎద్దేవా చేశారు. అయితే ఇలాంటి వివక్షతపై మోదీ మౌనం నారీ శక్తిపై ఆయన నినాదాల 'శూన్యతను' బహిర్గతం చేస్తుందని కూడా గాంధీ అన్నారు. మన దేశంలో, మహిళలకు ప్రతి రంగంలోనూ సమాన భాగస్వామ్య హక్కు ఉందని, అటువంటి వివక్షను ఎదుర్కొన్నప్పుడు మీరు మౌనం వహించడం నారీ శక్తిపై మీ నినాదాల శూన్యతను బయటపెడుతుందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎక్స్‌లో పోస్టు చేశారు. న్యూఢిల్లీలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా భారతదేశంలో మహిళా జర్నలిస్టులపై (తాలి) నిషేధం. భారత ప్రభుత్వం దీనికి అంగీకరించడం దిగ్భ్రాంతికరమైనది, ఆమో దయోగ్యం కాదు అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ముత్తాఖీ విలేకరుల సమావేశంలో మహిళా జర్నలిస్టులు లేకపోవడంపై మోదీ తన వైఖరిని స్పష్టం చేయాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. ఈ ఘటనను భారతదేశంలోని అత్యంత సమర్థులైన కొంతమంది మహిళలకు అవమానంగా అభివర్ణించారు. మాజీ హోంమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిదంబరం మాట్లాడుతూ, ముత్తాకి ప్రసంగించిన విలేకరుల సమావేశంలో మహిళా జర్నలిస్టులను మినహాయించడం షాక్ ఇచ్చిందన్నారు. తన వ్యక్తిగత అభిప్రాయం మేరకు పురుష జర్నలిస్టులు తమమహిళా సహోద్యోగులను మినహాయించారని (లేదా ఆహ్వానించబడలేదని) తెలిసిన వెంటనే వారు మీడియా సమావేశాన్ని వాకౌట్ చేసి ఉండాలని అన్నారు.

### బంగారు తరుగు కేసులో

## 9మంది అధికారులపై చర్యలు

**టిడిబి అధ్యక్షుడు పిఎస్ ప్రశాంత్**

**పతానంతిట్ట :** కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం తరుగు కేసు దర్యాప్తులో బోర్డు విజిలెన్స్ విభాగం లోపాలను ఎత్తిచూపిన తొమ్మిది మంది అధికారులపై చర్యలు తీసుకుంటామని టిడిబి అధ్యక్షుడు పిఎస్ ప్రశాంత్ శనివారం తెలిపారు. డిప్యూటీ దేవస్వం కమిషనర్ (హరిపాద్) బి మురారి బాబుపై ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు ప్రశాంత్ విలేకరులతో అన్నారు. 'విజిలెన్స్ తొమ్మిది మంది అధికారుల లోపాలను గుర్తించింది. ఇప్పటికే బాబుపై చర్య తీసుకున్నాము. మిగిలిన అధికారులపై చర్యను 14న జరిగే బోర్డు సమావేశంలో నిర్ణయిస్తాము' అని ఆయన అన్నారు. చర్యలు ఎదుర్కొనే అవకాశం ఉన్న వారిలో ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు కార్యదర్శి జయశ్రీ, కార్యనిర్వాహక అధికారి సుధీష్, పరిపాలనా అధికారి శ్రీకుమార్, మాజీ తిరువాభరణం కమిషనర్ కెఎస్ బైజు ఉన్నారు. 'బైజు స్థానంలో వచ్చిన అధికారికి బంగారం బరువు తగ్గడం గురించి తెలుసు కానీ దానిని నివేదించడంలో విఫలమయ్యారు' అని ప్రశాంత్ అన్నారు. 2019 బోర్డు ఉత్తర్వు ప్రకారం ద్వారపాలక ప్లేట్లను తిరువాభరణం కమిషనర్ పర్యవేక్షణలో అప్పగించాలని, బాధ్యత, స్పాన్సర్‌షిప్‌ను ఉన్నికృష్ణన్ పొట్టికి అప్పగించాలని ఆదేశించింది. అయితే, బంగారు ప్లేట్‌లను పొట్టికి అప్పగించవచ్చని బోర్డు నిర్ణయాన్ని టిడిబి కార్యదర్శి జయశ్రీ ఎగ్జిక్యూటివ్ అధికారి, కమిషనర్‌కు తెలియజేశారు. విధానపరమైన లోపాలు జరిగాయి అని ఆయన అన్నారు. రాజకీయ విమర్శలకు ప్రతిస్పందిస్తూ, కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు విడి సతీశన్ బాధ్యతాయుతమైన ప్రకటనలు చేయాలని ప్రశాంత్ అన్నారు. ప్రస్తుత బోర్డుకు ఈ సమస్యతో సంబంధం లేదని స్పష్టంగా ఉందని, అలాంటప్పుడు తమపై ఎందుకు ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించారు. శబరిమల తీర్థయాత్ర సీజన్‌కు సన్నాహాలు జరుగుతున్నాయని, ఈ సంవత్సరం దాదాపు 60 లక్షల మంది భక్తులు వస్తారని ప్రశాంత్ అన్నారు. ఇటువంటి ఆరోపణలు శబరిమల సీజన్‌ను నిర్వహించడానికి పనిచేస్తున్న తమపై మాత్రమే ప్రభావం చూపుతాయన్నారు.

## రామేశ్వరం మత్స్యకారుల ధర్నా

**రామేశ్వరం :** శ్రీలంక నావికాదళం 47 మంది మత్స్యకారులను అరెస్టు చేసి, పడవలను స్వాధీనం చేసుకోవడాన్ని ఖండిస్తూ శనివారం తమిళనాడులోని రామేశ్వరం జిల్లాకు చెందిన మత్స్యకారులు సమ్మెకు దిగారు. మత్స్యకారుల విడుదల కోసం తమిళనాడు ప్రభుత్వం కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. మత్స్యకారులు హార్బర్ సమీపంలో సమ్మె చేసినట్లు రామేశ్వరం టౌన్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు పిటిఐకి తెలిపారు. శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిన 47 మంది మత్స్యకారులను త్వరగా విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ అక్టోబర్ 9న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కోరారు. ఈనెల 9 నాటికి, తమిళనాడుకు చెందిన మొత్తం 242 ఫిషింగ్ బోట్లు, 74 మంది మత్స్యకారులు శ్రీలంక కస్టడీలో ఉన్నారని ముఖ్యమంత్రి లేఖలో తెలిపారు. సమ్మె దృష్ట్యా దాదాపు 400--450 పడవలు చేపలు పట్టడానికి సముద్రంలోకి వెళ్లలేదని ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న ఆల్ మెకనైజ్డ్ బోట్ ఫిషర్మెన్స్ అసోసియేషన్ పేర్కొంది. అసోసియేషన్‌లో నమోదైన మొత్తం 650 ఫిషింగ్ బోట్లలో దాదాపు 200 ఫిషింగ్‌కు వెళ్లాయని అసోసియేషన్ అధ్యక్షుడు జేసు రాజా తెలిపారు. తాము మంగళవారం వరకు నిరసన కొనసాగిస్తామని, అప్పటి వరకు దాదాపు 400--450 బోట్లు ఫిషింగ్‌కు వెళ్లవన్నారు. బుధవారం (అక్టోబర్ 15), తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తామని ఆయన పిటిఐకి తెలిపారు. పావళితో సహా రానున్న పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈనెల 15 వరకు నిరసనలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రాజా తెలిపారు. శనివారం నుండి మత్స్యకారులు నిరవధిక సమ్మెకు దిగుతారని నివేదికలు వెలువడ్డాయి. ఈ అంశంపై కేంద్రం దృష్టిని ఆకర్షించడానికి అసోసియేషన్ సభ్యులు, మత్స్యకారుల కుటుంబాలు, అంతకుముందు రోజు, హార్బర్ సమీపంలో నిరసనలు నిర్వహించారు. శ్రీలంక నావికాదళం వారి ఫిషింగ్ బోట్లతో పాటు మత్స్యకారులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

### వరి, గోధుమ పంటలపైనే కాకుండా...

# రైతులు పప్పు ధాన్యాల సాగునూ మరింత పెంచాలి

**ప్రధాని మోదీ పిలుపు**

**రూ.35,440 కోట్లతో రెండు ప్రధాన వ్యవసాయ పథకాలు ప్రారంభం**

**గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శనాస్త్రాలు**



**న్యూఢిల్లీ :** ఇతర దేశాల దిగుమతులపై భారతదేశం ఆధారపడకుండా ఉండాలంటే, రైతులు కేవలం వరి, గోధుమ పంటలకే పరిమితం కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును కూడా మరింత అధికం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. శనివారం ప్రధాని మోదీ రూ.35, 440 కోట్ల వ్యయంతో కూడిన రెండు ప్రధాన వ్యవసాయ పథకాలను ఇక్కడ ప్రారంభించారు. సంఘ సంస్కర్తలు జయప్రకాశ్ నారాయణ్, నానాజీ దేశ్‌ముఖ్ జయంతి సందర్భంగా 'పూసా క్యాంపస్'లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం (వీక్షిత్ భారత్)ను సాకారం చేసుకోవడంలో రైతులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అరగంట సేపు సాగిన తన ప్రసంగంలో మోదీ ప్రభుత్వానికి, గత కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మధ్య ఉన్న తారతమ్యాన్ని వివరిస్తూ విమర్శలతో విరుచుకుపడ్డారు. గతంలో ఓ పార్టీ నిర్లక్ష్యం వల్ల వ్యవసాయ, పర్యావరణ వ్యవస్థ బలహీనపడటానికి దారితీసిందని దుయ్యబట్టారు. ఫలితంగా వివిధ విభాగాలు సమన్వయం లేకుండా బహుళ దిశల్లో పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.24,000 కోట్లతో 'ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య కృషి యోజన'(పిఎండిడికెవై), రూ.11,440 కోట్ల వ్యయంతో 'మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ పథకాలు లక్షలాది మంది రైతుల దుస్థితిని మారుస్తాయని పేర్కొన్నారు. ఈ రెండు పథకాలను ఇప్పటికే కేబినెట్ ఆమోదించింది. వీటిని రాబోయే రబీ (చలికాలం) నుండి 2030--2031వరకు అమలు చేయనున్నట్లు చెప్పారు. వ్యవసాయం, పశు సంవర్ధకం, మత్స్య సంపద, ఆహార ప్రక్రియ రంగాలకు చెందిన ప్రాజెక్టలను ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ కోట్లాది రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. స్వాతంత్ర్యానంతరం మీరు (రైతులు) భారతదేశాన్ని స్వావలంభన దేశంగా తయారుచేశారు. ఇప్పుడు భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా (వీక్షిత్ భారత్) మార్చడంలో రైతులది కీలక పాత్ర అన్నారు. 'ఒకవైపు మనం స్వయం సమృద్ధి ( ఆహారంలో) సాధిస్తూ మరోవైపు ప్రపంచ మార్కెట్ కోసం ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మిత్రులారా, మనం అంతర్జాతీయ మార్కెట్ తలుపులు తట్టాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రపంచ డిమాండ్ ఉన్నటువంటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని ఆయన రైతులను అభ్యర్థించారు. 'మనం మన దిగుమతులను తగ్గించుకోగలగాలి. అయితే అదే సమయంలో ఎగుమతులను పెంచడం పడిపోకుండా కూడా చూసుకోవాలి' అని మోదీ చెప్పారు. ఈ రెండు కొత్త పథకాలు ఈ జంట లక్ష్యాలను సాధించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు. రైతులు వరి, గోధుమ పంటలకే పరిమితం కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పుధాన్యాలపై దృష్టి సారించి వాటిని వైవిధ్యపరచాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే పప్పుధాన్యాల అతిపెద్ద ఉత్పత్తిదారు, వినియోగదారు అయినప్పటికీ భారతదేశం ఇప్పటికీ దిగుమతులపై ఆధారపడి ఉంటోంది. పప్పు ధాన్యాల మిషన్ కింద ఉత్పత్తిని పెంచడానికి, స్వయం సమృద్ధి సాధించడానికి 2030 నాటికి పప్పుధాన్యాల విస్తీర్ణం 35లక్షల హెక్టార్లకు పెంచాల్సిన అవసరం ఉందని మోదీ అన్నారు. 2030--31 నాటికి 25238లక్షల టన్నుల క్యూబిక్ మీటర్ల నుండి 350లక్షలటన్నులకు పెంచడం ఈ మిషన్ లక్ష్యం. తద్వారా పంటపై ఆధారపడటాన్ని తగ్గించడం దీని లక్ష్యం. ప్రభుత్వ ఆకాంక్ష జిల్లాల కార్యక్రమాన్ని అనుసరించి రూపొందించిన పిఎండిడికెవై, తక్కువ పనితీరు కనబరిచిన 100వ్యవసాయ జిల్లాలను లక్ష్యంగా చేసుకుంటుందని, వివిధ మంత్రిత్వ శాఖల నుండి 36 పథకాలను ఏకీకృతం చేస్తుందని మోదీ అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారని, ఈ కీలకమైన రంగం వృద్ధికి ప్రతిపక్ష పార్టీకి దృక్పథం లేదని మోదీ ఆరోపించారు. తన ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఎగుమతులు రెట్టింపు అయ్యాయని మోదీ చెప్పారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి 900 లక్షల టన్నులు పెరిగిందని, పండ్లు, కూరగాయల ఉత్పత్తి 640 లక్షల టన్నులు పెరిగిందని ప్రధానమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగామోదీ రైతులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మత్స్య, పశుసంవర్థక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, వ్యవసాయ శాఖ సహాయమంత్రి భగీరథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### ఒడిశాలో రూ.160 కోట్ల విలువైన రెండు ఫిషరీ ప్రాజెక్ట్‌లకు వర్చువల్ శంకుస్థాపనలు

దేశ రాజధాని ఢిల్లీలో శనివారం రూ.24,000 కోట్లతో ప్రధానమంత్రి ధన్ ధాన్యయోజన (పిఎండిడికెవై), రూ.11,440 కోట్లతో పప్పు ధాన్యాల మిషన్‌ను ప్రారంభించిన ప్రధానమ ంత్రి నరేంద్ర మోదీ ఒడిశా రాష్ట్రం సంబల్‌పూర్ జిల్లాలోని బసంత్‌పూర్‌లో రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్‌కు, భువనేశ్వర్‌లోని పండార వద్ద రూ.59.13 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఫిష్ మార్కెట్‌కు శంకుస్థాపనలు చేశారు. ముఖ్యమంత్రి చరణ్ మాఝీ, ఆయన డిప్యూటీ కె.వి.సింగ్ దేవ్, ఇతరులతో కలిసి ఇక్కడి ఒయుఎటి ప్రాంగణం నుండి వర్చువల్‌గా ఒక రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) కింద చేపడుతోన్నఈఫిష్‌మార్కెట్‌ప్రాజెక్ట్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది అని ముఖ్యమంత్రి చరణ్ మాఝీ అన్నారు. మొత్తం రూ.59.13 కోట్ల వ్యయంలో కేంద్ర ప్రభుత్వం రూ.30కోట్లు ఇస్తున్నదని, మిగతా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించనుందని సిఎం మాఝీ చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వ మత్స్య ,జంతువనరుల విభాగం మరియు భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తఆధ్వర్యంలోఈ ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా 143 మంది ట్రేడర్లకు ప్రత్యక్షంగా, 2,000మందికి పైగా ప్రజలకు పరోక్షంగా ప్రయోజనం కలుగనుందని చెప్పారు.

# నా భవితవ్యం నాకు తెలుసు

**సిఎం కుర్చీ కోసం తొందరపడడం లేదు : డికె**

**బెంగళూరు :** గత కొంతకాలంగా కర్నాటకలో సిఎం మార్పుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. పలు మార్లు సిద్ధరామయ్య స్థానంలో డికె శివకుమార్‌కు బిఎం బాధ్యతలు అప్పగిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన విషయం విదితమే. తాజాగా ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సిఎం డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఏం తొందరపడడం లేదని.. తన భవితవ్యం తనకు తెలుసునన్నారు. పలు మీడియా నివేదికలు వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని, రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. కర్నాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వం నవంబర్‌లో రెండున్నరేళ్ల పాలన పూర్తి చేసుకోబోతున్నది. తాజాగా రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు రాబోతున్నాయని మరోసారి ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో డికె శివకుమార్ స్పందించారు. 'కొందరు సిఎం కావాలనే కోరికను వ్యక్తం చేశారు. సమయం దగ్గర పడుతోందని చెప్పారు అంతే. దాన్ని వక్రీకరించి నేను సిఎం అయ్యే సమయం దగ్గరపడుతోందని చెప్పానని మీడియాలో చూపించకండి. నాకు తొందర లేదు' అని వ్యాఖ్యానించారు. ఓ కార్యక్రమంలో డికె శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ, తాను రాజకీయాలు చేసేందుకు ఇక్కడకు రాలేదన్నారు. మీడియా తప్పుడు, సంచలనాత్మక వార్తలను ప్రచారం చేస్తే భవిష్యత్‌లో మీకు మద్దతు ఇవ్వను.. ఎలాంటి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనని.. పిలవకుండా రాజకీయాలు ఎలా చేయాలో తనకు తెలుసునన్నారు. తాను సిఎం అయ్యే సమయం ఆసన్నమైందని చెప్పినట్లుగా మీడియాకు ఎవరు చెబుతున్నారని..? నేను అలా ఎప్పుడు చెప్పానని ప్రశ్నించారు. తనకు అలా చెప్పాల్సిన అవసరం లేదని.. తన గమ్యం ఏమిటో తనకు తెలుసునన్నారు. దేవుడు నాకు ఏ అవకాశం ఇచ్చాడో.. ఆ అవకాశం ఇప్పుడు ఇస్తాడో తనకు తెలుసునన్నారు. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని, బెంగళూరు ప్రజలకు మంచి పాలన అందించాలని తాను కోరుకుంటున్నానన్నారు. ఆ ఉద్దేశంతోనే తాను తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే.. తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తే మీడియాపై పరువు నష్టం కేసు వేస్తానని హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది చివరలో మరోసారి సిఎం మార్పు తథ్యమని కొంత కాలంగా వార్తలు ఊహాగానాలున్నాయి. అయితే, తానే ఐదేళ్లు సిఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. 2023 మే నెలలో కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో సిఎం పదవి కోసం సిద్ధరామయ్య, డికె శివకుమార్ మధ్య పోటీ నెలకొన్న విషయం తెలిసిందే. పార్టీ హైకమాండ్ మంతనాలతో డికె వెనక్కి తగ్గారు.

## బిహార్‌లో 100 సీట్లలో ఎఐఎంఐఎం పోటీ!

**పాట్నా :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుకు 'ఇండియా' కూటమి ఎటూ తేల్చిచెప్పకపోవడంతో అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలోని ఎఐఎంఎంఐ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో బిహార్‌లో 20 సీట్లలోపే పోటీ చేస్తూ వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు 100 సీట్లలో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ, కాంగ్రెస్--ఆర్‌జెడికూటములకుప్రత్యామ్నాయంగా తృతీయ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు తాము సిద్ధమవుతున్నట్లుఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ తెలిపారు. పొత్తుల కోసం లాలూ ప్రసాద్ యాదవ్(ఆర్‌జెడి అధ్యక్షుడు), తేజస్వి యాదవ్‌కు తాము లేఖ రాశామని, అయితే ఎలాంటి స్పందన రాలేదని అఖ్తరుల్ తెలిపారు. దీంతో తమ పార్టీ ఉనికికి మరింత విస్తరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, భావసారూప్యత కలిగిన పార్టీలతో తృతీయ ఫ్రంట్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.




## పసిడి మెరుపులు!



బంగారం ధరల పరుగులకు సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. రకరాల ఆచారాలు, సంప్రదాయాలు, మత విశ్వాసాలు బంగారానికి నిరంతర డిమాండ్‌ను కల్పిస్తునే ఉన్నాయి. తదనుగుణంగానే ధరలు పెరుగుతున్నాయి. 1965లో భారతదేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర కేవలం రూ.63గా ఉంది. కేవలం రూ.63కి అమ్ముడైన 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర నేడు రూ. 1,24,000. దీనిని బట్టి, గత ఆరు దశాబ్దాల కాలంలో బంగారం ధరలు ఏ విధంగా దూసుకెళ్లాయో ఊహించుకోవచ్చు. 1979లో మధ్యప్రాచ్యంలో ఘర్షణలు ఒక్కసారిగా పెరిగాయి. ఇరాన్ విప్లవం తర్వాత మధ్యప్రాచ్యంలో ఏర్పడిన అస్థిరత బంగారం ధరను పెంచింది. ఆ సమయంలో, భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.937కి అమ్ముడైంది. ఆ తరువాత 1987లో ప్రపంచ స్టాక్ మార్కెట్ భారీ క్షీణతను చవిచూసింది. బంగారం ధర గరిష్ట స్థాయికి చేరుకుని రూ.2570కి పెరిగింది. ఇక 2008లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మళ్లీ కుప్పకూలింది. దీంతో బంగారం ధర రూ.12,500 గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇక 2012లో యూరోపియన్ బాండ్ రుణ సమస్య ప్రారంభమైంది. ఆ సమయంలో భారతదేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 31,000 రూపాయల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇక 2019లో మధ్యప్రాచ్యంలో యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఆ సమయంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అస్థిరత, యుద్ధ ఉద్రిక్తతలు బంగారం ధరను 10 గ్రాములకు 35,220 రూపాయలకు పెంచాయి. 2020లో కరోనా మహమ్మారి సమయంలో అన్ని పరిశ్రమలు స్తంభించిపోయాయి. దీని కారణంగా, భారతదేశంలో బంగారం ధర రూ.48,651కి పెరిగింది. ప్రస్తుతం, బంగారం ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిలో ఉంది. కాగా, భూమి నుండి ఇప్పటి వరకు 1,87,200 టన్నుల బంగారాన్ని వెలికితీసినట్లు ప్రపంచ బంగారు మండలి చెబుతోంది. ప్రతి దేశం తమ బంగారు నిల్వలను పెంచుకోవడాన్ని తమ హోదాగా భావిస్తుంది. ప్రపంచ ఆర్థిక అస్థిరత కాలంలో బంగారం సురక్షితమైన ఆస్తి అనే మనస్తత్వమే సాధారణ కుటుంబాల నుండి పెద్ద దేశాల కేంద్ర బ్యాంకుల వరకు అందరూ బంగారాన్ని కొనుగోలు చేయడానికి కారణం.



## ఒకరి నిర్లక్ష్యం... మరొకరికి వరం..

ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని, విధుల పట్ల సరైన శ్రద్ధ వహించరని విమర్శలు సహ జం. ఈ సమస్య కేవలం మన దేశంలో మాత్రమేకాదు.. ఎంతో అభివృద్ధి చెందిన అమెరికాలోనూ ఉంది. ఇప్పటికీ కోర్టులో నలుగుతున్న కేసు వివరాల ప్రకారం, అమెరికాలోని ఒహియో రాష్ట్రం, ట్రెంటన్ అనే పట్టణానికి చెందిన జేసన్ ఫాంట్లెరోయ్ అనే వ్యక్తి ఓ ఇంటిని నిర్మించుకోవడానికి స్థలాన్ని బట్లర్ కౌంటీ షరీఫ్ కార్యాలయంలో, 2021లో జరిగిన వేలంలో 5000డాలర్లకు కొన్నాడు. ఎక్కడ పొరపాటు జరిగిందో తెలీదుగానీ, అతని పేరుమీద కేవలం స్థలమేకాకుండా, అక్కడి రోడ్డును, ఐదు ఇళ్లను కూడా చేర్చేశారు. దీనితో బ్లూమ్‌ఫీల్డ్ కోర్ట్ రోడ్డుకు కూడా అతనే యజమాని అయ్యాడు. దీనితో ఆ రోడ్డు నిర్వహణ బాధ్యత కూడా జేసన్‌పై పడింది. విషయాన్ని గ్రహించిన నగర పాలక సంస్థ దీన్ని తిరిగి తీసుకోవాలని భావించింది, ఇందుకోసం నిబంధనల ద్వారా ప్రభుత్వ అవసరాల కోసం భూమిని స్వాధీనం చేసుకొనే 'ఎమినెంట్ డొమైన్' చర్య తీసుకుంది. అయితే, నగర పాలక సంస్థ కేవలం ఖాళీ స్థలానికే విలువ కట్టింది. మొత్తం రోడ్డు విలువను పట్టించుకోలేదు. ఈ చర్యపై జేసన్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఆ రోడ్డు, దానికి పక్కనే ఉన్న ఇళ్లు కూడా తనకు చెందినవేనని రికార్డుల్లో ఉన్నందున, తనకు చట్టప్రకారం ఎక్కువ పరిహారం చెల్లించాలని భీష్మించుకున్నాడు. చివరికి ఈ కేసు కోర్టుకెక్కింది. తీర్పుకోసం ఇరు వర్గాలు ఎదురుచూస్తున్నారు. అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో హక్కుల చట్టాలు ఒకే రీతిలో లేకపోవడంలో జరిగే ఊహించని విచిత్ర సంఘటనలు ఎలా ఉంటాయన్నది ఈ ఘటన నిరూపిస్తున్నది.

## అదృష్టం మీ చేతుల్లోనే..



అదృష్టం అనేది నిజంగానే ఉంటుం దా? ఒకవేళ ఉంటే, దానిని నిర్ధారించేది ఎవరు? ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీకి చెందిన భౌతిక శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాల్లో, లక్ అనేది యాదృచ్ఛికం కాదు.. అది మనిషి చేతుల్లోనే ఉంటుంది. వివరాల్లోకి వెళితే, శాస్త్రవేత్తలు ఎలక్ట్రాన్లపై ఒక ప్రయోగం చేశారు. పరిశీలకుడు ఏ ఫలితాన్ని ఆశిస్తున్నాడనే ఆలోచనను అనుసరించి, కణాల ప్రవర్తనలో మార్పు కనిపించింది. దీంతో ఒక పాత సిద్ధాంతం నిర్ధారణ అయింది. ఆశించటం అనేది స్వయంగా ఫలితాన్ని మారుస్తుంది. శాస్త్రవేత్తల పరిభాషలో దీనిని 'అబ్జర్వర్ కోహెరెన్స్ ఎఫెక్ట్' అని అంటారు. ఏదైనా అదృష్టం వరిస్తుందని గాఢంగా నమ్మినప్పుడు, మీ మెదడు వాస్తవాన్ని ఫిల్టర్ చేసి, ఇతరులు గమనించని అవకాశాలను మీ ముందు తెస్తుందని జ్యూరిక్‌లో జరిగిన పరిశోధన చెబుతోంది. తమ అదృష్టంపై విశ్వాసం ఉన్న వారు, ఇతరులతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువగా లాభపడతారని రుజువైంది. డబ్బు లేదా ఉద్యోగం లేదా వ్యాపార ఒప్పందాలు వంటి అనేక విజయాలు వారిని వరించినట్టు ఈ పరిశోధన పేర్కొంటున్నది. అంటే అదృష్టం మరెక్కడో లేదు.. అది మన చేతుల్లోనే ఉంది. అదృష్టం కోసం రకరకాల మూఢ నమ్మకాలను పెంచుకుంటున్న వారికి ఈ పరిశోధన ఓ పాఠం.

— బిఎస్ఎస్ మైత్రేయి

# అఫ్గానిస్థాన్‌తో పూర్తిస్థాయి దౌత్యం

కొద్ది సంవత్సరాల క్రితం ఊహించనిది ఇప్పుడు జరిగింది. అఫ్ఘానిస్థాన్ తాలిబన్ ప్రభుత్వ విదేశాంగమంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ 8 రోజులపాటు భారత్‌లో పర్యటనకై అక్టోబర్ 9న న్యూఢిల్లీ చేరుకున్నారు. ఇది భారత విదేశాంగ విధానంలో గుణాత్మక మలుపు. కాబూల్‌లో పూర్తిస్థాయి రాయబార కార్యాలయం(ఎంబసీ) ఏర్పాటును భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ ముత్తాఖీతో చర్చల సందర్భంగా ప్రకటించారు. భారత్–తాలిబన్ సంబంధాల్లో ఇది మరొక మలుపు. భారత్‌కు కాబూల్‌లో దీర్ఘకాలంగా పూర్తిస్థాయి దౌత్యకార్యాలయం ఉంది. అమెరికా టెర్రరిజాన్ని ప్రపంచ సమస్యగా మార్చి, ఆ టెర్రరిజం మూలకేంద్రం అఫ్ఘానిస్థాన్‌లో ఉందని ప్రకటించి 2001లో సైనికంగా దురాక్రమణకు పాల్పడి తాలిబన్ 'టెర్రరిస్టు ప్రభుత్వాన్ని' కూలదోసింది. తొత్తు ప్రభుత్వాలను ముందుపెట్టి 20సంవత్సరాలపాటు సైనిక పాలన సాగించింది. చివరకు 2021లో చెప్పాపెట్టకుండా సైన్యాలు ఉపసంహరించుకుంది. అమెరికా మిత్రరాజ్యాల సైన్యాలు అంతకుముందే సొంతింటికి చేరుకున్నాయి. అమెరికన్‌ల నిష్క్రమణతో తాలిబన్‌లు అధికారం హస్తగతం చేసుకున్నారు. తాలిబాన్‌లు మతఛాందసులు, టెర్రరిస్టులు; తాలిబానిజం అంటే షరియత్ పాలన. ఆ ప్రకారమే వారు బాలికలను విద్యకు దూరం చేశారు. ఉన్నత విద్యాలయాల్లో ప్రవేశం నిషేధించారు. ఒక్కమాటలో చెప్పాలంటే స్త్రీ స్వేచ్ఛలను అణచివేశారు. 1999 లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసి 814 ను కాందహార్‌కు హైజాక్‌చేసి భారత జైలునుండి టెర్రరిస్టులను విడుదల చేయించుకున్నది తాలిబన్‌లేనని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. తాలిబన్‌లకు పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి పూర్తి అండదండలున్నాయి. 2021 ఆగస్టులో తాలిబన్‌లు కాబూల్‌కు తిరిగివచ్చాక భారత్ ఆచితూచి వారితో సంబంధాలు నెరపుతున్నది. ''భారత్, తాలిబన్ మధ్య చిత్తశుద్ధితో కూడిన అవగాహన అసాధ్యం. ఆ ఉద్యమంపై పాకిస్థాన్ ప్రభావం తాలిబన్‌తో భారత్ అర్థవంతమైన సంభాషణలకు మహా అవరోధం సృష్టిస్తున్నది'' అని పాకిస్థాన్‌లో భారత రాయబారిగా పనిచేసిన విజయ్ కె.నంబియార్ అభిప్రాయపడ్డారు. అమెరికా సైన్యాలు ఉపసంహరించుకోగానే భారత ప్రభుత్వం కాబూల్ నుంచి తమ రాయబారిని వెనక్కు రప్పించి ఎంబసీని మూసివేసింది. టెక్నికల్ మిషన్ మాత్రమే కొనసాగించింది. భారత్‌లోని తమ ఎంబసీని భారత ప్రభుత్వం నుంచి సహకారం లేదన్న కారణంతో తాలిబన్ ప్రభుత్వం 2023 చివర్లో మూసివేసింది. అయినా దౌత్యాధికారుల మధ్య అడపాదడపా విదేశీగడ్డపై సంభాషణలు కొనసాగాయి. భారత్ 2021 సెప్టెంబర్‌లో అఫ్ఘానిస్థాన్ అంతటా అధికారం కలిగి ఉన్న సంస్థ గా తాలిబన్‌ను అధికారికంగా గుర్తించింది. తాలిబన్ ప్రభుత్వం, ఆఫ్ఘాన్ ప్రజలను వేరుచేసి చూస్తూ అన్ని ఆపత్కాలాల్లో మానవతా సహాయం అందజేస్తున్నది.

ప్రజాపక్షం 12-10-2025, ఆదివారం

అయితే ఇంత స్వల్పకాలంలోనే భారత్–తాలిబన్ ప్రభుత్వం మధ్య పూర్తిస్థాయి దౌత్యసంబంధాల పునరుద్ధరణ, ఇతర పలు ఒప్పందాలకు దారితీసిన పరిస్థితులేమిటి? నాటకీయంగా మారిపోయిన ప్రాంతీయ భౌగోళిక దృశ్యం ప్రధాన కారణం. తాలిబన్‌కు ప్రాథమిక మద్దతుదారుగా ఉండిన పాకిస్థాన్ ఇప్పుడు ప్రత్యర్థిగా మారింది. జై శంకర్ అన్నట్లు భారత్‌తోపాటు అఫ్ఘానిస్థాన్ కూడా పాకిస్థాన్ నుండి సీమాంతర టెర్రరిజానికి గురవుతున్నది. ముత్తాఖీ ఢిల్లీలో చర్చలు జరుపుతుండగానే కాబూల్‌లోపల రెండు బాంబు పేలుళ్లు జరిగాయి. అంతకుముందు పహల్గాంలో టెర్రరిస్టుల రాక్షసత్వాన్ని తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. సొంత సమస్యల్లో సతమతమవుతున్న ఇరాన్ ప్రభావం అఫ్ఘానిస్థాన్‌పై తగ్గింది. రష్యా ఉక్రేన్‌తో యుద్ధంలో తలమునకలుగా ఉంది.

అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అఫ్ఘానిస్థాన్‌పట్ల ఇప్పుడు భిన్నమైన వైఖరితో ఉన్నాడు. కాగా చైనా పూర్తిస్థాయి దౌత్యసంబంధాలేర్పరుచుకుని అఫ్ఘానిస్థాన్ భవిష్యత్‌లో ప్రధాన సహాయకారి కావాలని చూస్తోంది. భారత ప్రభుత్వం అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వ అంతర్గత విధానాలతో విభేదిస్తూ వెనకడుగువేస్తే, ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులు నిష్ఫలమవుతాయి, భద్రతా ప్రయోజనాలు కూడా ఇబ్బందుల్లో పడతాయి.

వాణిజ్యం పెంపుదలకు, మానవతా సహాయం అందించేందుకు ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవును వినియోగించుకోవాలని భారత్, అఫ్ఘాన్‌లు అంగీకరించటానికీ ప్రాధాన్యత ఉంది. ప్రపంచ పరిస్థితులు, ప్రాంతీయ సంబంధాల సందర్భంలో ఇరుదేశాల సంబంధాలు, సహకారానికి ప్రాధాన్యత ఉంది. తాలిబన్ ఒంటరితనం నుంచి బయటపడినపుడు దాని ప్రాపంచిక దృష్టిలోనూ మార్పు రావచ్చు. దాన్ని బయటనుంచి ఎవ్వరూ మార్చలేరు.

## పాఠ్యాంశాలు మార్చుకున్నంత మాత్రాన...

# సైన్స్, చరిత్ర మారవు!



డాక్టర్ దేవరాజు మహారాజు

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పాఠశాల పాఠ్య గ్రంథాల నుంచి సైన్సు, చరిత్రకు సంబంధించి పలు అంశాలను తొలగించింది. నిజానికి అవి చాలాచాలా ముఖ్యమైన అంశాలు. జీవ పరిణామాన్ని విజ్ఞాన శాస్త్ర సిలబస్‌లో లేకుండా చేయడం — తాము నమ్మే సృష్టి సిద్ధాంతాన్ని రాబోయే తరాలు నమ్ముతూ ఉండాలనుకోవడం నేటి ఆరెస్సెస్ బిజెపి ప్రభుత్వ విధానం. అలాగే చరిత్ర పాఠ్య పుస్తకాల నుండి మొత్తానికి మొత్తంగా మొఘలుల పాలనా కాలాన్ని తొలగించడం— వారి విద్వేష పాలసీ విధానానికి అనుగుణంగా చేసిందే! టిప్పు సుల్తాన్ దేశభక్తిని మరుగుపరచడం కూడా అలాంటిదే! ముస్లింలు, మైనార్టీలు, దళితులంటే వారికున్న ద్వేష భావాన్ని ప్రత్యక్షంగా చూపించడమే! పాఠ్య గ్రంథాల సిలబస్‌లు మార్చుకున్నంత మాత్రాన అసలు చరిత్ర మారదు కదా? చారిత్రక ఆనవాళ్లు తుడిచి పెట్టుకుపోవు కదా? ఆర్కియాలజీ విభాగం వారి రిపోర్టులూ, ప్రపంచ వ్యాప్తంగా వందలమంది చరిత్రకారులు రాసిన చరిత్ర గ్రంథాలు మాట్లాడుతూనే ఉంటాయి కదా? ఆయా విషయాల మీద వాస్తవికతకు అద్దం పడుతూ వెలువడిన సినిమాలు, నాటకాలు, ఇతర సృజనాత్మక రచనలు నేటి ప్రభుత్వపు అబద్ధపు ప్రచారాల్ని బట్టబయలు చేస్తూనే ఉంటాయి కదా?

మొఘలుల చరిత్ర ఏదో కొద్ది కాలంది కాదు.. ఈ నేలమీద పరిపాలన సాగిస్తూ, సుమారు నాలుగు శతాబ్దాల పాటు ఇక్కడే పాతుకుపోయింది. అంతేకాదు, ఈ దేశంలో అంతర్భాగమైపోయింది. మొఘలుల తర్వాత వచ్చిన బ్రిటీషు వారు ఈ దేశాన్ని దోచుకుపోయారు. దోచుకున్నది తీసుకుపోయి బ్రిటన్‌లో పెట్టుకున్నారు. ఉదాహరణకు మన ప్రాంతం నుండి తీసుకుపోయిన కోహినూరు వజ్రం. బ్రిటీష్ రాణి కిరీటంలో ధగ ధగా మెరిసింది కదా? మరి మొఘలులు దోచుకున్న దేమిటీ? దోచుకుంటే అది వారెక్కడికి తీసుకుపోయారూ? అని భావి తరాల పౌరులు ప్రశ్నలు సంధించరా? మొట్టమొదట దేశంలోకి ప్రవేశించిన బాబర్ తప్ప, మిగిలిన మొఘల్ చక్రవర్తులందరూ ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి ఇక్కడే కన్నుమూశారు కదా? ఈ దేశపు మట్టిలో మట్టయిపోయారు. భారతీయ జన జీవితంలో ఐక్యమైపోయారు.

సాధారణ శకానికి పూర్వం ఎప్పుడో అశోకచక్రవర్తి పరిపాలించిన సువిశాలమైన భూభాగాన్ని మళ్లీ మొఘలులు ఆక్రమించి సుస్థిర పరిచారు. ఇతర చొరబాటుదారులు దేశంలో చొరబడకుండా అడ్డుకుంటూ శత్రు దుర్భేద్యంగా నిలబడ్డారు. శతాబ్దాలు గడిచిపోతున్నా ప్రపంచ పర్యాటకులు మొఘలుల కట్టడాలను చూడడానికి విపరీతంగా వస్తున్నారు కదా? తాజ్‌మహల్, లాల్‌ఖిలా, హుమాయూన్ సమాధి, ఆగ్రా కోట, బులంద్ దర్వాజ వంటివన్నీ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ స్థలాలుగా గుర్తింపు పొందాయి కదా? కాదంటారా? రోజూ వేలమంది సందర్శకులకు ఆ కట్టడాల నేపథ్యం తెలియనీయకుండా జాగ్రత్త పడతారా? అక్బరు, షాజహాన్‌ల పేర్లు బయటకు రానీయకుండా బిజెపి పాలనలో మోడి చక్రవర్తి అవి కట్టించాడని చెప్పుకుంటారా? చెప్పుకున్నా చెప్పుకుంటారు. ఆశ్చర్యపడాల్సింది ఏమీ లేదు. వారి అబద్ధపు ప్రచారాలు, ఆర్భాటాలు ఎంత దిగజారుడు స్థాయిలో ఉంటున్నాయో రోజూ చూస్తూనే ఉన్నాం కదా? ఇక, తామే ఎల్లకాలమూ అధికారంలో ఉంటామన్న భ్రమలో నేటి ప్రభుత్వ పెద్దలు ఉన్నట్టుంది. కాల ప్రవాహంలో మార్పు సహజం అని గ్రహించలేకపోతున్నారు. గతంలో హిట్లర్ కూడా ఇలాగే మార్పులు చేయించాడు. మరి ఎల్లకాలమూ అధికారంలో ఉండలేకపోయారు కదా!

ఇక సైన్సు పాఠ్య గ్రంథాల నుండి జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం గురించి చూద్దాం. మనిషిగా పుట్టిన ప్రతివాడూ తప్పక తెలుసుకోవాల్సిన అంశం — జీవ పరిణామం. ఇది ఏ ఒక్క దేశానికో సంబంధించిన విషయం కాదు. కేవలం జీవశాస్త్రం అభ్యసించే విద్యార్థులు చదువుకునేది కూడా కాదు. ప్రపంచ పౌరులందరూ అధ్యయనం చేయాల్సిన విషయం. అర్థం చేసుకోవాల్సిన విషయం. చదువు లేని వారు సైతం చదువుకున్న వారిని అడిగి, సారాంశం — తెలుసుకోవాల్సిన విషయం. కొన్ని లక్షల ఏళ్ల పాటు కొనసాగిన మానవుడి తొలి దశలు ఏవో, అవి ఎంతెంతగా సంఘర్షిస్తూ వచ్చాయో— వాతావరణ పరిస్థితులను ఎలా ఎదుర్కొంటూ వచ్చాయో — ఎప్పటికప్పుడు కొత్త విషయాలు అవగతం చేసుకుంటూ, ఎదుగుతూ, పరిణామం చెందుతూ ఇప్పటి ఈ స్థితికి ఎలా చేరుకున్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉంది! ఏకకణ జీవుల నుండి, బహుకణ జీవుల నుండి, వెన్నెముక లేని జంతువుల్లో జరిగిన జీవ పరిణామం — తొలి దశ అయితే.. అందులో నుండి వెన్నెముక గల జీవులు—చేపలు, ఉభయచరాలు— సరీసృపాలు పక్షులు— ఆ తర్వాత హొమినిడికి చెందిన వానరాలు, అందులో నుండి తొలి మానవ దశలు రావడం మలిదశ.

ఒకానొక కాలంలో ఎన్నో తొలి మానవదశలు కలిసి, ఏక కాలంలో ఈ నేల మీద సంచరించాయి. ఆహారం కోసం పోటీపడి కొట్లాడుకున్నాయి. అలా ఆ ఘర్షణల్లో తెలివైన జాతి — హోమో సేపియన్ గెలుస్తూ, తన జాతిని కొనసాగించుకుంటూ వచ్చింది. మిగిలిన జాతులన్నీ క్రమంగా అంతరించిపోయాయి. హోమో— అనేది మానవ జాతికి సంబంధించిన జీనస్. సేపియన్—అనేది స్పీసీస్, 'సేపియన్' అంటే వివేకం గలది అని అర్థం. సేపియన్‌గా ఈ భూమి మీద బతకుతున్నందుకు ప్రతీ ఒక్కరూ తమ వివేచనను ఉపయోగిస్తూ ఉండాలి! అందువల్ల ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడ ఏమూలలో ఉన్న మానవుడైనా, అతను హోమో సేపియనే అంటే, మనుషులంతా ఒక్కటే అని కదా అర్థం. ఆ రకంగా ప్రతి మనిషీ విశ్వమానవుడే! అనాగరికతను వదిలేస్తూ మనిషి నాగరికుడిగా ఎలా తయారయ్యాడో, మనిషి కేంద్రంగా అతను ఆధునిక, అత్యాధునిక యుగాలను ఎలా నిర్మించుకుంటూ వచ్చాడో తెలుసుకోవాలంటే తప్పదు ప్రతి ఒక్కరూ జీవపరిణామ శాస్త్రం చదువుకోవాల్సిందే!

దైవ విశ్వాసంలో నిండా మునిగి, ఆత్మ, పరమాత్మ, పునర్జన్మ లాంటి అంధ విశ్వాసాల్లోనే జీవన సత్యం ఉందనుకునే వారికి జీవపరిణామం అక్కరలేదు. అబద్ధాలు పూర్తిగా నమ్ముతూ, నిజాలకు రుజువులడిగే అతి తెలివిగాళ్ళకు నిజమే జీవ పరిణామ శాస్త్రం అక్కర లేదు. ఆత్మ విశ్వాసాన్ని తొక్కిపెట్టి, దైవవిశ్వాసానికి భజనలు చేసే వారికి అవును— జీవపరిణామం అక్కర లేదు.

జీవపరిణామ శాస్త్రం హేతువాదానికి మూలం!
మానవ వాదానికి మూలం! స్వేచ్ఛాలోచనకు మూలం!
విశ్వదృష్టికి మూలం!
జీవ పరిణామమంటే చీకటిలోంచి వెలుగులోకి చేసిన ప్రయాణం!
అజ్ఞానంలోంచి జ్ఞానంలోకి చేసిన ప్రయాణం!
మనిషి, మనిషి విలువను తెలుసుకోవడానికే,
మానవ జీవన పరిణామం గురించి తెలుసుకోవాలి!

మరి వీటిలో ఏ ఒక్కటీ గుర్తించలేని వారు, భరించలేని వారు ప్రస్తుతం అధికారంలో ఉన్నారు కాబట్టి, వారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. రాబోయే తరాల్ని నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారు.

ఏ ప్రభుత్వమైనా ముఖ్యంగా చేయాల్సినవి రెండు పనులు.

1. విద్య 2 వైద్యం—దేశ ప్రజలకు బాధ్యతతో అందించాలి! వైద్యం సమకాలీన సమాజంలో బతికి ఉన్న పౌరులకు మాత్రమే పనికొస్తుంది. కానీ విద్య—రాగల భవిష్యత్ తరాలకు కూడా అందుతూ ఉండేది. సరైన విద్య అందించకుండా ఒక తరాన్ని తయారు చేస్తే, దాని ప్రభావం రాబోయే ఎన్నో తరాల మీద పడుతుంది. ఆలోచించి చూడండి వైద్యం కన్నా విద్య ఎంత ముఖ్యమైందో.

వైద్యం—చాలా అవసరమే. దేశ పౌరులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తరాలు ఆరోగ్యంగా పుడతాయి. నిజమే! కానీ, అధిక సంఖ్యలో అజ్ఞానులు పుట్టినందువల్ల దేశానికి ఏం లాభం? సమాజగతిని మార్చే జ్ఞానులు కొంత మందైనా తయారు కావాలి కదా? అందుకే ప్రభుత్వాలు హేతుబద్ధమైన విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. మనకు నిత్య జీవితంలో అందుబాటులోకి వస్తున్న అనేకానేక వైజ్ఞానిక పరికరాలు ఏకొద్ది మంది శాస్త్రజ్ఞులు కనుక్కున్నవి. మరి కొద్దిమంది సాంకేతిక నిపుణులు తయారు చేస్తున్నవీను! అత్యధిక ప్రపంచజానాభా వాటిని సుఖంగా, సులభంగా వాడుకుంటోంది కదా?

సమాజగతిని మార్చగల శక్తి సామర్థ్యాలు ఎప్పుడైనా ఏ కొద్ది మందికో కల్పించాలి. అంతే గాని, మెదళ్ళు కత్తిరించి, రెక్కలు కత్తిరించి, మాటను కత్తిరించి, ఆలోచనను కత్తిరించి ప్రభుత్వం వివేకవంతుల్ని తయారు చేయలేదు! పాఠ్య పుస్తకాల్లోంచి అవసరమైన విషయాలు తొలగించడమంటే, నిజాల్ని తొక్కిపెట్టడమే. సమాజాన్ని నిస్సత్తుగా మార్చడమే, యువత జ్ఞాన సంపన్నులై ఎక్కడ ప్రశ్నలు సంధిస్తారోనని ఒకరకంగా ప్రస్తుత ప్రభుత్వం భయపడుతున్నట్టుగా ఉంది. నిజాల్ని దాచిపెట్టి తమ హిందుత్వ ఎజెండాను తెచ్చి, సృష్టి సిద్ధాంతాన్ని బాల బాలికల మెదళ్ళలో కుక్కి, రాజ్యాంగాన్ని పక్కకు తోసి, మనుస్మృతిని వాడుకలోకి తేవాలన్నది ఆరెస్సెస్, బిజెపిల ఉద్దేశం. ఆ దిశలో వాళ్ళు మొదటి నుండి పనిచేస్తున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు కాళ్ళ బేరానికి రావడం వాళ్ళకు మొదటి నుండి అలవాటు. బ్రిటీష్ వారికి క్షమాపణలు చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో ఆనాటి యువతీయువకులు పాల్గొనకుండా అడ్డుకున్నది వీరే. నెహ్రూ ప్రభుత్వంలో హోం మంత్రి సర్దార్ పటేల్ ఆరెస్సెస్‌ను నిషేధిస్తే క్షమాపణలు చెప్పి బయటపడింది వీరే. తమ కార్యకర్తల్ని విడిపించుకోవడానికి ఇందిరా గాంధీ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పి నాటి ఎమర్జెన్సీని బలపరిచింది వీరే. ఇప్పుడు మళ్ళీ వారే అప్పటి ఎమర్జెన్సీని విమర్శిస్తున్నారు— నిజాయితీ లేదు. నిబద్ధత లేదు. నిజాలు మాట్లాడరు. అక్రమ మార్గాల్లో ఎన్నికై వస్తారు. బలం లేకపోయినా, రెండు ఊతకర్రల్ని చంకనేసుకుని కుంటుతారు. పని శూన్యం ! ప్రచారం అమోఘం!!!

మొఘలులు ముస్లింలు గనక, ఈ దేశంలోని హిందువులంతా వారిని ద్వేషించాలని అధికారంలో ఉన్న అతిపెద్ద రాజకీయ పార్టీ భావిస్తోంది. మహిళల్ని నగ్నంగా వీధుల్లో తిప్పినా బాధపడదు. ఇ.డి , సిబిఐ, కోర్టులు —వంటి వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేసి వాటితో ఊడిగం చేయించుకుంటున్న విధంగానే, ఇప్పుడు ఎస్‌సిఇఆర్‌టిని కూడా మార్చుకుంటోందని ఈ దేశ పౌరులు అర్థ చేసుకుంటున్నారు. కార్యాచరణకు సిద్ధపడుతున్నారు.

*(కవిరాజు త్రిపురనేని జాతీయపురస్కార తొలిగ్రహీత, బయాలజీ ప్రొఫెసర్.)*

# జిఎస్‌టి కోత ఎవరికి ఎక్కువ లాభం?

ధూర్జటి ముఖర్జీ

ఇటీవల అమలులోకి వచ్చిన జిఎస్‌టి పన్నురేట్ల సవరింపులు నిజానికి ప్రాముఖ్యతగలవి. దీనివల్ల వినిమయ డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ ఉదయించే ప్రశ్న – ప్రజల్లో ఏ విభాగాలు నిజంగా లబ్ధిపొందుతాయి, తక్కువ ఆదాయ విభాగాలు, ఆర్థికంగా బలహీన గ్రూపులకు ఈ లబ్ధి అందుతుందా? అందరికీ లబ్ధి చేకూరకపోతే, వినిమయ డిమాండ్ బహుముఖంగా ఎలా పెరుగుతుంది? ఎగువ, మధ్య స్థాయి ఆదాయ మధ్యతరగతులు చాలా పెద్ద సంఖ్యలో ఉన్న దేశంలో జిఎస్‌టి తగ్గింపులో ప్రధానభాగం వినిమయ వస్తువులపై ఉన్నందున జీవన వ్యయాల్లో వ్యత్యాసం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గృహ బడ్జెట్లపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో వినిమయవ్యయం తగ్గుదలకు ప్రాముఖ్యత ఉంటుంది.

జిడిపిలో వినిమయం వాటా సుమారు 60 శాతం. అందువల్ల ప్రభుత్వం వినిమయం పెంపు చేయాలనుకుంటోంది. గత రెండు సంవత్సరాల్లో జిడిపిలో ప్రైవేటు వినిమయం వాటా 2021–23 నాటి పెరుగుదలనుంచి (ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకుంటే) దిగజారింది. కరోనా మహమ్మారికి ముందున్న స్థాయి కన్నా మెరుగ్గా ఏమీ లేదు. వినిమయ రుణాల చెల్లింపులో వైఫల్యం, కుటుంబాల ఆర్థిక అవసరాలు, అప్పులు పెరుగుదల వినిమయ వ్యయం తగ్గుదలకు దారితీసింది. అయితే ఇప్పుడు ధరలు ఏ మేరకు తగ్గుతాయన్నది జిఎస్‌టి తగ్గింపు వినియోగదారుకు వాస్తవంగా చేరటంపై ఆధారపడి ఉంటుంది. కొంతభాగాన్ని తమ వ్యాపార లాభం పెంపుదలకు వ్యాపారులు అట్టిపెట్టుకుంటారు. కాబట్టి వినియోగదారుకు అందేది కొద్ది భాగమే. అయితే ప్రభుత్వం శ్రద్ధగా దృష్టి కేంద్రీకరిస్తున్నందున ధరల్లో తగ్గుదల గమనించదగిందిగా ఉండవచ్చు.

గిరాకీ పెంచటానికి ధరలు తగ్గించటమన్నది అల్పాదాయ వినియోగదారులకు వనగూరే ప్రయోజనం కన్నా పరిశ్రమ ప్రయోజనం రీత్యానే ఎక్కువ అవసరం. అది కొత్తగా పెట్టుబడులకు, ఉపాధి కల్పనకు, ప్రపంచ మార్కెట్‌లో చైనాతో పోటీ పడటానికీ దారితీయవచ్చు. కార్ల తయారీదారులు బిఎస్ 6 ధరల పెంపుదల నుంచి 2019 ధరల స్థాయికి ఇప్పటికే ధరలు తగ్గించారు. అయితే కార్ల కొనుగోలు ఎగువ మధ్యతరగతి విభాగాల ప్రజలకే పరిమితం.




జిఎస్‌టి తగ్గింపు, నవరాత్రి ఉత్సవాల సీజన్ ప్రారంభం దృష్ట్యా 2025 సెప్టెంబర్ మాసంలో ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో విక్రయాలు గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వాధికారులు చెప్పారు. ఉన్నతస్థాయి ఆదాయవర్గాలు తమ కు లేదా తమ కుటుంబానికి మరో కారు కొనుక్కోవటం కూడా కార్ల విక్రయాల వృద్ధికి దారితీసి ఉండవచ్చు. మహానగరాల్లో కార్ల పార్కింగ్ ఇప్పటికే సమస్యగా ఉంది. ఇప్పుడు అది మరింత పెరగవచ్చు. జిఎస్‌టి తగ్గింపు సొంతకార్లు లేనివారి కీ, కారుకొనకముందే దాని పార్కింగ్ స్థలం చూసినవారికీ పరిమితం చేస్తే బాగుండు. కాని అట్టి నియంత్రణ అసాధ్యం. కార్బన్ ఉద్గారాల్లో నెట్ జీరో సాధించేందుకు ఒక వైపు ప్రయత్నిస్తూ, రెండోవైపున కార్ల ఉత్పత్తి పెంపుదలను అనుమతించటం అందుకు సహాయకారి అవుతుందా?

అలాగే ప్రతి పరిశ్రమ ఉన్నత స్థాయిది కాదు. అందువల్ల ప్రతి ఒక్క వస్తువు ధర తగ్గింపుపై నిఘా పెట్టటం సాధ్యం కాదు. అయితే ఆరోగ్య బీమాపై జిఎస్‌టి పూర్తిగా ఎత్తివేసినందున, ఆ రంగంపై ప్రత్యేకించి దృష్టి పెట్టాలి. దిగువ మధ్యతరగతులలోకి కూడా ఆరోగ్య బీమాను తీసుకెళ్లే నిమిత్తం జిఎస్‌టి పూర్తిగా ఎత్తివేయటం జరిగింది.

ఆదాయం పన్ను గరిష్ట పరిమితి పెంపుదల, జిఎస్‌టి రేట్ల పునర్వ్యవస్థీకరణ ప్రధాన ఉద్దేశం వినిమయంపై వ్యయాన్ని గణనీయంగా పెంచటం, మధ్యతరగతులు, సంపన్న తరగతులు ప్రధాన వినియోగదారులని, వారు చేసే వ్యయం పెరుగుదల వృద్ధిని ప్రోత్సహిస్తుందని వాదించవచ్చు. అయితే దిగువ తరగతులకు లబ్ధి చేరకపోవటం ఖండించదగింది. అంతేగాక, చిన్న వ్యాపారులు జిఎస్‌టి తగ్గింపును మొత్తంగా వినియోగదారులకు అందించకపోతే ఆహార పదార్థాల ధరలు తగ్గవు. భారతదేశం తన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు రెండింటికీ ఒకే వ్యూహం అనుసరించాలి. భారతదేశం ఎల్లప్పుడు ఆర్థిక వ్యవస్థలో వృద్ధికి దేశీయ వినిమయం పైనే ఆధారపడుతున్నది. కాగా ఏసియాన్ నుంచి దక్షిణ కొరియా వర కు, ఆసియాలోని అద్భుత ఆర్థిక వ్యవస్థలన్నీ, చైనా కూడా తమ వృద్ధికి ఎగుమతులు ప్రోత్సహిస్తున్నాయి. భారతదేశం దిగుమతులకు ప్రత్యామ్నాయాలు ఉత్పత్తి చేయటంపై కేంద్రీకరించీ, లైసెన్స్, ఇన్‌స్పెక్టర్ రాజ్ ఆదేశాలపై, వ్యాపారాలపై అదనపు భారాలు మోపీ మాన్యుఫాక్చరింగ్ బస్ మిస్ అయింది.

భారతదేశంలో కుటుంబ ఆదాయంలో 65 శాతం 10శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని జర్మన్ బీమా కంపెనీ అల్లియాంజ్ కుటుంబ ఆస్తులపై ఇటీవల తయారు చేసిన నివేదికలో సంపద కేంద్రీకరణను ప్రస్తావించింది. 2004లో ఈ సంపద కేంద్రీకరణ 58శాతంగా ఉంది. అంతరం పెరుగుతున్నప్పటికీ, మొత్తం మీద సంపద ఉత్పత్తి వేగం పుంజుకుంది. తలసరి నికర ద్రవ్య ఆస్తులు 20సంవత్సరాలు క్రితం కన్నా 13రెట్లు పెరిగాయి. అదే కాలంలో చైనా వృద్ధి 12రెట్లు. అందువల్ల వినిమయవ్యయం గణనీయంగా పెరుగుతుందని భావించవచ్చు. కాని అది మధ్య, ఎగువ ఆదా య విభాగాల చేతిలో కేంద్రీకృతమై ఉంటుంది. అప్పు డు ప్రశ్న ఉదయిస్తుంది. సమాజంలోని కింది తరగతులు ఏమి కావాలి? పండుగల సీజన్ ప్రారంభం కావటంతో కూరగాయలు, మాంసం ఉత్పత్తి ధరలు పెరుగుతున్నాయి. దీనివల్ల బాధపడేది అట్టడుగు తరగతులే. పండగల రోజుల్లో మంచి ఆహారం కూడా సామాన్యులకు అందని ద్రాక్షే అవుతున్నది.

కొత్త జిఎస్‌టి రేట్ల వల్ల ప్రభుత్వానికి కొంత ఆదాయ నష్టం జరుగుతుంది. అయితే జిఎస్‌టి ఎగవేతను సమర్థవంతంగా అరికట్టడం ద్వారా ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చు. గత ఐదేళ్లలో రూ.2.23 లక్షల కోట్లు ఎగవేతను కనుగొన్నారు.

మొత్తం సమస్య వినిమయ గిరాకీని ప్రోత్సహించటం చుట్టూ తిరుగుతుందా లేక ఎక్కువ ఉత్పత్తి చేసి ఎక్కువ విక్రయం జరిపేటట్లు పరిశ్రమకు సహాయపడటం చుట్టూ తిరుగుతుందా? దేశంలో వాస్తవ లబ్ధిదారులెవరు, ఎవరి కోసం పన్నులు తగ్గించబడుతున్నాయి? పన్నులు తగ్గించవలసిన వస్తువులను గుర్తించేటప్పుడు ఈ ప్రశ్నలను సీరియస్‌గా పరిశీలించాలి. సంక్షేమ కార్యక్రమాలకు దేశానికి అధిక వనరులు అవసరం. ఆరోగ్యం, అత్యంత ఆదరణ పొందిన మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజినరేగా) కార్యక్రమాలకు బడ్జెటరీ కేటాయింపులు ద్రవ్యోల్బణం జతచేసిన మేరకు పెరగకపోవటం మరిచిపోరాదు. మొత్తం మీద అరకొర పరిష్కారం సమాధానం కాజాలదు.

## పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు



**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శనివారం రోజున వేములవాడ పోలీసు సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి కంటి అద్దములు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ సిఐ బి.వీర ప్రసాద్, ఎస్ఐలు, మరియు పోలీసు సిబ్బంది సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఏ. నిఖిల్, వై. రాజ్ కుమార్, ఏ. నాగరాజు, బి.భార్గవి పాల్గొనడం జరిగింది.

## ‘రోడ్లు’ వార్తకు స్పందన

ప్రజాపక్షం ఎఫెక్ట్



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు గుంతల మయమై వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనే వార్త కథనాన్ని ప్రజాపక్షం దినపత్రికలో శనివారం ప్రచురితం అయ్యింది. దీంతో అధికారులు స్పందించి జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం శివారులోని మిచ్చమ్మ ట్రస్టు సమీపంలో రోడ్డుపై గోతిని క్రషర్ డస్ట్ తో పూడ్చి వేయించి వాహనదారుల ఇబ్బందులు తొలగించారు.

## రైతు ఆదాయ పెంపుపై కిసాన్ గ్రామీణ మేళా




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1,2,3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షుడు, రైతు నాయకుడు పి.సుగుణాకర్ రావు తెలిపారు. కరీంనగర్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాలలో రెండు పర్యాయాలు కరీంనగర్‌లో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణమేళా పెద్ద ఎత్తున నిర్వహించామని, ఇట్టి కిసాన్ గ్రామీణ మేళా తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడిందని తెలిపారు. ఈ సారి వినూత్న పద్ధతుల్లో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి రైతు వద్దకు చేర్చుట, రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేలా రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరణ్, నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములుగా చేసే కేంద్ర రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలిపారు. రైతులకు కావాల్సిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హోల్‌సేల్ ధరలకే వారు అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటించాయని తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్‌పుట్స్ లభించనున్నాయని తెలిపారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఈ కిసాన్ గ్రామీణ మేళా ఉంటుందని, ఈ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడా వ్యవసాయ ప్రదర్శన ఉండదని తెలిపారు. కార్యక్రమంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాదూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జి మోహన్ రాథోడ్, బాషబోయిన ప్రదీప్, తదితర రైతు నాయకులున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** కరీంనగర్ లో కొండపర్తి శ్రీనివాస్ కుమారుడు పవన్ కుమార్ రిషిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సాధానందం, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రామ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిరిగిరి రమేష్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్: ఎఎస్‌పి



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలో సిరిసిల్లకు చెందిన మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ హత్య కేసును పోలీసులు చేదించారు. వివరాల్లోకి వెళితే.. చందుర్తి ప్రాంతంలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ స్థాపన కోసం చిర్రం రవి, సిరిగిరి రమేష్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించాడు. అయితే రమేష్ పెట్రోల్ బంక్ ఇవ్వకుండా, తిరిగి ఆ భూమిని రవికి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఇద్దరి మధ్య భూవివాదం తలెత్తింది. ఈ భూమి తనదేనని చెప్పుకుంటూ రమేష్ దానిని ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ విషయం తెలుసుకున్న చిర్రం రవి, రమేష్‌ను హతమార్చితేనే భూమి తిరిగి తనకు వస్తుంది అనే ఉద్దేశంతో, తన స్నేహితులు ఏద్దండి వెంకటేష్, అలా వంశీ లతో కలిసి పథకం రచించాడు. పథకం ప్రకారం తేదీ 19.09.2025 రాత్రి సుమారు 8 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో, కారు ఆపి అందులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్‌పై దాడి చేశారు. అలా వంశీ రమేష్ కాళ్లు పట్టుకోగా, చిర్రం రవి వెనుక సీట్లో కూర్చొని అతన్ని గట్టిగా పట్టుకున్నాడు. ఈ సమయంలో డ్రైవర్ సీట్లో ఉన్న ఏద్దండి వెంకటేష్, తన వద్ద ఉన్న కత్తితో రమేష్ గొంతు మరియు ఛాతిపై పలు మార్లు పొడిచి హత్య చేశాడు. రమేష్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్న తరువాత, శవాన్ని కారులో తీసుకెళ్లి వేములవాడ నంది కమాన్ సమీపంలోని నందీశ్వర టౌన్‌షిప్ వెంచర్ వద్ద కారు వదిలిపెట్టి ముగ్గురూ పారిపోయారు. సిరిగిరి రమేష్ వద్ద చిర్రం రవి మధ్యవర్తిత్వం ద్వారా పలు ఫ్లాట్లు కూడా కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. రమేష్ కొన్ని ఫ్లాట్లను డబుల్ రిజిస్ట్రేషన్ చేయడంతో ఆ వ్యవహారాల పైనా ఇరువురి మధ్య తీవ్ర విభేదాలు ఉన్నట్లు విచారణలో తేలింది. ఈ కేసులో ఇప్పటికే ఏద్దండి వెంకటేష్, అలా వంశీ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు, తాజగా ప్రధాన నిందితుడు చిర్రం రవిని కూడా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. నేరస్తుల పట్టుబడటంలో కృషి చేసిన ఎస్సై రామ్మోహన్ మరియు సిబ్బంది తిరుపతి, సమియుద్దిన్, రాజకుమార్, పాషా, గోపాల్ లను రివార్డుతో అధికారులు అభినందించారు.

## రైతులు దళారులకు పత్తిని అమ్మవద్దు

**ప్రజాపక్షం/కొహెడ:** రైతులు పత్తిని దళారులకు అమ్మవద్దు అని ప్రభుత్వం ద్వారా సీసీఐకి మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8115 కు అమ్ముకొని లాభపడాలని కొహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల అన్నారు.ఎన్నో కష్టాలను భరించి సాగుచేసిన పత్తిని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ద్వారా సీసీఐకి మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులను కోరారు.

# పదేళ్లు ప్రజలను మోసగించి బాకీ కార్డులు పంచుతారా?

### ‘సుడా’ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** అరవై యేళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చుతే పదేళ్లలో తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి అప్పుల పాలు చేసింది చాలక ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బాకీ కార్డులు పంచుతారా? అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకిచ్చిన ఏ హామీలు నెరవేర్చలేదో అవన్నీ కార్డులో పందుపరిచారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ఇంకొక వైపు పొందు పరిచి పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు పదేళ్లు తెలంగాణ ప్రజలను దోఖా చేసినందుకు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు ప్రజలకు ముందు క్షమాపణ చెప్పాలన్నారు. దోఖా చేసింది చాలక అనేక సంక్షేమ పథకాలతో ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీపై బుదరజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకుల నాటకాలను గమనిస్తున్నారని, బిఆర్ఎస్ నాయకుల వైఖరి మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారని నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. నగరంలోని అన్ని డివిజన్లలో కార్డులు పంపిణీ చేస్తామని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్య, యనమల మంజుల, ఆమెర్, దండి రవీందర్, తంగెళ్ల కిరణ్, అస్తాపురం రమేష్, నెల్లి నరేష్, మేరాజ్, షబానా, మహమ్మద్, ముల్కల కవిత, అస్తపురం తిరుమల, జూపాక సుదర్శన్, కీర్తి కుమార్, కొట్టె ప్రభాకర్, మహమ్మద్ భారీ, బషీర్, ఖలీల్, తోట అంజయ్య, నదీమ్ తదితరులున్నారు.



## మాట్రిమోనియల్ సైట్స్‌లో సైబర్ మోసాలు అధికం:ఏసిపి

**ప్రజాపక్షం/సిద్దిపేట :** గుర్తు తెలియని వ్యక్తులు మాట్రిమోనియల్ సైట్స్‌లో సోషల్ మీడియాలో పరిచయం చేసుకొని తాము ఎన్‌ఆర్‌ఐలని బిజినేస్ మ్యాన్‌లనిమని, విదేశాల్లో ఉన్న ప్రోపేషనల్స్ అని పరిచయం చేసుకొని సోషల్ మీడియాలో మీ ప్రొఫైల్‌ను చూసామని నమ్మించి వారి వివరాలను తెలిపి తరుచు సంప్రదిస్తూ మీరంటే ఇష్టమని చెప్పి నమ్మించి వివాహనం చేసుకుంటానని నమ్మించి వాగ్దానం చేసి మోసం చేస్తున్నారని సిద్దిపేట సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. అలా నమ్మించి తర్వాత క్రిప్టో, ఎక్స్‌పోర్ట్స్. స్టార్టప్, ఫారెక్స్ స్టాక్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. ఇట్టి విషయాల్లో జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మ్యాట్రిమోనియల్ సైట్స్‌లో సోషల్ మీడియాలో తెలియజేసి వివాహ వాగ్దానం నిశితంగా గమనించి కుటుంబ వివరాలను స్వతంత్రంగానిర్ధారించుకోవాలన్నారు. వారు తెలిపిన ఆర్థిక పెట్టుబడి గురించి నిర్ధారించుకోకుండ గుర్తు తెలియని వ్యక్తుల తెలిపిన విధంగా ఆర్థికపరమైన పెట్టుబడి పెట్టి మోసపోవద్దని ఏసిపి శ్రీనివాస్ సూచించారు.

## జాతీయ పొగాకు నియంత్రణ అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** జిల్లా పొగాకు నియంత్రణశాఖ ఆధ్వర్యంలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం 3.0, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమంను పురస్కరించుకుని శనివారం భగవతి అర్వెన్ట్రీ, భగవతి హైస్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా సమన్వయకర్త దొండపాటి రమణాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ పట్ల అవగాహన కల్పించి పొగాకు, ఆల్కహాల్, మత్తు పధార్థాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఎలా అంధకారం అవుతుందో వివరించారు. ఒత్తిడి అనేది అనేక రకాల మానసిక వ్యాధులకు కారణమని, ఒత్తిని ఎదుర్కొనే పద్ధతులను, జాకబ్సన్ ప్రొగెషన్ మసిల్ రిలాక్సేషన్ పద్ధతులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల మానసిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో టెలిమానస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, 14416 నంబర్‌కు కాల్ చేసి విద్యార్థులు వారి మానసిక సమస్యలకు పరిష్కారం కనుక్కోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమణారావు, సిబ్బంది తదితరులున్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించండి




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి సి అండ్ ఎండిని కలిసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు. సింగరేణి కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంస్థ సి అండ్ ఎండి బలరాం నాయక్‌ను, డైరెక్టర్ పా గౌతం పోట్రును కలవడం జరిగిందని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. శనివారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సంస్థ అధికారులను కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మాట్లాడడం జరిగిందని, ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కి సంబంధించిన మెడికల్ ఫిట్ ఐన కార్మికుల పిల్లలకు వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇస్తామని తెలిపారని, అదేవిధంగా మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. మారు పేర్ల సమస్య మీద సానుకూలంగా స్పందించారని, ట్రాన్స్ఫర్ ల గురించి అడుగగా మ్యూచువల్ ట్రాన్స్ఫర్ లు ఐతే వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారని వారు తెలిపారు. అదేవిధంగా మిగతా ట్రాన్స్ఫర్ ల విషయంలో మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ప్రకారం ట్రాన్స్ఫర్లు చేస్తామని అన్నారని, క్లర్కులకు సంబంధించిన రిక్రూట్మెంట్ పరీక్ష పెట్టి త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ మెడికల్ అన్ ఫిట్ ఐతే సర్ఫేస్ లో సూటబుల్ జాబు ఇస్తామని, తొందరలో దీని పై సర్క్యులర్ రిలీజ్ చేస్తామని తెలిపారని వారు పేర్కొన్నారు. డిస్మిస్ ఐన కార్మికులకు ఒక అవకాశంగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. కార్మికుల సమస్యల పైన సానుకూలంగా స్పందించారని,త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని సి అండ్ ఎండి, డైరెక్టర్ పా లు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# న్యాయమూర్తిపై జరిపిన దాడి రాజ్యాంగాన్ని అవమానపరచడమే



**ప్రజాపక్షం/చేర్యాల:** సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో అత్యంత దారుణంగా కిరాతంగా న్యాయమూర్తిపై జరిపిన దాడి రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావోలు తీవ్రంగా ఖండించారు.శనివారం చేర్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమూర్తులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, భారత రాజ్యాంగానికి, న్యాయ వ్యవస్థకు భంగం కలిగించే ఇటు వంటి దుశ్చర్యలను ప్రజలు,ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా తీవ్రంగా కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అఖిల పక్షం నాయకులు గూడెపు సుదర్శన్, ఆత్మకూరి హరికృష్ణ, ఐలయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయంలో ఆర్జిత సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయానికి పల్లకి సేవలో శనివారం ఊరేగింపుగా ఆలయ అధికారులు, అర్చకులు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంఛనంగా ఆర్జిత సేవలు ప్రారంభమయ్యాయి. నిత్యాన్నదాన సత్రంపై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణ సేవలు ప్రారంభమయ్యాయి. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడె మొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేద పండితులు, బ్రాహ్మణులు, పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనలతో ప్రభుత్వం రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20న రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 42 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ, 76 కోట్ల రూపాయలతో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ శృంగేరి పీఠాధిపతి సూచనలు, అనుమతులు తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నెల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ శర్మ స్వామీజీ వేములవాడకు విచ్చేసి రాజన్న ఆలయాన్ని దర్శించి పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. భక్తులందరూ స్వామిజీకి ఘనస్వాగతం పలుకుతూ పాల్గొనాలని ఆలయ అధికారులు కోరారు.

## గ్రానైట్ నిర్లక్ష్యంపై గ్రామస్థుల ధర్నా




**ప్రజాపక్షం/కొత్తపల్లి:** గ్రానైట్ యాజమాన్యం నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామస్తులు ధర్నాకు దిగారు. ఖాజీపూర్‌లోని గ్రానైట్ ఫ్యాక్టరీ అసోసియేషన్ నిర్లక్ష్యం కారణంగా దుమ్ముతో ఇబ్బంది పడుతున్నామని, గ్రామంలో 170 గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, లక్షల్లో వ్యాపారం జరుగుతుందని చెప్పారు. గ్రానైట్ ఫ్యాక్టరీలు, గ్రానైట్ అసోసియేషన్ ప్రధాన రహదారుల వెంట డస్ట్ లారీలతో విపరీతమైన దుమ్ముతో యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. అనేక జబ్బుల బారిన పడుతున్నామని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గ్రానైట్ అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. మాజీ ఉపసర్పంచ్ సోమినేని తిరుపతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుడగోని శ్రీనివాస్, సుంకె రాజు, తన్నీరు వెంకటేశ్వర్‌రావు, మాజీ వార్డు సభ్యులు పురుషోత్తం శ్రీనివాస్, ఆల్గొండ అంజయ్య, మస్కట్ అంజయ్య, నందు, అంజన్, అశోక్ గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లెక్చరర్ నుంచి జెన్‌పాక్ట్ వైస్ ప్రెసిడెంట్ దాకా..

# ‘సబ్బని’ స్ఫూర్తి దాయక ప్రస్థానం

### సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఒక సాధారణ కుంటుంబంలో జన్మించి అసాధారణ వ్యక్తిగా ఎదిగినా...పేదలు, వాళ్ల కష్టాలు,వాళ్ల సమస్యలు అంటూ పరితపించే మనస్తత్వం ఆయన సొంతం.. బ్లడ్ డొనేషన్, మెడికల్ క్యాంపుల నిర్వహణతో పాటు, కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక సాయమందించడం... సమాజానికి ఎంతో కొంత తన వంతు సేవ చేయాలనే తపన.. నిరంతరం పది మందికి తోడ్పాటునందించాలనే తీరు ఎంతో మంది యువతకు ఆదర్శం.. స్ఫూర్తిదాయకం... జెన్ ఫాక్ట్ లాంటి మల్టీనేషనల్ కంపెనికి వైస్ ప్రెసిడెంట్ గా విధులు నిర్వహిస్తూనే సమాజసేవ చేస్తూ, విద్యా, వైద్యం,ఉపాధి రంగాలను మరింత మెరుగు పరచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ పై ప్రత్యేక కథనం... హుజురాబాద్ కు 3 కిలో మీటర్ల దూరంలోని సిర్సాపల్లి అనే గ్రామానికి చెందిన సబ్బని వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గంలో తన సేవా కార్యక్రమాలతో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. తండ్రి వృత్తి రీత్యా సింగరేణి ఉద్యోగం చేస్తూ బెల్లంపల్లిలో నివాసం ఉండేవారు. వెంకట్ విద్యాభ్యాసం బెల్లంపల్లిలోనే కొనసాగింది. అక్కడే ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్ గా పని చేశారు. అనంతరం తండ్రికి భూపాలపల్లి బదిలీకావడంతో అక్కడికి మారారు.అక్కడ సైతం ప్రైవేట్ డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. అనంతరం 2007లో ఐబీఎం సాఫ్ట్‌వేర్ కంపేనీలో ఉద్యోగంలో చేరిన వెంకట్ నేడు జెన్ ఫాక్ట్ లాంటి సంస్థకు వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు.

**సామాజిక చైతన్యంలో నుంచే పుట్టిందే సేవా తత్వం..**

సామాజిక చైతన్యం కలిగిన ప్రాంతంలో పుట్టి పెరగడం సమాజ సేవా వైపు మలుపు తిప్పినట్లు చెప్పాలి. అక్కడ జరిగిన కొన్ని సంఘటనలు పది మందికి ఏదో ఒకటి చేయాలనే తపనను తనలో నింపింది. అనంతరం సొంత గ్రామమైన సిర్సపల్లికి మారిన సందర్భంగా ఇక్కడి పరిస్థితులు చూశాక ఈ ప్రాంతానికి మనం ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకున్నారు..ఈ నేపథ్యంలోనే తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు, బ్లడ్ డోనేషన్‌కు విశేష ఆదరణ లభించింది.ఇందులో 5 వేల మందికి కంటి పరీక్షలు చేసి తన ఖర్చుతో 147 కంటి ఆపరేషన్లు చేయించారు. దీంతో బ్లడ్ డోనేషన్ క్యాంపులను విస్తృత పరిచి ఇప్పటి వరకు వేల మంది ప్రాణాలు రక్షించారు. 90 వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా వేల మంది టీం స్వచ్ఛందంగా పనిచేస్తున్నది. ప్రతిరోజు 80 రిక్వెస్ట్ లు వస్తుంటాయి. తాను ఉన్న వృత్తిలో ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించారు. అన్ని అర్హతలు ఉండి సరైన అవకాశాలు లేని నిరుద్యోగ యువతను మోటివేట్ చేసి వివిధ కంపేనీలలో తన రిఫరెన్స్ ద్వారా ఉద్యోగాలు కల్పించి ఇక్కడి యువతలో గుర్తింపు పొందారు. హుజురాబాద్ మార్కెట్ లో అగ్ని ప్రమాదం సంభవించినపుడు బాధితులకు అండగా నిలిచి ఆర్థికంగా ఆదుకున్నారు. ఇలా ఎన్నో సందర్భాల్లో తన వద్దకు వచ్చిన వారికి చేయూతనందిస్తున్నారు.

**సామాజిక సేవతో పాటు అభివృద్ధికి కృషి..**

సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా కృషి చేయాలనే పట్టుదలతో ముందుకు వెళుతున్నట్లు వెంకట్ తెలిపారు. వ్యక్తిగా ఎంత చేసినా అది పరిమితంగానే ఉంటుందని, అదే ప్రభుత్వాలు పూనుకుంటే ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయి బహుళ ప్రయోజనాలు ప్రజలకు చేరువవుతాయి. ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో మార్పు తీసుకువచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా యువతను కలుపుకొని తాను కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్, కమలాపూర్, జమ్మికుంట లాంటి ప్రాంతాల్లో జాతీయ స్థాయి విద్యా సంస్థను స్థాపించాలని కోరుతున్నారు. గత ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కాలేజీ ఇచ్చిన సందర్భంగా ఈ ప్రాంతానికి ఒక మెడికల్ కాలేజీ మంజూరు చేయాల్సిందని వెంకట్ అభిప్రాయపడ్డారు. ఇక్కడి ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కరీంనగర్,వరంగల్ కు వెళుతున్న సందర్భంగా ఎంతో మంది మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.






## సైబర్ క్రైమ్,మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం :ఎస్‌పి

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**సైబర్ క్రైమ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ఈ నాడు ఈటీవీ ఆధ్వర్యంలో జెఎన్‌సిటియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జిల్లా ఎస్‌పిపరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్‌పి మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక ,మానసిక ,సామాజిక దుష్ప్రభావాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారం పంచుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని మోసపూరిత లింకులు కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బాధ్యతగా పౌరులుగా ట్రాఫిక్ నిబంధలను పాటిస్తూ విధిగా హెల్మెట్ సీటు బెల్ట్ తప్పని సరిగా ఉపయోగించాలని జిల్లా ఎస్‌పిపరితోష్ ఫంకజ్ పిలుపు నిచ్చారు.



## నిజాంసాగర్ నుండి నీటి విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద ప్రవాహం కారణంగా ప్రాజెక్టు 2 వరద గేట్లు ఎత్తివేసి నీటిని మాంజీరా నదిలోకి వది లిపెట్టినట్లు ప్రాజెక్టు ఏఈ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రాజెక్టులోకి 10,950 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండగా అదే మోతాదులో 10,950 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టు 2 వరద గేట్ల ద్వారా వదిలిపెడుతున్నామని పేర్కొన్నారు. కాగా ప్రధాన పంట కాలువకు 1200 క్యూసెక్కుల నీరు వ్యవసాయ అవసరాల కొరకు వదులుతున్నట్లు చెప్పారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వండి: ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు సన్నద్ధమవ్వాలని ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు సూచించారు. జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అన్ని విధాలా సిద్ధంగా ఉండాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతీ ఒక్కరిని కలుపుకుని పోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలన్నారు. స్థానిక ఎన్నికలకు వ్యూహాత్మకంగా పనిచేయాలని క్యాడర్‌కు ఆయన దిశా నిర్దేశం చేశారు.

## జనరేటర్ తుప్పు పట్టినా పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/రేగోడ్:**మండల అధికారులకు వీడియో కాన్సరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన జనరేటర్ అలంకార ప్రాయంగా మారింది ప్రజాధనం వృధాగా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు రేగోడ్ మండల పరిషత్ కార్యలయం వద్ద 2007 సంవత్సరంతలో జనరేటర్ బిగించారు అప్పట్లో జిల్లా రాష్ట్రస్థాయి అధికారులు నిర్వహించే వీడియో కాన్సరెన్స్ తిలకించేలా మండల అధికారులకు సౌకర్యాలు కల్పించారు టీవీ పరికరాలతో పాటు విద్యుత్ అంతరాయంకు జనరేటర్ ఏర్పాటు చేశారు అప్పటి నుండి జనరేటర్ వాడకపోగా అలంకార ప్రాయంగా నే ఉంది వీడియో కాన్సరెన్స్ పరికరాలు మాయమైపోగా జనరేటర్ తోప్పు పట్లిపోతుంది జనరేటర్ వినియోగించుకుంటే మండల పరిషత్ కార్యలయం తో పాటు వెలుగు ఉపాధి హామీ కార్యలయం విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ఉపయోగపడేదని ప్రజలు ఆరోపిస్తునారు ఇప్పటికైనా ఉన్నతా అధికిరులు స్పందించి జనరేటర్ రిపేర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు

## యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ: కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 13 నుండి యథావిధిగా నిర్వహించటం జరుగుతుందని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటంతో తాత్కలికంగా ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయటం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## జిఎస్‌టి తగ్గినా తగ్గని సరుకుల ధరలు




**ప్రజాపక్షం /నందిపేట్ :**నందిపేట్ మండలంలో అన్ని గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించినా సరుకుల రేట్లు తగ్గలేదు. అత్యవసర మందులు సైతం ఎంఆర్‌పి ఎంత ఉందో అంతే ధరకు అమ్ముతున్నారు. జిఎస్‌టి పోయిన నెల నుంచి తగ్గింది కదా అని అడిగిన ఉన్న రేటుకే అమ్ముతాం మీ ఇష్టముంటే తీసుకోండి లేకుంటే లేదు అంటున్నారు. ఏ మందుగోలీలైనా రేట్లు బాగా పెరిగిపోయాయి. సామాన్యులకు మింగుడు పడడం లేదు. పోయిన నెలలో 22 నుంచి జిఎస్‌టి బాగా తగ్గింది కొంత లాభం చేకూరుతుందనుకుంటే దుకాణదారు తగ్గించడం లేదు. ఈ విషయంలో జిల్లా వైద్యశాఖ అధికారులు కనీసం దాడులు చేయకపోవడం ఆశ్చర్యకరం. ఇది ఇలా ఉంటే గ్రామాలలో సామాన్యులకు అందుబాటులో కిరాణం ఉన్న నూనె, పేస్టులు, ఏ సరుకు కొన్నా పాత రేట్లకే అమ్ముతున్నారు. జిఎస్‌టి తగ్గినా లాభం లేదు. ఈ విషయంలో ప్రభుత్వాలు స్పందించాలి అప్పుడే సామాన్యులకు న్యాయం జరుగుతుంది.

## గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్

100 గ్రాముల గంజాయి స్వాధీనం




**ప్రజాపక్షం/మందమర్రి :**మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై మందమర్రి పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. కాగజ్ నగర్ నుంచి గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేసి, వారి నుంచి 100 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ పటేల్ తన సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, హోండా డియో స్కూటీపై (టిజి 19 ఎ 3932) ప్రయాణిస్తున్న ఏల్పుల వర్షిత్ (పొన్నారం), వేల్పుల రాహుల్ (ఆదిల్‌పేట్), ఐత మనిదీప్ (నస్పూర్) పట్టుబడ్డారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ వీరు సులభంగా డబ్బు సంపాదించేందుకు గంజాయిని కొనుగోలు చేసి విక్రయించడానికి తీసుకువస్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నారని, గంజాయి వినియోగం, విక్రయం నేరమని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ పటేల్, సిబ్బందిని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవికుమార్ అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ పటేల్, హెడ్ కానిస్టేబుళ్లు రాము, రాజేశ్వరరావు, సయ్యద్ మహమ్మద్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవికుమార్.

# ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్



**ప్రజాపక్షం/మంచిర్యాల:**మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒ కే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అ పరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని న స్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అ న్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందు కు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మ ంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమా ర్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆ శిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలాఫలకా న్ని ఆవిష్కరించిశంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 8 1 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని, కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో, ఫ్యామిలీ కోర్టులను కలుపుకొ ని 10+2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని, 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామ ని తెలిపారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయి ంచడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కే ంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి, పత్తి పంటలు ప ండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, శి వ్వారం మొసళ్ళ అభయారణ్యం, సింగరేణి ఆధ్వర్యం లో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి. కోర్టు, వినియోగదారు ల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తాన ని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మితి మీరిన స్వార్థం, స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అ వకాశం ఉండదని తెలిపారు. శ్రమ ఆయుధమైతే విజ యం బానిస అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మ రింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్ర మాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యా యవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు త దితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని విస్మరిస్తే ప్రజలతో కలిసి ఉద్యమం

అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గంపై వివక్షత :ఎమ్మెల్యే ధన్‌పాల్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**అభివృద్ధిని విస్మరిస్తే ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామనినిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గు ప్తా స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి కేరాఫ్ అడ్రస్ అని మండిపడ్డారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి సం బంధించి సిఎం దృష్టికి పలుసార్లు అంశాలు తీ సుకెళ్లినా ప్రభుత్వం వాటిని పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు.ముఖ్యంగా బిజె పి ఎమ్మెల్యేల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ ని యోజకవర్గ అభివృద్ధిపై వివక్ష కొనసాగితే ఇక మేము మౌనంగా ఉండం రోడ్లపైకి వచ్చి ప్రజలతో కలిసి నిరసన చేస్తామని హెచ్చరించారు. శు క్రవారం జిల్లాకు వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డిని క లిసి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి నిధుల మంజూరు కోరుతూ వినతిపత్రం అందజేశామని, సిఎం సానుకూలంగా స్పందించారని తె లిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగితే ఇక ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రైతు సమస్యలపై ఆగ్రహం రాష్ట్రంలో రైతు ల పరిస్థితి దయనీయంగా ఉందని ఇటీవల వరదలతో పంటలు నాశనమైనా ప్రభుత్వం ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని విమర్శించారు. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్‌రూ మ్ ఇళ్లు అందించాలని గత 12 సంవత్సరాలుగా బిఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిజామాబాద్ బస్టాండ్ శిథిలావస్థలో ఉందని, ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త బస్టాండ్ నిర్మాణం తక్ష ణం చేపట్టాలని సిఎంను కోరినట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఎంఆర్‌ఐ యంత్రం, డాక్టర్లకొరత నివారణ, అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ని ధుల దుర్వినియోగంపై వ్యాఖ్యలు ఆర్‌ఒబి పనులకు కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ బిఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు నిధు లు విడుదల చేయకుండా పనులను నిలిపివేయ టం వారి చేతకాని తనానికి నిదర్శనమని మండిపడ్డారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీ నారాయణ,నాయకులు న్యాలం రాజు, ఆనంద్‌రావు, నాగరాజు, తారక్‌వేణు, భూపతి, శంకర్, సాయివర్ధన్, రాఘవేందర్, లతా కృష్ణ, వీరేందర్, నాయకులు పాల్గొన్నారు.


## కస్తూర్బా హాస్టల్‌లో విద్యార్థులను ఇంటికి పంపిన వైనం




ప్రభుత్వం నుంచి బిల్లులు రాక సరుకుల కొరత

**ప్రజాపక్షం/హాజీపూర్ :**హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాల హాస్టల్‌లో భోజనం లేక విద్యార్థినులను ఇంటికి పంపించే పరిస్థితి నెలకొంది. గత మూడు నెలలుగా ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాకపోవడంతో హాస్టల్ సరఫరాలు పూర్తిగా నిలిచిపోయాయని సమాచారం. కాంట్రాక్టర్ రాజేందర్ బకాయిలు చెల్లించకపోవడంతో సరుకులు పంపడం సాధ్యం కాలేదని తెలిపారు. దీంతో హాస్టల్‌లో ఆహార కొరత ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఎస్‌ఓ స్వప్న స్వయంగా తన సొంత డబ్బుతో రెండు మూడు రోజులపాటు భోజనం ఏర్పాటు చేసినప్పటికీ, సరుకులు పూర్తిగా అయిపోవడంతో శనివారం నాటికి భోజనం అందించడం సాధ్యం కాలేదని సిబ్బంది తెలిపారు.ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో తల్లిదండ్రులకు సమాచారం అందించి ఇంటికి పంపించారని హాస్టల్ అధికారులు వివరించారు. సరుకులు అందిన వెంటనే విద్యార్థినులను తిరిగి పిలుస్తామని సిబ్బంది తెలిపారు. స్థానికులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శిస్తూ, బాలికలు ఆకలితో ఇంటికి వెళ్లే పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యార్థినులకు ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్మశాన వాటిక స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు



**ప్రజాపక్షం/సంగా-రెడ్డి :**దళితుల స్మశాన వాటిక స్థలం కబ్జా చేసి కాలనీ రోడ్లు ,ఖాళీ స్థలాలను పట్టాభూములుగా రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకొని స్మశాన వాటికలో అక్రమంగా నిర్మించిన షెడ్డు తొలగించాలని పిర్యాదు చేసారు. సదాశివపేట మండలం మిల్గిర పేట గ్రామంలోని సర్వే నెంబర్ 108 లో ఉన్న మూడు గుంటల స్మశాన వాటిక స్థలం కబ్జా చేసి ఎస్ సి కాలనీ లో ఉన్న సర్వే నెంబర్ 109 లోని రోడ్లు ఖాళీ స్థలాలని సర్వే నెంబర్ 109/అ/1,109/ఆ2గా మార్చి లేని భూమి ఉన్నట్లుగా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి గ్రామానికి చెందిన అగ్రకుల వ్యక్తి ప్రైవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసినాడు .అని అట్టి రిజిస్ట్రేషన్ లని రద్దు చేసి గ్రామంలోని సర్వే నెంబర్ 108 లో ఉన్న స్మశాన వాటిక స్థలం ,సర్వే నెంబర్ 109 లో ఉన్న రోడ్లు ఖాళీ స్థలాలను కాపాడాలని కోరుతూ మిలిగిరి పేట గ్రామానికి చెందిన దళిత యువతి మ్యాతరి ప్రేమల జిల్లా కలెక్టర్ కార్యాలయం రెవెన్యూ డివిజన్ సంగారెడ్డి కార్యాలయం లో ,జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో వేరు వేరుగా పిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో సామాజిక కార్యకర్త శ్రీదర్ మహేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను విస్మరించిన పంచాయతీ సెక్రటరీ!

మురికి కాలువలు శుభ్రం చేసుకున్న కాలనీవాసులు

రోగాల బారిన పడుతున్న ప్రజలు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**గ్రామంలో మురికి కాలువలు తీయక దుర్వాసన తీవ్రంగా వస్తుందని దీంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ తమ మురికి కాల్వలను స్వయంగా తామే తొలగించుకుంటున్నామని వాపోయారు పంచాయతీ సెక్రటరీకి ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో శనివారం గ్రామ బీసీ ముదిరాజ్ కాలనీ వాసులు తమ ఇండ్ల ముందు మురికి కాలువలను శుభ్రం చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు వినిపించిన పట్టించుకోవడంలేదని మగా పోయారు మురికి కాలువలు నిండి దుర్గంధ వాసన వస్తుందని దీంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. శుభ్రం చేయమని కార్యదర్శికి చెబితే పంచాయతీ సిబ్బందితో కొనుగోలు కేంద్రాల వద్ద పనులు చేస్తున్నారని తెలిపారు. గ్రామ సమస్యలు చెప్తే పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. వెంటనే అధికారులు సంబంధించి గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. బీసీ కాలనీ వాసులు గాండ్ల రమేష్, గాండ్ల విఠల్, బర్ల వెంకటేష్, పాము సత్తవ్వ, గాండ్ల దుర్గమ్మ, పాము మమత,గాండ్ల మాధవి, బర్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఎంఐఎం నాయకుడిపై ఫిర్యాదు



**ప్రజాపక్షం/పాపన్నపేట:**మెదక్ ఎంపిరఘునందన్ రావు పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎంఐఎం అనుబంధ సంస్థ యం.బి.టి. స్పోక్స్ పర్సన్ హంసదుల్లా ఖాన్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈనెల 5వ తారీఖున ఏడుపాయల్లో ఇరు దుఃఖానాల ఘర్షణలో ఒక వ్యక్తి మరణించారు.ఆ వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి హైదరాబాద్ నుండి మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ హంసదుల్లా ఖాన్ వచ్చాడు. పరామర్శించే నేపథ్యంలో మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు గెలిచిన తర్వాతనే మతపరమైన కల్లోలాలు పెరిగాయని ఆసంబంధమైన వ్యాఖ్యలు చేయడం వారు తీవ్రంగా ఖండించారు. మత సమరస్యంతో ఉన్న పల్లెలపై విషపు పడగా విప్పడం జరిగిందన్నారు. వివాదాస్పద వ్యా ఖ్యలు చేసి మత కల్లోలను పల్లెల్లో రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొ ందాలని వారు చేస్తున్న కుట్ర అన్నారు. అంతేకాకుండా ఏడుపాయల దుర్గమ్మ సన్నిధిలో ఇతర మతాలకు సంబంధించిన వ్యక్తులు ఎట్టి పరిస్థితులలో వ్యాపార సంబంధిత కార్యక్రమా లు నిర్వహించకుండా చూడాలని దేవాదాయ శాఖ అధికారులకు మెమోరండం అందజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మ ల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జి ల్లా అధ్యక్షులు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సంతోష్ చారి, నాయకులు బికొండ రాములు, రంజిత్ రెడ్డి, హరీష్, నాయిని ప్రసాద్, దయాకర్, రామ్ రెడ్డి, రాజు, భూషణం, లక్ష్మణ్ శ్యామ్, సాయి కుమార్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన





4 నెలల జీతాల కోసం రాస్తారోకో, ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :**శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఉపరితల గని సిసిఆర్, ఉదయ్ కంపెనీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు గత నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం భూ నిర్వాసితులు, కాంట్రాక్టు కార్మికులు కలిసి హైవేపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి పనులు చేయించుకుని కూడా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇదే ఓపెన్ కాస్ట్‌లో పని చేసే మిగతా కార్మికులు జీతాలు, బోనస్‌లు తీసుకుంటున్నప్పటికీ, తమకు కనీసం జీతాలు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. జీతాల కోసం జిఎం, పిఓ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యను యాజమాన్యాలు పట్టించుకోలేదని ఆవేదన చెందారు. జీతం అనేది తమ కష్టానికి చెందిన హక్కు అని ఉద్ఘాటించారు. సంస్థకు భూములు ఇచ్చింది తామేనని, తమ భూముల్లోనే బొగ్గు తీస్తున్నారని గుర్తు చేశారు.

**ఆత్మహత్యాయత్నం**

యాజమాన్యం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అసహనానికి లోనైన కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులు తమ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశారు. సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్న పోలీసులు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్న కార్మికులను అడ్డుకున్నారు. అక్కడికి చేరుకున్న జిఎం ఎం. శ్రీనివాస్ కాంట్రాక్ట్ కార్మికులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిఎం హామీతో కొంతమేర ఉద్రిక్త వాతావరణం సద్దుమణిగింది. కాంట్రాక్టర్లతో సంబంధం లేకుండా నేరుగా జీతాలు చెల్లించాలని కార్మికులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# క్రీడ

## మోహ్సిన్ నఖ్వీపై వేటు..

### పిసిబి చీఫ్‌ను డైరెక్టర్ పదవి నుంచి తొలగించనున్న ఐసిసి

ఆసియా కప్ ముగిసినా భారత జట్టుకు ట్రోఫీ అందించకపోవడంపై వివాదం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ఫైనల్ తర్వాత ఎసిసి అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోహ్సిన్ నఖ్వీ వ్యవహరించిన తీరు అందరికీ ఇంకా గుర్తు ఉండే ఉంటుంది. భారత జట్టు తన చేతుల మీదుగానే ట్రోఫీ అందుకోవాలన్న మంకు పట్టుతో ఉన్న నఖ్వీపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది. అతడిని గట్టిగా మందలించడం లేదా ఐసీసీ డైరెక్టర్ పదవి నుంచి తొలగించడం వంటి వాటిలో ఏదో ఒకటి చేయవచ్చని విశ్వసనీయంగా తెలుస్తున్నదని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వచ్చే నెలలో ఐసిసి సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా ట్రోఫీని తీసుకుని నఖ్వీ బయటకు వెళ్లిన విషయాన్ని ప్రస్తావించనుంది. అతనిపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టనుందని పేర్కొన్నాయి. ఈ మేరకు బిసిసిఐ రంగం సిద్ధం చేసిందని పిటిఐ వెల్లడించింది. 'పాక్ క్రికెట్ బోర్డు, నఖ్వీ



మున్ముందు ఎలా వ్యవహరిస్తారనేది చూడాలి. ట్రోఫీని తనవద్దే ఉంచుకుని, భారత్‌కు అప్పగించనని చెప్పే హక్కు నఖ్వీకి లేదు. ఆసియా కప్ టోర్నీకి పాక్ అధికారిక ఆతిథ్యం ఇచ్చింది. విజేతగా నిలిచిన టీమ్‌కు ట్రోఫీని ఇవ్వాల్సిందేనని బిసిసిఐ స్పష్టం చేసింది. నఖ్వీ ధోరణి ఇలాగే కొనసాగితే మాత్రం బిసిసి కఠిన చర్యలకు ఉపక్రమించే అవకాశాలు లేకపోలేదని' క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా నఖ్వీ మాత్రం ఆసియా కప్ ట్రోఫీని తన ఆజ్ఞ లేకుండా ఎవ్వరికీ ఇవ్వొద్దని ఆదేశించినట్లు ఏసీసీ వర్గాలు తెలిపాయి. 'ఆసియా కప్ ట్రోఫీ ఇప్పటికీ దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉంది. తన ఆదేశం లేకుండా ట్రోఫీని ఎక్కడికీ తీసుకెళ్లరాదని, ఎవ్వరికీ ఇవ్వరాదని ఆయన స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బిసిసిఐకి గానీ భారత జట్టు నుంచి గానీ ఎవరైనా వస్తే తన చేతుల మీదుగానే ట్రోఫీని అందజేస్తానని ఆయన ఆదేశించారు' అని ఏసీసీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

### ట్రోఫీ మీ సొంతం కాదు..

ఆసియా కప్ గెలిచిన భారత జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడాన్ని బిసిసిఐ తీవ్రంగా పరిగణించింది. ట్రోఫీ ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ సొంతం కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెల 30న దుబాయ్‌లో వాడీవేడిగా జరిగిన ఎసిసి ఏజీఎంలో ట్రోఫీపైనే ప్రధానంగా చర్చ జరిగిన విషయం తెలిసిందే. బిసిసిఐ తరఫున హాజరైన ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా టీమ్‌ఇండియాకు ట్రోఫీ అందజేయకపోవడంతో పాటు బహుమతి ప్రదానోత్సవంలో నఖ్వీ వ్యవహరించిన తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో గెలిచిన జట్టుకు ట్రోఫీని అందజేయాలి. అది ఎసిసి ట్రోఫీ. ఎవరి వ్యక్తిగతం కాదని ఆయన స్పష్టం చేశారు.



## గిల్ శతక జోరు, జడ్డూ వికెట్ల వేట..

### రెండో టెస్టులో పట్టుబిగించిన భారత్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత జట్టు చెలరేగిపోతోంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ విజయంతో వెస్టిండీస్‌కు షాకిచ్చిన టీమిండియా రెండో టెస్టులోనూ పట్టుబిగించింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో శుభ్‌మన్ గిల్ సెంచరీతో భారీ స్కోర్ అందిస్తే.. ఆ తర్వాత రవీంద్ర జడేజా వికెట్ల వేటతో విండీస్‌కు దడపుట్టించాడు. జడ్డూ విజృంభణతో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన కరీబియన్ టీమ్.. రెండో రోజు ఆట ముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 140 రన్స్ చేసింది. ఇంకా 378 పరుగుల లోటుతో ఉంది పర్యాటక జట్టు. ఢిల్లీ టెస్టులోనూ భారత జట్టు జోరు చూపిస్తోంది. టాపార్డర్ మెరుపులతో భారీ స్కోర్ చేసిన టీమిండియా అనంతరం వెస్టిండీస్ భరతం పడుతోంది. తొలి ఇన్నింగ్స్‌ను శుభ్‌మన్ గిల్ సేన డిక్లేర్ చేశాక బ్యాటింగ్‌కు దిగిన పర్యాటక జట్టుకు ఓపెనర్లు శుభారంభం ఇవ్వలేకపోయారు. సిరాజ్, బుమ్రా బౌలింగ్‌లో వికెట్ కాపాడుకున్న జాన్ క్యాంప్‌బెల్ (10) స్పిన్నర్ జడేజా ఓవర్లో స్వీప్‌షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. సుదర్శన్ చక్కగా అందుకోవడంతో అతడు నిరాశగా పెవిలియన్ చేరాడు. తగ్‌నరైన్ చందర్‌పాల్(34), అలిక్ అథనజే (41)లు కాసేపు ప్రతిఘటించి విండీస్‌ను ఆదుకునేలా కనిపించారు. కానీ, జడ్డూ తన మ్యాజిక్ చూపించగా చందర్‌పాల్‌ను స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో, రెండో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడగా.. 87 పరుగులకే రెండో వికెట్ పడింది. క్రీజులో కుదురుకున్న అథనెజేను కుల్దీప్ ఔట్ చేయగా.. రోస్టన్ ఛేజ్(0)ను రిటర్న్ క్యాచ్‌తో జడ్డూ డగౌట్ చేర్చాడు. అంతే.. 107కే నాలుగు వికెట్లు పడడంతో మరోసారి ఆలౌట్ ప్రమాదంలో పడింది విండీస్. అయితే..రు షాయ్ హోప్ (31 నాటౌట్), టెవిన్ ఇమ్లేచ్ (14 నాటౌట్) ఆచితూచి ఆడుతూ వికెట్ కాపాడుకున్నారు. దాంతో.. రెండో రోజు ఆట ముగిసే సరికి విండీస్ 4 వికెట్లు కోల్పోయి140 రన్స్ చేసింది. ఈ ఇద్దరిని మూడో రోజు త్వరగా వెనక్కి పంపితే తొలి సెషన్‌లోనే కరీబియన్ జట్టు కుప్పకూలడం ఖాయం.

### గిల్, జురెల్ దంచేయగా

తొలి రోజు ఓపెనర్లు కేఎల్ రాహుల్(38), యశస్వీ జైస్వాల్(175) శుభారంభంతో గట్టి పునాది వేయగా.. యశస్వీ శతకంతో రెచ్చిపోయాడు. మూడో స్థానంలో కుదురుకున్న సాయి సుదర్శన్ (87) అర్ధ శతకంతో చెలరేగడంతో మొదటి రోజే భారీ స్కోర్ చేసిన భారత్.. రెండో రోజు తొలి సెషన్ మొదలైన కాసేపటికే యశస్వీ వికెట్ కోల్పోయింది. మూడో డబుల్ సెంచరీ కొట్టాలనుకున్న యశస్వీ.. సారథి శుభ్‌మన్ గిల్(129 నాటౌట్)తో సమన్వయం లోపంలో రనౌట్ అయ్యాడు.

ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (43) జతగా తనదైన షాట్లతో అలరించిన గిల్ జట్టు స్కోర్ బోర్డును 400 దాటించాడు. నితీశ్ వెనుదిరిగాక.. ధ్రువ్ జురెల్(44)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రీవ్స్ ఓవర్లో సిక్సర్‌తో దూకుడు పెంచిన గిల్.. కెరీర్లో శతకం సాధించాడు. ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన గిల్ సిక్స్, ఫోర్లతో విండీస్ బౌలర్లను వణికించాడు. అయితే.. రోస్టన్ ఛేజ్ ఓవర్లో జురెల్ బౌల్డ్ కావడంతో 518/5 వద్ద టీమిండియా ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.




## కళ్లు తిరిగే బంగారం ధరలు

ఈవారం గతంలో ఎన్నడూ లేని విధంగా భారత దేశం మొత్తం బులియన్ మార్కెట్ వైపే చూసింది. బంగారం ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరాయి. ఒకప్పుడు 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.63,000 వద్ద ఉండగా, ఇప్పుడు అది ఏకంగా రూ.1.24 లక్షలకు పైగా పెరిగింది. ఇంతటి పెరుగుదలకు కేవలం డిమాండ్ ఒక్కటే కారణం కాదనేది వాస్తవం. అంతర్జాతీయ షేర్ మార్కెట్లు వివిధ రకాలైన అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మదుపరులు ఎక్కువగా 'సేఫ్ గేమ్' ఆడేందుకే మొగ్గు చూపుతున్నారు. బంగారంపై పెట్టుబడిని మించిన సేఫ్ గేమ్ లేదన్న అభిప్రాయానికి వస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, జియోపాలిటికల్ ఉద్రిక్తతలు అన్నీ కలిపి బంగారాన్ని మరింత విలువైన ఆస్తిగా మార్చాయి. గత కొన్నినెలలుగా ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు రిస్కీ ఆస్తుల కంటే సురక్షితమైన పెట్టుబడులను ఆశ్రయిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు కూడా బంగారం ధరలను పెంచుతున్నాయి. వడ్డీ రేట్లు తగ్గినప్పుడు డాలర్ బలహీనమవుతుంది. బంగారం ఎక్కువగా డాలర్‌లోనే ట్రేడ్ అవుతుంది కాబట్టి, పెట్టుబడికి సరైన మార్గంగా కనిపిస్తుంది. ప్రపంచ రాజకీయాలు అనిశ్చితంగా మారిన ప్రతిసారి పెట్టుబడిదారులు స్టాక్స్, క్రిప్టో కరెన్సీల నుండి బయటకు వచ్చి బంగారం వైపు మారడం సహజం. కరెన్సీ విలువలు పడిపోయినా, బంగారం విలువ సాధారణంగా పెరుగుతుంది. ఈ ఏడాది కూడా అదే జరిగింది. ప్రపంచంలో రెండవ అతి పెద్ద బంగారం వినియోగదారుగా భారత్‌లో నిత్యం పండుగలు, వివాహాలు, సాంప్రదాయ అలవాట్ల వల్ల బంగారానికి డిమాండ్ ఎక్కువగానే ఉంటుంది. భవిష్యత్తులో బంగారం ధరలు పెరుగుతాయన్న వార్తలు రావడంతో, ఈ ఏడాది ఆరంభం నుంచే చాలా మంది కొనుగోళ్లు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆదాయాలు పెరగడం వల్ల కూడా బంగారం కొనుగోలు పెరిగింది. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) కూడా తన గోల్డ్ రిజర్వ్‌లను పెంచుతోంది. ఈ అన్ని అంశాలు కలిపి దేశీయ మార్కెట్‌లో బంగారం కొరతను సృష్టించాయి, దాంతో ధరలు రికార్డు స్థాయికి చేరాయి.

## లాభాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్

అంతర్జాతీయ అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ, మన దేశంలో స్టాక్ మార్కెట్లు ఈవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ)లో 30 బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ 710.70 పాయింట్లు మెరుగుపడి, 82,500.82 పాయింట్ల వద్ద ముగిసింది. వారం ప్రారంభంలో (అక్టోబర్ 6న) సెన్సెక్స్ 81,790.12 పాయింట్ల వద్ద మొదలైంది. వారాంతపు లావాదేవీలు తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి అమ్మకాల ఒత్తిడి పెరిగినప్పటికీ, స్వదేశీ మదుపరులు ఆదుకున్నారు. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)లో నిఫ్టీ కూడా ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొంది. ఈవారం 25,077.65 పాయింట్లతో మొదలైన నిఫ్టీ, శుక్రవారం (అక్టోబర్ 10) 25,285.35 పాయింట్ల వద్ద ముగిసింది. అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ స్వల్ప లాభాలను పోగు చేసుకోవడంతో, వచ్చే వారం లావాదేవీలు కూడా ఇదే రీతిలో సాగుతాయన్న ఆశాభావం వ్యక్తమవుతున్నది. ఇటీవల కొంతకాలంగా మార్కెట్లు తీవ్రమైన ఒడిదుడుకులు లేకుండా స్థిరంగా సాగుతున్నాయి. ఈనెల మెరుగైన ఫలితాలే కనిపించడం ఇందుకు ఉదాహరణ. ఐటి, మెటల్ రంగాలకు చెందిన స్టాక్స్ లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. విదేశీ పెట్టుబడిదారుల నుంచి ప్రగతిశీల కొనుగోళ్లు నమోదుకావడం విశేషం. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించనున్నదన్న వార్తలు నిజమైతే, గ్లోబల్ మార్కెట్‌లో లిక్విడిటీ మెరుగవుతుంది. మార్కెట్లకు సానుకూల మద్దతు లభిస్తుంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, వచ్చే వారం స్టాక్ మార్కెట్లు స్థిరమైన ప్రస్థానాన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.

## టెక్ పరిశ్రమలో 'నిశ్శబ్ద' తొలగింపులు!

దేశ టెక్ పరిశ్రమలో లేఆఫ్‌ల సీజన్ నడుస్తున్నట్టు కనిపిస్తున్నది. వివిధ కంపెనీలు నిశ్శబ్ద తొలగింపు ప్రక్రియను కొనసాగిస్తున్నాయి. ఈ సంవత్సరం చివరి నాటికి 50 వేలు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు నేరుగా లేదా పరోక్షంగా ఈ ఒరవడి కారణంగా ప్రభావితులయ్యే అవకాశముంది. కంపెనీలు అధికారికంగా ఉద్యోగులను తొలగించడాన్ని ప్రకటించకుండా, కొందరు ఉద్యోగులను ప్రేరేపించడం, రాజీనామా చేయమని అడగడం, లేదా కొత్త పాత్రల్లో మార్చడం ద్వారా ఉద్యోగాలను తగ్గించే విధానాన్నే 'నిశ్శబ్ద తొలగింపు'గా పేర్కొంటారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఈ సంవత్సరం జులైలో ప్రకటించిన 2 శాతం, అంటే సుమారు 12 వేల మంది ఉద్యోగుల తొలగింపు వార్త చాలా మందికి ఆశ్చర్యంగా అనిపించింది. టిసిఎస్ వంటి పెద్ద కంపెనీ సహజంగా ఉద్యోగ భద్రతపై ఎక్కువ దృష్టి కేటాయించినప్పటికీ, ఈ కొత్త నిశ్శబ్ద తొలగింపు విధానం, ఇతర పెద్ద, మధ్య తరహా టెక్ సేవల సంస్థల్లో కూడా అనుసరిస్తున్నారు. అనేక కంపెనీలు ఉద్యోగులను అధికారికంగా తొలగించకుండా, వారు రాజీనామా చేసే పరిస్థితులు సృష్టించి, తొలగించడం కొత్త ట్రెండ్‌గా మారింది. ఇలాంటి నిశ్శబ్ద తొలగింపుల ప్రభావం మూలంగా ఉద్యోగులు తీవ్ర అభద్రతా భావానికి గురవుతున్నారు. దీనితో వారు సాంకేతిక, మానసిక ఒత్తిడికి గురై, పనిపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ వంటి దిగ్గజ ఐటి కంపెనీలు తమతమ ప్రాజెక్టు అవసరాలు, ఖర్చుల నియంత్రణ




వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని నిశ్శబ్ద తొలగింపు విధానాన్ని అనుసరిస్తున్నాయని ఇటీవలి పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. కొన్ని పెద్ద కంపెనీలు అధికారిక ఉద్యోగ తొలగింపుల రౌండ్‌ను అనుసరించకుండా, పనితీరు ఆధారంగా తొలగింపులు, స్వచ్ఛంద విభజన, ప్రాజెక్ట్ రీఅసైన్‌మెంట్ ద్వారా ఉద్యోగులను పింక్ కార్డులు ఇస్తున్నాయి. మొత్తం మీద నిశ్శబ్ద తొలగింపుల ప్రక్రియ టెక్ పరిశ్రమ ఉద్యోగులను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నది. ఎప్పుడు ఉద్యోగం ఉంటుందో, ఎప్పుడు ఇంటిదారి పట్టాల్సి వస్తుందో తెలియని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వచ్చే ఏడాది వరకూ ఈ ఒరవడి కొనసాగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సిపిఐలో 40కుటుంబాలు చేరిక

### పేదల సంక్షేమమే సిపిఐ ఎజెండా

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** లక్ష్మీ దేవిపల్లి మండలం ఉమ్మడి బంగారు చెలక గ్రామపంచాయితీ పరిధిలోని లక్ష్మీ పురం గ్రామపంచాయితీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 40 కుటుంబాలు వారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా సమక్ష్యంలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆర్లగండి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీ పురం పంచాయితీ మాజీ సర్పంచ్ బాడిశ మోహన్ రావు, గ్రామపెద్దలు శంకర్, తాటి రాంబాబు, గోపాల్, సూర్యప్రకాశ్, నరేష్ తదితరులకు ఎర్రజెండా కప్పి పార్టీలోనికి పాషా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారు మూల ఏజెన్సీలో నివశిస్తున్న ఆదివాసీ కుటుంబాల వారికి సిపిఐ అండని, వారికి తరుపున అండగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా కృషి చేస్తుందని చెప్పారు. సిపిఐ పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉండదని, పేదలు ఏ మారుమూల నివశించిన వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎంఎల్‌ఏ కూనంనేని ఏజెన్సీ గ్రామాలపై దృష్టి సారించి అభివృద్ధి బాటలు వేస్తున్నారని చెప్పారు. గత నాయకులు మారుమూల పల్లెలను కనీసం పట్టించుకోలేదని, అందుకే ఏజెన్సీ ప్రజలు సిపిఐ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దీటి లక్ష్మీ పతి, మండల నాయకులు దార శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, పారిపర్తి రాజు, జోగా రాజబాబు, రామస్వామి, పుల్లయ్య, కార్తీక్, నవీన్, మోహన్, ముత్తయ్య, రాజు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక, మొరానికి అనుమతులిచ్చి ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇసుక, మొరంకు అనుమతులు ఇచ్చి ధరలు పెరగకుండా చూడాలని ప్రభుత్వం చూడాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిరిసిల్ల ఏఐటియుసి కార్మిక భవనంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మొరం నిత్యం అందక, ఇసుక మొరం తరలించే వాహనాలను మైనింగ్ అధికారులు అనుమతుల పేరుతో సీజ్ చేయడంతో విపరీతమైన ధరలు పెరిగి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మోయలేని పెనుభారంగా మారిందన్నారు. 5 లక్షలతో ఇంటి నిర్మాణం చేయలేని పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ఆర్ డిఓ, తాసిల్దార్‌లు ఈ విషయంపై తక్షణమే స్పందించి ప్రతిరోజు పర్మిషన్ ఇవ్వాలన్నారు. అడ్డాల వద్ద భవన నిర్మాణ కార్మికులకు పని దొరికేలా చూడాలని 3నెలలుగా ఇసుక, మొరం లేక కార్మికులు పస్తులు వుండే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, శ్రీరాముల నర్సయ్య, చేరాల రవి, పెంట అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.




## రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్న కుట్రలను బిసిలు తిప్పికొట్టాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా, ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు చట్టాన్ని ఆమోదించకుండా మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యహరించడం వల్లనే రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల ప్రక్రియలో అనేక ఆటంకాలు కలుగుతున్నాయనీ బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ పోచమైదాన్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్రాములు, జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బిసి చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించవలసిన బిసి ప్రధాన మంత్రిని అంటున్న మోడి బిసిల ఎడల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగానే తెలంగాణలో బిసిలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయన్నారు. బిసిల రిజర్వేషన్లు అమలు జరగాలంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ఒక్కటే మార్గమని, ఎందరో న్యాయకోవిదులు నిపుణులు చెప్పుతున్నా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్డినెన్స్ అని ఒకసారి, జీవో అని ఒకసారి కాలయాపన చేస్తూ స్థానిక సంస్థల ఎన్నిక ల్లో రిజర్వేషన్ల జిఒ మీద అగ్రకులాలు న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశాలు కల్పించేలా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా బిసి రిజర్వేషన్లు సాధించడానికి అన్ని రాజకీయ పార్టీలను బిసి సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ ద్వారా బలమైన ఉద్యమాన్ని నిర్మించి మోదీ ప్రభుత్వం బిసి చట్టాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ , జిల్లా నాయకులు పరికరాల రమేష్, గంగాధరీ జగదీష్, ఓదెల భద్రయ్య, రామకృష్ణ, చంద్రశేఖర్, సయ్యద్ యాకూబ్, ఎండి సద్దాం హుస్సేన్, ఎండి షఫీ, లావుద్య దస్రూ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్




**ప్రజాపక్షం/మంగపేట/ఏటూరునాగారం :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వెల్దండి కొమురయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి మండల మహసభలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ హాజరై మాట్లాడుతూ, కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తూ అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మికులకు అనుకూలమైన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 కోడ్స్‌గా చట్టాలను కుదించడం జరిగినది అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని యథావిధిగా 44 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు 26000 వేల రూపాయలు చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రజాప్రతినిధులకు వారికి ఇష్టం వచ్చినట్లుగా వేతనాలు పెంచుకోవడం, జీవితాంతం పెన్షన్ పొందే అవకాశం ఉంటుంది కానీ జీవితాంతం పనిచేసే కార్మికులకైనా ఉద్యోగులకైనా పెన్షన్ పొందే అవకాశం మాత్రం లేకపోవడం చాలా అన్యాయం అన్నారు. అందుకే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా స్కీం వర్కర్స్ అయిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ కు అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు లేవు ఉద్యోగ భద్రత కూడా లేదు అన్నారు. ఇక జిల్లా వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ భవణ నిర్మాణ ట్రాక్టర్ డ్రైవర్స్ అందరికీ సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటిత రంగంలో పనిచేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు మార్కెట్ హమాలీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రతీ ఒక్కరికీ ఈఎస్ఐ పిఎఫ్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని కోరారు. టెస్టుల పేరుతోని భవణ నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాలు ఇంకా అనేక సమస్యల్ని పరిష్కరించడానికి జిల్లాలోని ప్రతీ రంగంలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరూ సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యండి నాసర్, ఏఐటియుసి నాయకులు వెల్దండి కొమురయ్య, పోరెడ్డి ప్రమీల, భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలం కొండయ్య, బిక్షపతి, రమేష్, రవి, శ్రీధర్, జగదీష్, బుచ్చవ్వ, రాజు, మున్నీ, గంగ, సమ్మయ్య, సమ్మక్క, వెంకటమ్మ, సత్యమ్మ, లక్ష్మి, సారలమ్మ, భానుమతి, చిన్నమ్మ పాల్గొన్నారు.

## కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించండి : ఎఐటియుసి




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి సి అండ్ ఎండిని కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయలు. సింగరేణి కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంస్థ సి అండ్ ఎండి బలరాం నాయక్ ను, డైరెక్టర్ ఫా గౌతం పోట్రును కలవడం జరిగిందని సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామ య్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు పేర్కొన్నారు. శనివా రం హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో సంస్థ అధికారులను కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మాట్లాడడం జరిగిందని, ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌కి సంబంధించిన మెడికల్ ఫిట్ ఐన కా ర్మికుల పిల్లలకు వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇస్తామని తెలిపారని, అదేవిధంగా మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. మారుపేర్ల సమస్య మీద సానుకూలంగా స్పం దించారని, ట్రాన్స్‌పర్‌ల గురించి అడుగగా మ్యూచువల్ ట్రాన్స్‌పర్ లైతే వెంటనే పరిష్కారం చేస్తామన్నారని వారు తెలిపారు. అదేవిధం గా మిగతా ట్రాన్స్‌పర్‌ల విషయంలో మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ప్రకారం చేస్తామని అన్నారని, క్లర్కులకు సంబంధించిన రిక్రూట్మెంట్ పరీక్ష పెట్టి త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ మెడికల్ అన్ ఫిట్ ఐతే సర్ఫేస్ లో సూటబుల్ జాబు ఇస్తామని, తొందరలో దీనిపై సర్క్యులర్ రిలీజ్ చేస్తామని తెలిపారని వారు పేర్కొన్నారు. డిస్మిస్ ఐన కార్మికులకు ఒక అవకాశంగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. కార్మికుల సమస్యల పైన సానుకూలంగా స్పందించారని,త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని సి అండ్ ఎండి, డైరెక్టర్ ఫాలు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## చేవెళ్ల కోర్టుకు హాజరైన సిపిఐ నాయకులు

### భూ పోరాటం వర్ధిల్లాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**ప్రజాపక్షం/షాబాద్:** భూ పోరాటం వర్ధిల్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని కోర్టుకు సిపిఐ నాయకులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. చేవెళ్ల మండల కేంద్రంలోని సర్వే నెం. 75లో ఇండ్లు లేని నిరు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత మూడు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వం కనికరించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయమై భూ పోరాటం చేస్తే పోలీస్ అధికారులు అరెస్టు చేసి కేసులు పెట్టి కోర్టుకు లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు సిపిఐ పార్టీ పేదల పక్షాణ నిరంతరం భూ పోరాటం చేస్తుందని చెప్పారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సర్వే నెం. 75లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జ్ రామస్వామి,వివిధ మండలాల కార్యదర్శులు సత్తిరెడ్డి, శ్రీనివాస్, సీనియర్ నాయకులు వడ్ల సత్యనారాయణ, సుధాకర్ గౌడ్, నరేష్, కృష్ణగౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## ఫీజులు తగ్గించకపోతే ఆందోళన

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కెయు పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తక్షణమే తగ్గించాలని పిఐఎఫ్‌జిల్లా నాయకులు పాలక పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు ఆఫీస్ సమీపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025–26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను



ప్రభుత్వం భారీగా పెంచి, పేద విద్యార్థులపై భారాన్ని మోపిందన్నారు. తక్షణమే పెంచిన ఫీజులను తక్షణమే తగ్గించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలక మహేష్, వినయ్, కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రారంభం

కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం / జనగామ:** వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటి పారుదల సౌకర్యాల మెరుగు, రైతులకు సులభతరమైన రుణాల కల్పన లక్ష్యంగా తీసుకొచ్చిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. దేశంలోని 100 జిల్లాలో ఈ పథకానికి ఎంపిక చేయగా తెలంగాణ నుండి జనగామ జిల్లా ఎంపికైంది. శనివారం ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభించగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో పాటు పలువురు అధికారులు, అనుబంధ శాఖ అధికారులు, పిఎసిఎస్ చైర్మన్లు పాల్గొని వీక్షించారు. ధన్ ధాన్య కృషి యోజన పథకం గురించి ప్రధానమంత్రి సుదీర్ఘంగా వివరించారు. ప్రజలు వీక్షించేందుకు జనగామ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్కీన్ ఏర్పాటు చేశారు. వ్యవసాయ రంగం, దాని అనుబంద రంగాల అభివృద్ధి, నీటి వనరుల పెంపుపై వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిఈఓ, అయిల్ ఫెడ్ అధికారులు, పిఎసిఎస్, ఎఎంసి ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఐకేపి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పప్పు ధాన్యాల సాగు రైతులకు లాభదాయకం : ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పప్పు ధాన్యాల సాగు రైతులకు లాభదాయకమని, ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పప్పు ధాన్యాల సాగు రైతులకు లాభదాయకం అని, దేశ ఆహార భద్రతకు దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వం రైతుల ఆదాయం పెంచే దిశగా ఈ యోజనను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. రైతులు ఆధునిక పద్ధతులు, మట్టి పరీక్షలు, నీటి సంరక్షణ పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖాధికారులు, రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానసిక ప్రథమ చికిత్సలో సైకాలజిస్టుల ప్రపంచ రికార్డు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మనో జాగృతి సంస్థ 101 మంది సైకాలజిస్టు నిపుణులతో కౌన్సిలింగ్‌లో ప్రాథమిక చికిత్స అనేటువంటి వినూత్నమైన ప్రయత్నం చేసి మానసిక తత్వవేత్త చే ట్రైనింగ్ ఇచ్చి ఒకేసారి 200 విద్యార్థులకు వారు వారి విద్యార్థి దశలో ఎదుర్కొనే సమస్యలపై చక్కని ఉదాహరణలతో సైన్సును జోడిస్తూ జీవితంలో ఉపయోగపడు విషయాలు చర్చిస్తూ వాటిని అధిగమించే పద్ధతులను, ధైర్య సాహసాలను ఏ విధంగా పెంచుకోవాలి తదితర విషయాలు తెలిపి ప్రముఖ మానసిక తత్వవేత్తలచే అతి పెద్ద ప్రపంచ రికార్డును సృష్టించారు. హైదరాబాదులో గల యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 200మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఫీషియల్ రికార్డ్స్ ఆఫీసర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ షరీఫ్ హనీష్, అతిథులు ఫౌండర్ ఆఫ్ ఆశ ద హోప్కామేశ్వరి డాక్టర్ ఆశ, యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ యూనిసెన్ స్కూల్ చైర్మన్ గీత చల్ల మనో జాగృతి ఫౌండర్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. సైకాలజిస్టులు చేసిన ఈ ప్రత్యేకమైన కార్యక్రమానికి హనుమకొండ నుండి గంగిశెట్టి శ్రీవిద్యను ఒక అసోసియేట్ రిహాబిటేషనల్ సైకాలజిస్ట్ గా పాల్గొన్నందుకు ప్రశంసా పత్రం అందజేసినారు. ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా ఇలాంటి అద్భుతమైన కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో గర్విస్తున్నానని వారు తెలిపారు.

## జవాబుదారీతనానికి ఒక బలమైన సాధనం ఆర్‌టిఐ చట్టం

ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జవాబుదారీతనానికి ఒక బలమైన సాధనంగా సమాచార హక్కు చట్టం పనిచే స్తుందని భూపా లపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం వారోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ఆర్టిఐ అనేది ప్రజాస్వామ్య భారతదేశంలో పారదర్శకత, జవాబుదారీతనానికి ఒక బలమైన సాదనం అని అన్నారు. ఈ చట్టం ప్రజలకు తమ హక్కులను తెలుసుకునే, ప్రభుత్వ విధానాల గురించి సమాచారం పొందే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఇది ప్రజల సాధికారతకు, ప్రభుత్వంలో విశ్వాసాన్ని పెంపొందించడానికి ఒక మైలురా యిగా నిలుస్తుందని తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో ఈ చట్టాన్ని అమలు చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటుజిఎం కవీంద్ర, ఏజిఎం (సివిల్) రవికుమార్, డిజిఎం ఫైనాన్స్ పి.రాజేశ్వర్, ఏజిఎం (ఈఅండ్ఎం) మాల ఎర్రన్న, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పర్చేస్ అధికారి ప్రదీప్, ఎస్టేట్ అధికారి, కార్తీక్, డివైపియం గుండు రాజు, పర్సనల్ ఆఫీసర్, విశ్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికీ ప్రణాళిక ఉంటేనే అభివృద్ధి సాధ్యం

మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు:** గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న వెజ్, నాజ్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థల చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరునాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లెటూరుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్‌గా, 5మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఏటూరునాగారం కేంద్రంగా ఉండడంతో చుట్టుప్రక్కల గ్రామాల నుండి అనేక మంది ప్రజలు తమ రోజు వారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏటూరునాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని, ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణాశాఖ మంత్రితో చర్చించి ఏటూరునాగారం ప్రాంతంలో బస్‌డిపో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం బస్సులు ములుగు ప్రాంతానికి వచ్చి హన్మకొండకు తిరుగు ప్రయాణం అవుతాయని, ఏటూరునాగారంలో బస్ డిపో నిర్మానం చేయడం ద్వారా ప్రతి బస్సు ఏటూరునాగారం రావడం ద్వారా చుట్టుప్రక్కల ఉన్న ఐదు మండలాలకు ఇక్కడి ప్రజలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరునాగారం నుండి గోదావరి నది వరకు, రెండున్నర కోట్ల రూపాయలతో సిసి రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరునాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటూరునాగారంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించిన నిర్మాణ పనులకు ఈ రోజు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీరాజ్ ఇఇ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం:**నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. శనివారం తాడ్వా యి మండలంలోని కొండపర్తి క్రాస్ చెన్నాపురం తోగు వద్ద రూ.3లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద రూ.3లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చెన్నాపురం తోగు గుత్తికోయగూడెం రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉండడం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అయినప్పటికి గుత్తికోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికి సోలార్‌లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తికోయ హాబిటేషన్‌లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవ్‌రాజ్, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పద్ధతిలోనే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఎన్నిక

అభిప్రాయ సేకరణలో ఎఐసిసి అబ్జర్వర్లు



**ప్రజాపక్షం / జనగామ :**ప్రజాస్వామ్య పద్ధతిలోనే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపిక ఉంటుందని ఎఐసిసి అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టిపిసిసి అబ్జర్వర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎండి ఆవేజ్, శ్రీకాంత్ యాదవ్, జువ్వాడి ఇంద్ర అన్నారు. జనగామ జిల్లా అధ్యక్షుడి ఎన్నికకు కసరత్తు ప్రారంభించారు. శనివారం పార్టీ శ్రేణుల అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో దరఖాస్తు ఫారం విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గెల సూచనల మేరకు కింది స్థాయిలో జిల్లా అధ్యక్షుల ఎన్నిక జరుగుతుందన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ థీమ్‌లో భాగంగా టిపిసిసి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడి ఎంపిక కోసం ఇక్కడకు రావడం జరిగిందన్నారు. పారదర్శకంగా అభిప్రాయ సేకరణ జరుగుతుందని, కింది స్థాయిలో డైరెక్టర్లు, బ్లాక్ కాంగ్రెస్, కాంగ్రెస్, మార్కెట్ ఛైర్మన్, డైరెక్టర్ అనుబంధ ప్రజా సంఘాల వారి అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలోని నాయకులు, కార్యకర్తల నుండి వచ్చిన అభిప్రాయలను రాష్ట్ర పార్టీకి అందజేస్తామని, ఎవరి పట్ల ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేశారనే విషయాన్ని రాతపూర్వకంగా తెలియజేస్తామన్నారు. ఇందులో ఎలాంటి లోటు పాట్లు ఉండవన్నారు. ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారా ఎంపిక చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. ఏఐసిసి అబ్జర్వర్లు తెలంఅణలోని అన్ని జిల్లాల్లో పర్యటించి నాయకులతో నేరుగా మాట్లాడడం జరుగుతుందన్నారు. అబ్జర్వర్లతో ప్రస్తుత నాయకత్వం పట్ల ఎలాంటి సమస్యలు ఉన్నా చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సైతం అధికారికంగా తన అధ్యక్ష పదవి కోసం ఎఐసిసి, టిపిసిసి అబ్జర్వర్లు ధరఖాస్తు ఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జువాడి ఇందిర రావు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మేడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంగం నర్సింహ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, ఆయా మండలా అధ్యక్షులు, పిఎసిఎస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, దేవస్థాన కమిటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లీ దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం ఆమె చిత్రపటానికి భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దొంతి కాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ్ చందర్ నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లాభదాయకమైన సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచన



**ప్రజాపక్షం/ వరంగల్ :** గీసుగొండ మండలం కొనాయమాకుల రైతువేదికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం చేయ్యడం జరిగింది. ఈ ప్రత్యేక్ష ప్రసర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆధునిక లాభందాయకమైన సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. అధికారుల సూచనలతో రైతులు అన్ని రకాల మెలకువలు పాటించి నాణ్యమైన పంటల దిగబడులను సాధించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డివిఏహెచ్ఓ డాక్టర్ ఎం.బాలకృష్ణ, డిహెచ్ఎస్ఓ శ్రీనివాస రావు, డిసిఓ నీరజ, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత,ఆర్ఎఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ మధు, ఎడిఎ వర్ధన్నపేట నర్సింగం, గీసుగొండ తహసీల్దార్, ఎంపిఒ, అన్ని మండలాల వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన అధికారులు, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ధన్ ధాన్య కృషి యోజన పథకం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి




**ప్రజాపక్షం/ జనగామ:** ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం పేరుకే తప్ప దీని వలన రైతులకు, ప్రాంతానికి ఒరిగేది ఏమీ లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కలెక్టరేట్ వెలపల విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతులకు ఏ విధంగా ఉపయోగపడడం లేదన్నారు. కేంద్రం ఇవ్వాల్సిన ఫసల్ బీమా లేదని, రైతులకు ఇస్తున్న రెండు వేల ఆర్థిక సహాయం విషయంలోనూ ఫ్రీజింగ్ పెట్టారని, పంటల నష్టపరిహారానికి సంబంధిం క్లారిటీ లేదన్నారు. ధన్ ధాన్య కృషి యోజన పథకానికి జనగామ జిల్లా ఎంపిక కావడం మంచిదే అయినా ఏడాదికి 32 కోట్ల రూపాయలు మాత్రమే అదనంగా సమకూరుతాయన్నారు. అవి కూడా ఇతర రంగాల నుండి తీసి ఈ పథకానికి కేటాస్తారన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతు బంధు, రైతు బీమా పథకాలు కెసిఆర్ సారధ్యంలో అమలయ్యాయన్నారు. ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానిదని వివరించారు. రైతు బంధు, రైతు బీమాకు మించిన పథకం ధన్ ధాన్య కృషి యోజన పథకం కాదన్నారు. జిల్లాల వారిగా ఎన్ని నిధులు వస్తాయనేది ప్రధానమంత్రి క్లారిటీగా చెప్పలేదన్నారు. బ్యాంక్ రుణాలు ఇచ్చి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తూ వడ్డీని ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. పంట నష్టం పరిహారానికే మోక్షం లేదన్నారు. గ్రామం, మండలం, జిల్లా వారిగా రైతులు తమ పంటను భీమా చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బిజెపి తీసుకొస్తున్న పథకాల్లో అనేక చిక్కులు ఉన్నాయని, పథకాలు ప్రవేశపెట్టడం తప్ప వాటి అమలు తీరు సరిగా లేదన్నారు. ధన్ ధాన్య కృషి యోజన పథకం కూడా అలాంటిదేనన్నారు. రైతులకు ఈ పథకం ద్వారా కొత్తగా ఒరిగేది ఏమీ లేదని మండిపడ్డారు.

## రాష్ట్ర మహాసభలకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు




**ప్రజాపక్షం/ వరంగల్ :** తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు హైదరాబాదులోని మహతినగర్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈ రాష్ట్ర మహాసభలకు వరంగల్ ఉద్యమం బ్రాంచ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బయలుదేరి వెళ్లారు. తొలుత ఈ మహాసభలకు వెళ్లే బస్సు జెండాను ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ సలహాదారులు డి రాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కర్స్ మహాసభకు హాజరవుతున్నారని, అందులో భాగంగానే వరంగల్ ఎంజిఎం హాస్పటల్ నుండి మహాసభలకు బయలుదేరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం హాస్పిటల్ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సుధాపెల్లి కుమారస్వామి, సునీత, శాంత, కోశాధికారి మంద సంజీవ, యాదమ్మ, స్వరూప, సూరమ్మ, వనజ, యాదమ్మ లావణ్య, ఆడెపు రమేష్, బాబు, మల్లేశం, రాజమ్మ దేవి, సరోజన, నాగమణి, రమాదేవి, రమాదేవి, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు హక్కులను సాధించుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**బాలికలకు, వారి హక్కులకు ఎంతో ప్రాధాన్యత ఉందని, వారి హక్కుల గురించి తెలుసుకొని వాటిని సాధించుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం స్థానిక జంగేడు కే.జి.బి.వి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా జడ్జి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులను గురించి విద్యార్థినులు తెలుసుకోవాలని, వాటిని సాధించుకోవాలని సూచించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను స్త్రీలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. బాలికలు నేడు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని, సక్సెస్ స్టోరీలను సెలెబ్రేట్ చేసుకునే స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల పాల్గొని మాట్లాడుతూ, సమాజంలో పాతుకుపోయి ఉన్నటువంటి దురాచారాలను అధిగమించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి బోర్డు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నూట నలభై మంది విద్యార్థినులకు జడ్జిల చేతుల మీదుగా ప్యాడ్‌లు, కంపాక్స్ బాక్సులు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రవణ్ రావు, న్యాయవాది మంగళపల్లి రాజ్ కుమార్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరి, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టానికి జీవం పోయండి



**ప్రజాపక్షం/హనుమకొండ :** గత ప్రభుత్వం నిర్వాకం ఫలితంగా రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలు నీరుకారి పోయిందని, ప్రజా పాలన పేరుతో ఏర్పడిన నూతన ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా జవాబుదారుతనంతో సేవలు అందించడానికి వీలుగా వెంటనే తగు చర్యలు చేపట్టాలని స.హ. చట్టం నాయకులు డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హన్మకొండ లోక్ సత్తా కార్యాలయంలో కేకు కత్తిరించారు. లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర ముఖ్య సలహా దారులు డాక్టర్ పర్చా కోదండ రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన చర్చా గోష్టి లో పలువురు స.హ.చట్టం ఉద్యమకారులు పాల్గొని తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ.. చట్టం అమలును బలోపేతం చేయడానికి నూతనంగా ప్రభుత్వంచే నియమించబడిన సమాచార కమిషనర్లు కృషి చేయాలని కోరారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్లు అవార్డులు పొందడంలో గల హేతుబద్ధతను ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స.హ. చట్టం ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. సహ చట్టం ఉద్యమ నాయకులు కామిడీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ... లోక్సత్తా ఉద్యమ సంస్థ కృషితో ఆవిర్భవించిన ఈ చట్టాన్ని వజ్రాయుధం లాగా ఉపయోగించుకొని ప్రజలు లబ్ధి పొందాలని సూచించారు. యునైటెడ్ ఫోరం ఫర్ క్యాంపెయిన్ ఆర్.టి.ఐ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గూడూరు స్వామి రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులు చట్టం ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలని, లేనియెడల చట్టంలో పేర్కొన్నబడిన శిక్షలను సమాచార కమిషనర్లు విచారించి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం కోసం ప్రకాష్ , చంద్రశేఖర్, చైతన్య రెడ్డి, కృష్ణమూర్తి, అమ్మ సురేందర్, ఎర్రం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన : కట్ల రంగారావు

ప్రజాపక్షం/వైరా: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు కె.మహేందర్ ఖమ్మం వచ్చారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కలిసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి ముఖ్య అనుచరులు కట్ల రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో గల సొసైటీ కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ సంధర్శించారు. ఈ సంధర్భంగా రైతుల వద్ద నుండి పాల సేకరణ కేంద్రం, విజయ డైరీ కేంద్రం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కలెక్టర్‌కు వివరించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రసిడెంట్ కాంపల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, సిఈఓ లక్ష్మినారాయణ, లక్ష్మి, ఆర్ఐ. నలీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం కార్పోషన్ పరిధిలో కళ్యాణలక్ష్మి పథకం క్రింద లబ్దిదారులకు మంజూరైన చెక్కులను మేయర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని 51, 58 డివిజన్లలో లబ్దిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులను మేయర్ పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ పేదింట ఆడపిల్లల పెళ్లి భారం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే వారికి కూడా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఖమ్మం నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, జివోలు తదితరులు పాల్గొన్నారు.

## సుర్దేపల్లి స్కూల్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రస్తుతం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న టి. లక్ష్మణ్‌రావును సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారిణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణ్‌రావు తన హెడ్ క్వార్టర్ వదిలి కొణిజర్ల సమీపంలోని బాణ సంచా దుకాణానికి వెళ్లి మరి కొంత మందితో కలిసి దుకాణదారునితో ఘర్షణ పడడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించి సిసి టివి కెమెరాలను ధ్వంసం చేసిన ఆరోపణలపై కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో లక్ష్మణ్‌రావుపై క్రిమినల్ కేసు నమోదైనట్లు జిల్లా విద్యాధికారిణి తెలిపారు. సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్దంగా ప్రవర్తించినందుకు తన చట్టబద్ధమైన విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, శాఖ ప్రతిష్టను భంగపరిచే చర్యల వల్ల లక్ష్మణ్‌రావును సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో జిల్లా విద్యాధికారిణి తెలిపారు.

## సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/ములకలపల్లి: పత్తి పంట పండే మండలాల్లో రైతాంగానికి అందుబాటులో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సిసిఐ నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం ములకలపల్లి మండల తెలంగాణ రైతు సంఘం కమిటీ లక్ష్మి నరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2025, 26 సంవత్సరానికి గాను సిసిఐ 8110 రూపాయలు క్వింటాకి మద్దతు ధర నిర్ణయించిందని, నేడు పత్తి సీజన్ వచ్చే సరికి రూ 6వేల నుండి 7 వేల మధ్యలో కొనుగోలు చేస్తున్నారని, ఇది రైతాంగానికి దగా చేయడం తప్ప మరొకటి కాదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు 11,500గిట్టుబాటు ధర కల్పించవలసిన ఉండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం 8110 రూపాయలకు గిట్టుబాటు ధర కల్పించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. రైతు కష్టాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని దీనిపై దేశ వ్యాప్త పోరాటాలకు రైతాంగం సన్నద్ధమవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, బైరు ప్రసాద్, కుంజ రామ్మూర్తి, గద్దం వెంకటేశ్వర్లు, శ్రీదేవి, హేమాని, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలి

బిఇఎఫ్ఐ సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఉమ్మినేని కోటయ్య తెలిపారు. శనివారం ఖమ్మం డిసిసిబి ప్రధాన కార్యాలయంలో డిసిసిబి ఉద్యోగుల అసోసియేషన్ (బిఈఎఫ్ఐ) సర్వసభ్య సమావేశం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఉమ్మినేని కోటయ్య మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని తెలిపారు.అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సుందర్‌రావు, మాజీ అధ్యక్షులు రావు,సుబ్రహ్మణ్యం, బిఈఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులు ఎంపి చౌదరి, నాదం, మహిళా ఉద్యోగులు శ్రీవాణి, కవిత, నల్లగొండ జిల్లా నాయకులు రవి, ఖమ్మం జిల్లా నాయకులు రవి, అశోక్, రాంబాబు, పర్వతాలు, జానిమియా పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై తగ్గేది లేదు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా అభివృద్ధి సంక్షేమ ఫథకాల అమలు పట్ల తగ్గేది లేదని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని ముజ్జుగూడెం లో గువ్వలగూడెంముజ్జుగూడెం వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడుకు, పైనంపల్లిలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల కు శనివారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు... ప్రజా ప్రభుత్వం ఏర్పడి నాటికి ఆర్థిక పరిస్థితి బాగలేదని అన్నారు. అభివృద్ధి సంక్షేమం పట్ల వెనక్కి తగ్గటం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితి నిబాగు చేస్తూ..అనేక సంఏమ పదకాలు అమలు చేసున్నట్టు తెలిపారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలలోనే అందించామన్నారు.రైతు భరోసా సహాయం 12 వేల కు పెంచినట్లు తెలిపారు. ఒకేసారి 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. 11 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్న ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ కూడ మొదటివిడత అందిచినట్లు తెలిపారు. రూ. 22. 500 వేల కోట్ల తో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను అందిస్తామని అన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వం ను, ప్రజలు ఆదరించి ప్రభుత్వం కు వెన్నంటి ఉండాలని మంత్రి అన్నారు. నేలకొండపల్లి కి చెందిన నాగామృత గ్రూప్2 ద్వారా ఎక్సైజ్ ఎస్సై గా ఉద్యోగం సాధించటం పట్ల అమెను అభినందించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, గోవిందరావు, భద్రయ్య, గూడవల్లి రాంబ్రహ్మం, జెర్రిపోతుల అంజినీ, నాగరాజు, లక్ష్మినర్సయ్య, కడియాల నరేష్, "గుండా బ్రహ్మం. జెర్రిపోతులు సత్యనారాయణ, నల్లాని మల్లిఖార్జున్ రావుపాల్గొన్నారు.

## నగరంలో యజ్ఞంలా పారిశుద్ధ్య పనులు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు ఈనెల 13 నుంచి 10 రోజుల పాటు యజ్ఞంలా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం నగరంలో శనివారం ఉదయం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి బైపాస్ రోడ్డు, సారధినగర్, ఎఫ్‌సిఐ గోడౌన్ రోడ్డులో కాలి నడకన తిరుగుతూ పర్యటించారు. రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్లు, చెత్త , పిచ్చిమొక్కలు , మట్టి పేరుకుపోయిన రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. నగరంలో చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్స్, జంక్షన్ నందు పేరుకుపోయిన మట్టిని శుభ్రపరిచే అధునీకమైన పవర్ స్వీపింగ్ యంత్రాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. నగర వ్యాప్తంగా పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసి మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టిని తొలగించాలన్నారు. కార్మికులు, జవాన్ వారీగా రోజుకు డివిజన్లలో ఏ ప్రాంతంలో ఎంత మేర రోడ్లు, కాలువలు శుభ్రం చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. మున్సిపల్ శాఖలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలన్నారు. అవసరమైన అదనపు కార్మికులు, జేసిబిలు, ట్రాక్టర్, స్వీపింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టి వెంటనే అక్కడి నుంచి తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలన్నారు. రోడ్ల మీద నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్‌పాత్‌లు, కూడళ్లు, డివైడర్లను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రధాన రహదారిపై ఎక్కడ గుంతలు లేకుండా అధునీక టెక్నాలజీని ఉపయోగించి నిర్దిష్టమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, గ్రీనరీ అధికారి రాధిక, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు, జవాన్లు, పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ప్రజాపక్షం/ఏన్కూరు: మండల పరిధిలోని నాచారం గ్రామంలో స్వయంభుగా వెలసిన అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు స్వ యంభు వెలసిన వెంకటేశ్వర స్వామి వారు గత 25 సంవత్సరాల క్రితం ఎలా వెలిశారు అనేది ఎమ్మెల్యే దంపతులకు వివరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు,ఏ బ్లాక్ అద్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరామ్ నాయక్, వైస్ చైర్మన్ మల్కం గంగులు, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఏంద్రాతి శ్రీను, పూర్ణకంటి మైసరావు, దళపతి భువనేశ్వర్ రాజు, భూక్య హరిలాల్, మాలోత్ నరసింహారావు, రవి, తాళ్లూరి నవీన్, నల్లమల శివకుమార్, గిదిగిరి సత్యనారాయణ, బొబ్బిలి,పాల్గొన్నారు.

## రూ.2.80 కోట్లతో ప్రధాన రహదారుల పునఃనిర్మాణం

సింగరేణి నిధులతో చేపట్టనున్న పనులు

ఫలించిన కూనంనేని కృషి



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రధాన రహదారులను పునఃనిర్మించాలని, మరమ్మత్తులు చేయాలని స్థానిక ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. సంగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో పలుమార్లు సమావేశమై రహదారుల సమస్యను వివరించడంతో నిర్మాణం చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు శనివారం పోస్టాఫీస్ రోడ్డు, సింగరేణి హాస్పట్ల్ రోడ్డు, బస్టాండ్ త్రిమాత టెంపుల్ రోడ్‌ను సింగరేణి, మున్సిపల్, విద్యుత్, భగీరధ శాఖల అధికారులతో కలిసి ఎంఎల్ఏ కూనంనేని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫిస్ సెంటర్ నుండి హేమచంద్రాపురం వరకు, సిం గరేణి ప్రధాన కార్యాలయం నుండి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదే విధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునఃనిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణం కోసం సంస్థ ద్వారా రూ.2.80 కోట్లు మంజూరు చేసింది. పనులువ కొద్దిరోజుల్లోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండ్ సెంటర్ నుండి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునఃనిర్మాణం, వెడల్పు, బస్టాండ్ గేట్ సెంటర్లో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. సంస్థ ద్వారా నిధులు రాబట్టేందుకు నాలుగు నెలలుగా కృషి జరుగుతోందని, యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగా నిధులు మంజూరైనట్లు చెప్పారు. రోడ్ల పరిశీలనలో కూనంనేని వెంట జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కమీనర్ సుజాత, సంగరేణి, ట్రాక్సో, మిషన్ భగీరథ అధికారులు సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, రంగస్వామి, సాయి, ఏఐటియూసి సిపిఐ, నాయకులు వంగ వెంకట్, రత్నకుమారి, ధర్మరాజు, ముడెత్తుల శ్రీనివాస్, నిర్మల, భాగ్యలక్ష్మి , అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ప్లాంటుకు గ్రీన్ సిగ్నల్

అధికారులతో సమీక్ష, ప్రైవేటు సంస్థతో సర్వే

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలో కాలం చెల్లిపోవటంతో కూల్చివేసిన ఓ అండ్ ఎం విద్యుత్ ప్లా ట్ స్థానంలో మరో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నూతన ప్లాంటు నిర్మాణానికి ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు. విద్యుత్ కేంద్రం నిర్మాణానికి కావలసిన, అందుబాటులో ఉన్న వనరులపై స్థానిక కేటిపిఎస్ గెస్ట్ హౌజ్‌లో సంభందిత అధికారులతో సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 450 ఎకరాల భూమిలో ప్లాంటు ఏర్పాటుకై అధ్యయనం చేయటానికి డిల్లీకి చెందిన ఓ ప్రవేటు సం స్థకు అప్పగించామన్నారు. దీని కోసం రూ. 4.50 లక్షల నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ప్లా ంటు నిర్మాణానికి కావలసిన రైల్వే ట్రాక్, బొగ్గు, నీరు, స్థలం, యాష్ పాండ్ తదితర అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ తరహా విద్యుత్ ప్లాంట్ మరో చోట ని ర్మాణం చేసిన ప్రభుత్వాని అదనపు భారం పడుతుందని, స్థల సేకరణ, నిర్వాసితులకు పరిహారం, ఉద్యోగాలు వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్న వనరులతో పాల్వంచలో నూతనంగా 800 మెగావాట్ల రెండు విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయొచ్చని అన్నారు. దీని కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కలను కలిసి పలుమార్లు వినతి పత్రాలను ఇచ్చామన్నారు. నా గెలుపులో ప్రధాన భూమిక పోషించిన పాల్వంచను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి శక్తివ ంచన లేకుండా కృషి చేస్తానని మరోమారు హామీ ఇచ్చారు. గతంలో కూల్చివేసిన ప్లాంటు 230 ఎకరాలలో నిర్మాణం జరిగిందని ప్రస్తుతం ఉన్నటువంటి 450 ఎకరాలకు తోడు మరో 50 ఎకరాల భూమి అవసరం ఉందని దానికి స్థల సేకరణ చేయాలని అధికారులను కోరారు. 1016 ఎకరాలలో ఉన్న యాష్ పాండు బూడిదతో నిండి ఉందని దానిలో బూడిదను తొలగించటానికి అధికారులు కృషి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.పాత ప్లాంటు తొలగించిన నేపద్యంలో సుమారు 2.500 ఉద్యోగులు బదిలీపై వెళ్ళారని కొత్త ప్లాంటు నిర్మాణంతో తిరిగి ఉద్యోగులతో కళకళలాడుతుందన్నారు. ఎర్త్ యూనివర్సిటీలో సుమారు 5000 మంది విద్యార్థులకు అవకాశం ఉం దని దాదాపు 250 నుండి 300 మంది వరకు ఉ పాధ్యాయులు ఉంటారని అన్నారు. ఇంతకు ము ందు స్థలం అవకాశం లేకుంటే విమానాశ్రయం ఏర్పాటుపై మరో చోట స్థల సేకరణకు ప్రతిపాదనలు చేశామన్నారు. ఎన్ఎండిసి పురుద్ధరణకు అధికారులతో చర్చించామన్నారు. గతంలో జరిగిన వాటికి నాపై బురద జల్లటం భావ్యం కాదన్నారు. పాల్వంచను అన్ని రంగాలలో అభివృద్ది చేసేందుకు పాటు పడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ సిఈలు ప్రభాకర్, శ్రీనివాసరావు, సివిల్ ఎస్ఈ యుగపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీసంశెట్టి పద్మజ, మన్నెం వెంకన్న, శనగారపు శ్రీనివాసరావు, సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకటరావు,రాంబాబు పాల్గొన్నారు.

## అధ్యక్ష పదవులకు దరఖాస్తుల స్వీకరణ

కాంగ్రెస్ పరిశీలకుడు మహేంద్రన్




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి, నగర కమిటీ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ శ్రేణుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా పరిశీలకులు మహేంద్రన్ తెలిపారు. నియోజక వర్గ పరిధిలో బ్లాకుల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 12న ఖమ్మం నగరంలో పర్యటించనున్నట్లు అబ్జర్వర్ తెలిపారు. 13న ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రఘునాథపాలెం మండలంలో, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జిల్లా, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నట్లు మహేంద్రన్ తెలిపారు. 14న పాలేరు నియోజక వర్గం ఏ, బి బ్లాకుల్లో, 15న సత్తుపల్లి నియోజక వర్గం ఏ, బి బ్లాకుల్లో, 17న మధిర నియోజక వర్గం ఏ,బి బ్లాకుల్లో మహేంద్రన్ పర్యటించనున్నారు. ఈనెల 18న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్స్, మేధావులు, న్యాయవాదులు, ప్రముఖులతో సమావేశం నిర్వహించనున్నారు. 19న కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి, నగర అధ్యక్ష పదవికి సంబంధించి దరఖాస్తుదారులతో సమావేశం కానున్నారు. పిసిసి కో ఆర్డినేటర్స్ డాక్టర్ పి. శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రవళిరెడ్డి, రాజీవ్‌రెడ్డి, చక్కిలం రాజేశ్వరరావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్‌చౌదరి, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి కృషి

జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వయో వృద్దుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్‌లో జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. వయో వృద్దులు కోరుకునేది ఆప్యాయత మాత్రమేనని వారికి కుటుంబ సభ్యులు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. రంగాల్లో సేవలందిస్తు న్న పలువురు ప్రముఖులు కూతురు కృష్ణమూర్తి, పరిశ పుల్లయ్య, కేదాసు నర్సయ్య, రచ్చా రామారావు, వై. రామలింగా రెడ్డి, గణపతిరాజు, రాయల వెంకటేశ్వర్లు, గాదె వాసుదేవరెడ్డి, వి. రాంమనోహర్, సోమిరెడ్డి దామోదర్ సన్మానించారు. అదేవిధంగా అతిథులను సన్మానించారు. సంఘం కార్యదర్శి ఎస్. జనార్థన్‌రావు, కోశాధికారి కె. సత్యనారాయణరెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి , డాక్టర్ రమేష్, కళ్యాణం కృష్ణయ్య, డిపిసిరావు, సుబ్బయ్య, మహబూబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. సోమిరెడ్డి, దామోదర్, సైబర్ క్రైమ్ ఎస్ఐ విజయ్, వయో వృద్దులు పాల్గొన్నారు.

## కెయు పెంచిన ఫీజులు ఉపసంహరించుకోవాలి

ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సం. ఫీజు విద్యార్థులకు భారంగా మారిందని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ జిలాల్ కార్యదర్శి ఫహీమ్ దాదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేయూ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రథమ సం. చేరుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు పెంచడం సరికాదన్నారు. గతంలో రిజిష్ట్రేషన్ ఫీజు రూ.80 ఉండగా, ఉప్పుడు రూ.1200 చేశారని, రికగ్నేషన్ ఫీజు గతంలో రూ.400 ఉండగా, ఇప్పుడు దానిని రెట్టింపు చేశారని, ఐయుడిఎఫ్ ఫీజ్ గతంలో రూ.60ఉండగా, ఇప్పుడు రూ.300 చేశారని, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఫీజు గతంలో రూ.50 ఉండగా ఇప్పుడు రూ.200లకు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష ఫీజును మాత్రమే యధాతథంగా ఉంచారని మండిపడ్డారు. ఈ ఫీజుల ధరలు పెంపుతో ఒక్కొక్క విద్యార్థికి ఏటా రూ.1910 అదనపు భారం పడుతుందని, ఇది పేద విద్యార్థుల పాలిట శాపంగా మారండంతో వారు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన ఫీజులను తగ్గించాలని, లేదంటే ఆందోళన బాట తప్పదని హెచ్చరించారు.




## గంజాయి ముఠా అరెస్ట్

రూ.1 కోటి గంజాయి పట్టివేత

ప్రజాపక్షం/అశ్వారావుపేట : నిషేదిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను అశ్వారావుపేట, కొత్తగూడెం టాస్క్ ఫోర్సు పోలీసులు సుంయుక్తంగా పట్టుకున్నారు. వివరాల ప్రకారం, జంగారెడ్డి గూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపుకు అనుమానాస్పదంగా పారిపోతున్న షిఫ్ట్ డిజైర్ కారును ఆపి విచారించారు. కారులో సోదాలు చేయగా 222 కేజీలో గం జాయి లభ్యం కావడంతో హైదరాబాద్‌కు చెందిన ఉంగరాల సరీన్ కుమార్, బెల్లంపల్లికి చెందిన బజార్ ఖాన్ అదుపులోనికి తీసుకున్నారు. విశాఖపట్నంకు చెందిన పంగి శ్రీను వద్ద రూ.4 లక్షలకు కొనుగోలు చేసి మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన ఇంతియాజ్‌కు ఎక్కువ మొత్తంలో అమ్మడానికి వెళుతున్నట్లు స్మగర్లు విచారణలో తెలిపారు. ముద్దాయి నరీన్ కుమార్‌కు స్నేహితులైన హైదరాబాద్‌కు చెందిన ఫిరోజ్, సంతోష్‌లు పట్టుబడ్డ షిఫ్ట్ డిజైర్ గంజాయి వాహనానికి ఇన్నోవా కార్‌ను కూడా పైలట్ వాహనంగా పెట్టుకున్నారు. ఫోన్స్‌తో పాటు రూ.4 వేల నగదు స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.1కోటి 22 లక్షల వరకు ఉంటుంది.

# ప్రైమ్ వాలీబాల్ లీగ్‌తో దేశంలో వాలీబాల్‌కు పెరిగిన ఆదరణ




క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రైమ్ వాలీబాల్ లీగ్ లాంటి లీగ్ లతో దేశంలో వాలీబాల్ క్రీడకు మంచి ఆదరణ పెరిగిందని, మంచి గుర్తింపు లభిస్తోందని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న ప్రైమ్ వాలీబాల్ లీగ్ పోటీలకు మంత్రి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శుక్రవారం రాత్రి జరిగిన హైదరాబాద్ బ్లాక్ హక్స్ – ఢిల్లీ తుఫాన్ జట్ల మధ్య మ్యాచ్‌ను వీక్షించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆటగాళ్లతో కరచాలనం చేసి, వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని క్రీడలకోసం పాలసీ తీసుకొని వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైదానాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడమే కాకుండా మట్టిలో మానిక్యాలాంటి క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం ఇచ్చి ప్రపంచ వ్యాప్తంగా జరిగే టోర్నీలో రాణించే విధంగా కృషి చేస్తున్నాం అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే విధంగా హైదరాబాద్‌లో ఈ పోటీలు నిర్వహించడానికి చొరవ తీసుకున్న హైదరాబాద్ బ్లాక్‌హ్యాక్స్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు మ్యాచ్‌ను వీక్షించడానికి వచ్చిన మంత్రి శ్రీహరి, శివసేన రెడ్డిలకు అభిషేక్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ సీజన్ సీజన్‌కు పీవీఎల్‌కు ఆదరణ పెరుగుతోందని చెప్పారు. ఈ ఏడాది ప్రైమ్ వాలీబాల్ టివి వ్యూయర్‌షిప్ గత సీజన్ తో పోలిస్తే రెట్టింపు అయిందని ఆయన వెల్లడించారు.

**మూడు అంతర్జాతీయ రికార్డ్స్ సాధించిన రోహన్‌కు అభినందన**

ఏడు సంవత్సరాల వయసులోనే జిమ్నాస్టిక్స్ లో 3 అంతర్జాతీయ రికార్ట్స్ సాధించిన రోహన్ ను క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. బంజారాహిల్స్ లోని మంత్రి అధికారిక నివాసంలో రోహన్ తల్లితండ్రులు సురేష్,సృజనలతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరిని కలవడం జరిగింది 3వ తరగతిలోనే బ్యాక్ హ్యాండ స్ప్రింగ్స్, జిమ్నాస్టిక్స్ ,హ్యాండ్ స్టాండ వాక్ అంతర్జాతీయ స్థాయి రికార్డ్ రోహన్ తల్లితండ్రులు మంత్రి కి తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రోహన్ ను శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. త్వరలోనే క్రీడాకారుల కోసం ప్రత్యేక యాప్ రూపొందిస్తున్నామన్నారు. క్రీడాకారులు అంతా అందులో రిజిష్టర్ చేసుకోవాలి అని సూచించారు. ప్రతిభ ఉన్న ప్రతిఒక్క క్రీడాకారులను గుర్తించి వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో రాణించే తీర్చిదిద్దటమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

# పరిపూర్ణ పర్యావరణ వ్యవస్థకు ఆదర్శం కన్హాశాంతివనం



కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్

**ప్రజాపక్షం/కొత్తూరు:** ప్రశాంతత, పరిపూర్ణ ప ర్యావరణ వ్యవస్థకు కన్హాశాంతివనం ఆదర్శప్రాయంగా నిలిచిందని కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ అన్నారు. శనివారం నందిగామ మండలం కన్హాశాంతివనంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రెడిషనల్ మెడిసిన్ (ఏఐఐఐఎంఎస్), ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీచింగ్ అండ్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద) అనే సంస్థలను హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్స్టిట్యూట్ తీసుకువచ్చిన సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ మాట్లాడారు. ఆధునిక సాంప్రదా య ఆరోగ్య విధానాలను క్రమబద్ధమైన, శాస్త్రీయ పద్ధతిలో అనుసంధానించడం, సంపూర్ణ ఆధారాలతో కూడిక వ్యూహాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. శారీరక మానసిక, ఆధ్యాత్మిక కోణాలను పరిష్కరించే ఆరోగ్యం యొక్క సమగ్ర నమూనాలను ప్రోత్సహించేందుకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద సూత్రాల ఆధారంగా చేపట్టిన ప్రకృతి పరిక్షన్ అభియాన్ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభించడంతో ఆరోగ్యకమైన సమాజాన్ని, ఆరోగ్యకమైన దేశాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని వివరించారు.

# విద్యార్థి జీవితంలో 'పట్టా' గొప్ప మలుపు


'సెంట్ ఫ్రాన్సిస్' పట్టభద్రుల దినోత్సవంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పట్టభద్రుల దశ విద్యార్థి జీవితంలో గొప్ప మలుపు అని, దీర్ఘకాలికంగా పట్టుదలతో చేసిన అధ్యయనానికి ఇది అంకితమని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని సెంట్ ఫ్రాన్సిస్ మహిళా కాలేజీలో 45వ పట్టభద్రుల దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గౌరవ అతిథిగా పూర్వ విద్యార్థిని గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరెక్టర్ ఐపిఎస్ దీపాలి మసీర్కర్, ఒయు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.శశికాంత్, జిహెచ్ఎంసి సూపరింటెండెంట్ ఇంజినీర్ రామాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిగ్రీ పట్టాలను వారు అందజేశారు. మొత్తం 58 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 981 మంది విద్యార్థులకు కళలు, కామర్స్, సైన్స్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సభలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ యువత సాధించిన పురోగతికి దేశ భవిష్యత్తుకు అనువుగా కాగలదని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితం గడుపుతూ ప్రకృతిని, తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. దీపాలి మసీర్కర్ మాట్లాడుతూ తాను ఇదే కాలేజీలలో చదివానని, 2005 బ్యాచ్‌కు చెందిన విద్యార్థినని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ కలల సాధనకు ధైర్యంగా పోరాడాలని, నేర్చుకోవడం ఎప్పటికీ ఆపవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.ఉమా జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



























Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com